సాహితీ గత వారం సంచిక పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 345 పేజీలు : 10+4 వెల : 8.00

ప్రపంచంలోనే తొలి పోస్టల్‌స్టాంప్ వేలానికి.. 5లో
ప్రముఖ సంగీత విద్వాంసురాలు ప్రభా ఆత్రే కన్నుమూత




# ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు!

## చిన్నారెడ్డి, అద్దంకి దయాకర్‌కు అవకాశం?

## నేడు రాహుల్‌యాత్ర కోసం మణిపూర్‌కు సిఎం రేవంత్

## సాయంత్రం ఢిల్లీ నుంచి దావోస్‌కు పయనం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు,అభ్యర్థుల ఖరారుపై ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిశారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ కార్యదర్శి కెసి వేణుగోపాల్, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు, అభ్యర్థుల ఖరారు,ఖాళీగా ఉన్న మంత్రి పదవులపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయి మూడు రోజులు గడుస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండింది. ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎవరనే విషయంలో శనివారం రాత్రి ఢిల్లీలో అధిష్ఠానం సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేశారు. అధిష్ఠానం సూచన మేరకు అభ్యర్థుల ఎంపికపై ఆయన తుది నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అభ్యర్థులు ఎవరే విషయంలో ఆయన ఫిక్స్ అయిపోయారు. అయితే అభ్యర్థుల పేర్లు ఖరారు చేయడమే ఆలస్యం.మాజీ మంత్రి చిన్నారెడ్డి,అద్దంకి దయాకర్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. కాగా, ఆదివారం ఉదయం రాహుల్‌గాంధీ 2వ పాదయాత్ర(భారత్ న్యాయ యాత్ర) మణిపూర్‌లో ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం తర్వాత సాయంత్రం లేదా సోమవారం ఉదయం ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లు ఖరారు అయ్యే అవకాశం ఉంది. మణిపూర్‌లో రాహుల్‌గాంధీ పాదయాత్ర ప్రారంభ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. తర్వాత అక్కడి నుంచి అదే రోజు తిరిగి ఢిల్లీకి వెళ్తారు. అదే రోజు (14) సిఎం రేవంత్ సాయంత్రం దావోస్ పర్యటనకు రేవంత్ తన బృందంతో కలిసి వెడుతున్నారు. కాగా ఖర్గే నివాసంలో శనివారం సాయం త్రం రాహుల్ గాంధీ పాదయాత్రకు సంబంధించి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు. మణిపూర్‌లో రాహుల్ పాదయాత్రను ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే జెండా ఊపి ప్రారంభిస్తారు. రాహుల్ పాదయాత్ర దేశంలోని 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదాపు 6,713 కి.మీ. వరకు రాహుల్‌గాంధీ యాత్ర చేయనున్నా రు. 66 రోజుల పాటు సాగి మార్చి 20న రాహుల్ పాదయాత్ర ముంబాయి లో ముగియనుంది. దాదాపు 100 లోక్‌సభ స్థానాల్లో పాదయాత్రను సాగి స్తూ అన్ని వర్గాల వారితో రాహుల్‌గాంధీ మాట్లాడుతారు. ఇక ఖాళీగా ఉన్న మంత్రి పదవులపైనా పార్టీ అధినాయకత్వం ఒకక్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఆశావాహ నేతలు... పార్టీ ప్రకటన కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి,పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దీంతో వారు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నిల సంఘం సన్నద్ధమైంది. ఈ మేరకు నోటీఫికేషన్ విడుదల చేశారు. ఈ రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అసెంబ్లీ కార్యాలయం విడివిడిగా నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 18 వరకు నామినేషన్లను స్వీకరించనుండగా... 19వ తేదీన నామినేషన్ల ≫2


3లో

శనివారం రాజ్‌భవన్‌లో పొంగల్ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై

## రాజ్‌భవన్‌లో ఘనంగా పొంగల్ వేడుకలు

ఢిల్లీ వెళ్తున్నా.. కానీ రాజకీయ పర్యటన కాదు: గవర్నర్ తమిళిసై

## జోరుగా మొదలైన పతంగుల పండుగ

### పెరేడ్ గ్రౌండ్స్‌లో వేడుకలను ప్రారంభించిన మంత్రులు జూపల్లి, పొన్నం

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 13,ప్రభాతవార్త:** నగరంలోని సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో శనివారం ప్రారంభమైన ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ఎంతో సందడిగా ప్రారంభమైంది.తెలంగాణా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు.ఇది మూడు రోజుల పాటు కొనసాగనుంది.ఈ ఫెస్టివల్‌ను మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లు ప్రారంభించారు. ఈ ≫2



## 'ఇండియా' కూటమి చైర్మన్‌గా ఖర్గే

### ఎటూ తేలని కన్వీనర్ నియామకం

### కూటమిలో పదవికి నితీష్‌కుమార్ విముఖత

**న్యూఢిల్లీ, జనవరి 13:** విపక్షాల ఐక్యకూటమి ఇండియాకు చైర్‌పర్సన్‌గా ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఎంపికయ్యారు. శనివారం వర్చువల్‌గా జరిగిన సమావేశంలో విస్తృత స్థాయి చర్చలు కొనసాగించారు. ముందునుంచి ఈ పదవికి బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఉంటారన్న ప్రచారం జరిగింది. అయితే ఆయన విముఖత వ్యక్తంచేయడంతోపాటు కాంగ్రెస్‌నుంచి ఎవరో ఒక సీనియర్ నాయకుడు చీఫ్ అవుతారని సంకేతాలిచ్చారు. అయితే ఈ కూటమికి కన్వీనర్‌గా అయినా నితీష్‌కుమార్ ఉంటారన్న ప్రచారం సాగుతోంది. కొత్తగా జెడియుకి జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన నితీష్‌కుమార్ ఇండియా కూటమికి కన్వీనర్‌గా ఉంటారని అంచనావేసారు. అయితే ≫2

## 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టు



శనివారం నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### యేడాది చివరికల్లా సృష్టిస్తాం

### కర్ణాటక నుంచి 10 టిఎంసిల కృష్ణానీటి విడుదలకు యత్నం

### మినీ కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని నియోజకవర్గానికి నీరు

### నీటిపారుదల అధికారులతో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జనవరి13,ప్రభాతవార్త:** ఈఏడాది చివరి నాటికి దాదాపు ఐదులక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టును సృష్టించాలనే లక్ష్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో వ్యయం చేయబోతుందని నీటి పారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జలసౌధలో నీటిపారుదల శాఖ మంత్రి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పాలనలో వృధాగా అనుత్పాదక వ్యయాన్ని సమీక్ష చేసి బహిర్గతం చేశామని తెలిపారు. బిఆర్‌ఎస్ అనాలోచితంగా వ్యయం చేయడంతో ప్రస్తుతం కొత్త ప్రభుత్వం కొత్తగా ఆయకట్టు పరిధిలోకి సాగుభూమలు తీసుకొచ్చేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. కొత్తగా ఆయకట్టు పెంచేందు నిర్ధేశించిన డ్యామ్‌లు రిజర్వాయర్లు నిర్మాణంకు ప్రాధాన్యత ఇస్తామనిఆయన తెలిపారు,.కృష్ణా,గోదావరి బేసిన్‌లలో సుమారు 18 ప్రాజెక్టులలో పలు ప్యాకేజిలలో సాగునీటి పనులు త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నామని ఉత్తమ్ తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మంథని నియోజకవర్గంకు నీరు అందిస్తామని తెలిపారు. 2024 డిసెంబర్ నాటికి కొత్త ఆయకట్టుకు నీటి వసతి కల్పించాలనే లక్ష్యంకు అనుగుణంగా ఇంజనీర్లు పనిచేయాలని ఆయన కోరారు. మేడిగడ్డ కుప్పకూలిన అంశంపై విజిలెన్స్ విచారణ ప్రారంభమైందని బాధ్యులపై తగిన విచారణకు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరుపాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. సిట్టింగ్ జడ్జీని నియమించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినారని ఆయన వివరించారు. తెలంగాణకు కృష్ణా నదిలో గోదావరి నదిలో న్యాయంగా రావాల్సిన నీటి వాటాను పొందుతామని నీటిపై ఉన్న హక్కులను కాపాడేందుకు రాష్ట్రప్రభుత్వం నిబద్ధతో ఉందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంను జాతీయ ప్రాజెక్టు హోదా కల్పించాలని కోరుతూ ఇటీవలే కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిశామని ≫2



## పెద్దపులులు క్షేమం

### ఆసిఫాబాద్ జిల్లాలో గస్తీ బృందానికి తారసపడ్డ పులులు

### సెర్చ్ ఆపరేషన్ ముగింపు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త నెట్‌వర్క్:** ఆసిఫాబాద్ కొమరంభీం జిల్లా దరిగాం అటవీ ప్రాంతంలో పెద్దపులులు క్షేమంగా ఉందన్న సమాచారాన్ని అటవీ శాఖ అధికారులు సేకరించారు. ట్రాప్ కెమెరాలో ఎస్6 పులి, దానిపిల్లలు కనిపించాయి. దీనితో మూడు రోజులుగా దరిగాం అటవీప్రాంతాన్ని జల్లెడ పడుతున్న ≫2

## నేటి నుంచి రాహుల్ 'న్యాయ్ యాత్ర'

### మణిపూర్‌లోనే ఆరంభం



**న్యూఢిల్లీ, జనవరి 13:** కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ ప్రారంభించనున్న భారత్‌జోడో న్యాయ్ యాత్ర మణిపూర్‌నుంచి ప్రారంభం అవుతోంది. పార్టీకేడర్ ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. మణిపూర్ ప్రభుత్వం ఇంపాల్‌లోని గ్రౌండ్ నుంచి ప్రారంభించేందుకు అనుమతి నిరాకరించడంతో ఒక ప్రైవేటు గ్రౌండ్‌నుంచి జోడోన్యాయ్‌యాత్ర ప్రారంభించేందుకు నిర్ణయించారు. మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాలను ఈ యాత్ర కవర్‌చేస్తుంద. మొత్తం 67200 కిలోమీటర్లమేర ఈ యాత్ర కొనసాగుతుందని ఎఐసిసి ప్రకటించింది. మణిపూర్, నాగాలాండ్, ≫2

## బీచుపల్లి సమీపంలో ప్రైవేటు బస్సు బోల్తా

### షార్ట్ సర్క్యూట్‌తో మంటలు

### మహిళ సజీవదహనం

7లో


## కొత్త పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయండి



శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి పీయూష్ గోయెల్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి

### హైదరాబాద్-నాగపూర్ కారిడార్‌కు తుది అనుమతి ఇవ్వాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను కోరిన సిఎం రేవంత్

**హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** హైదరాబాద్ వయా మిర్యాలగూడ విజయవాడ నూతనపారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా హైదరాబాద్-నాగపూర్ పారిశ్రామిక కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని, కేంద్ర తుది అనుమతులు మంజూరి చేస్తే రాష్ట్రానికి రూ. 2300కోట్ల రూపాయలు విడదలు అవుతాయన్నారు. శనివారం కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి ≫2




6లో

### సిఎం క్యాంపు కార్యాలయంగా పైగా ప్యాలెస్?

### విదేశ పర్యటన తర్వాత నిర్ణయం



శనివారం చౌటుప్పల్‌లో వాహనాల రద్దీ

## రహదారులన్నీ కార్ల బారులే..

### సంక్రాంతి హడావుడితో పరుగులు పెట్టిన జనం

### టోల్‌గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్‌జామ్

### నియంత్రణలో పోలీసులు తలమునకలు

**చౌటుప్పల్, జనవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు కుటుంబ సభ్యులతో కలిసి స్వస్థలాలకు వెళ్తున్న సందర్భంగా శనివారం హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో కిటకిటలాడింది. కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపోయాయి. గంటలు గడిస్తే తప్పా టోల్‌గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ప్రత్యేక వాహనాలను తీసుకుని స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. ఆది, సోమవారాల్లో బోగి, సంక్రాంతి పర్వదినాలు కావడంతో ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు. హైద్రాబాద్ నుంచి తెల్లవారుజాము నుంచే వాహణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య ఆధ్వర్యంలో పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా తంగడపల్లి చౌరస్తా, వలిగొండ క్రాస్ రోడుల వద్ద ఉన్న రోడ్ క్రాస్‌లో బారికేట్లు ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. సాయంత్రం రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్‌బాబు లక్కారం, పంతంగిలోని ≫2

# జోరుగా మొదలైన పతంగుల పండుగ



శనివారం పెరేడ్ గ్రౌండ్స్‌లో కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

≫ సందర్భంగా వారు పతంగులు ఎగురవేసి నృత్యం చేసి సందడి చేసారు. కైట్‌ఫెస్టివల్ లో 16దేశాలకు చెందిన 40ఇంటర్నేషనల్, 50మంది జాతీయ కైట్ ప్లేయర్సు పాల్గొని వివిధ రకాలైన కైట్‌లను ఎగుర వేస్తూ సందడి చేసారు. కైట్‌ఫెస్టివల్‌లో 400రకాల సాంప్రదాయ స్వీట్ల ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళల ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. తెలంగాణా టూరిజం ఆధ్వర్యంలో హస్తకళల ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ ఫెస్టివల్‌ను వీక్షించేందుకు జంట నగరాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పరేడ్ మైదనానికి తరలి వచ్చి వివిధ దేశాల నుంచి వచ్చిన కైట్‌ప్లేయర్స్ ఎగుర వేస్తున్న కైట్లను చూసి ఆనందించారు.

దేశ విదేశాలకు చెందిన వివిధ రకాలైన కైట్లు ఈ ప్రదర్శనలో ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, పర్యాటకశాఖ డైరక్టర్ కె.నిఖిల, ఎండీ రమేష్‌నాయుడు, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, క్లిక్ ప్రతినిధులు బెంజిమెన్, అభిజిత్, వీణారాణిరెడ్డి, విఠల్ జోషి, అజిత్, పవన్ సోలంకి, తదితరులు ఉన్నారు.

## పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయండి

≫ సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. హైదరాబాద-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మాసిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దాన్ని ఉపసంహరించుకుని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. యుపిఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్(ఎన్ఐడి) మంజూరి చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ శంకుస్థాపన చేశారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ దృష్టికి తీసుకుని వచ్చారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్ఐడిని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణాకు ఎన్ఐడిని మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్కును మంజూరు చేసిందని, అయితే తెలంగాణలో కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూములు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూములు ఉన్నాయని, కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు. ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలంటూ కేంద్ర మంత్రి సమావేశంలో పాల్గొన్న అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం పిఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్కుకు బ్రౌన్‌ఫీల్డ్ హోదా ఇచ్చిందని, దానికి గ్రీన్‌ఫీల్డ్ హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. బ్రౌన్‌ఫీల్డ్ నుంచి గ్రీన్‌ఫీల్డ్‌కు మారితే పార్కుకు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300కోట్ల రూపాయలు వస్తాయన్నారు. ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. టెక్నికల్, టెక్స్‌టైల్(బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్‌బ్యాగ్‌లు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని, ఇటీవల కేంద్రం ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసినందుకు రాష్ట్రానికి సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ టెక్స్‌టైల్/టెస్టింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణాకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను సిఎం కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని, ఐఐహెచ్ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఐఐహెచ్‌టి ఎక్సటెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి కేంద్రానికి రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలజీ, కేంద్ర జౌళి శాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరక్టర్ అలుగు వర్షిణి, టిఎస్ఐఐసి సిఈఓ మధుసూధన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్‌జి సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి సహకరిస్తాం

### సిఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ధాన్యం సేకరణపై చర్చించారు. పౌరసరఫరాల శాఖకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.4,256 కోట్లు విడుదల చేయాలని సిఎం విజ్ఞప్తి చేశారు. కొత్త పారిశ్రామిక కారిడార్ ప్రతిపాదన అమోదించాలని కోరారు. హైదరాబాద్-నాగ్‌పూర్ కారిడార్‌కు తుది అనుమతులు ఇవ్వాలని, ఎన్‌డీసీ, మెగా లెదర్ పార్క్, ఐఐహెచ్‌టీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఐఐహెచ్‌టీ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నూతన ఫార్మాసిటీకి ప్రతిపాదనలు పంపేందుకు అనుమతి కోరారు. లెదర్ పార్క్ మంజూరు చేస్తే భూమి కేటాయిస్తామని ఈ సందర్భంగా సిఎం... కేంద్ర మంత్రికి తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు గ్రీన్ ఫీల్డ్ హోదా ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామన సిఎం రేవంత్‌కు పీయూష్ గోయల్ హామీ ఇచ్చారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:13/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 135823
2nd Prize Rs.7000/- 74319
3rd Prize Rs.3500/-
05141 10477 11962 12487 20763
42956 59025 60290 86791 91368
4th Prize Rs.200/-
0308 5598 5628 5978 6120 7295 8545
8722 9287 9310
5th Prize Rs.100/-
0083 0278 2375 5033 6160 6281 7682
8143 8871 9817
6th Prize Rs.50/-
0084 1320 2671 4635 6009 7163 9096
0090 1420 2690 4741 6041 7252 9362
0116 1465 2809 4963 6044 7288 9420
0130 1545 2968 5008 6098 7384 9433
0182 1717 3002 5030 6153 7664 9563
0279 1748 3069 5118 6165 7771 9744
0481 1876 3107 5123 6167 7820 9769
0499 1897 3321 5165 6263 8020 9787
0503 1971 3730 5312 6323 8165 9858
0540 2312 3902 5351 6595 8320 9892
0567 2329 4051 5749 6724 8475
0800 2404 4133 5912 6799 8641
0897 2452 4328 5959 6955 8688
0931 2509 4381 5999 7016 8693
1300 2541 4547 6004 7039 8709

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 422241
2nd Prize Rs.7000/- 97991
3rd Prize Rs.3500/-
03143 19004 34364 62187 68096
69341 71606 72228 90257 94479
4th Prize Rs.200/-
0061 0825 0900 1893 2111 3189 6085
6893 8024 9384
5th Prize Rs.100/-
0319 0323 1549 2357 3790 5952 7280
7562 8982 9430
6th Prize Rs.50/-
0003 1362 3411 4903 6330 7623 8961
0005 1983 3561 4932 6465 7649 9035
0072 1987 3634 5143 6515 7777 9303
0112 2271 3864 5232 6520 8031 9403
0224 2351 3906 5264 6558 8086 9435
0248 2387 4008 5337 6581 8146 9493
0269 2395 4010 5435 6621 8241 9555
0291 2449 4245 5467 6651 8242 9570
0373 2585 4272 5510 6771 8276 9709
0780 2593 4335 5739 6993 8449 9936
0814 2811 4375 5800 7226 8606
0870 2855 4383 5813 7286 8727
0879 2944 4566 5926 7415 8731
0886 3066 4594 6123 7525 8759
1250 3301 4883 6192 7564 8838

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:13/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 265349
2nd Prize Rs.7000/- 95511
3rd Prize Rs.3500/-
00893 01641 03075 09618 12191
29850 47931 63449 81573 87543
4th Prize Rs.200/-
1729 3431 3652 5026 7030 7095 7173
8925 9650 9782
5th Prize Rs.100/-
0433 1379 1773 2733 2859 3874 5572
8711 8971 9328
6th Prize Rs.50/-
0091 1722 2897 4955 6400 7659 8863
0357 1816 2981 5022 6435 7728 9004
0439 1910 3021 5036 6546 7775 9126
0446 2016 3195 5075 6569 7805 9519
0540 2037 3455 5117 6591 7854 9540
0629 2114 3615 5223 6655 7917 9678
0651 2242 3705 5359 6701 8001 9739
0674 2294 3738 5617 6726 8148 9802
0694 2375 3754 5631 6959 8295 9869
0771 2533 3859 5736 7163 8403 9960
0852 2627 4158 5868 7201 8426
0878 2647 4423 5932 7344 8433
1223 2730 4435 5943 7415 8581
1493 2821 4464 5947 7560 8658
1662 2838 4903 6268 7573 8671

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 541880
2nd Prize Rs.7000/- 04363
3rd Prize Rs.3500/-
21109 28343 29950 35134 57283
58741 60786 82389 94294 96627
4th Prize Rs.200/-
0852 1240 1810 2075 3291 4881 6292
6726 6796 8705
5th Prize Rs.100/-
1647 1867 3288 3990 4093 4665 8218
8861 9688 9947
6th Prize Rs.50/-
0079 2052 3440 4907 6091 7664 8976
0293 2121 3686 5036 6140 7703 9052
0322 2226 3736 5044 6322 7898 9243
0526 2311 3780 5067 6370 8017 9451
0622 2356 3821 5351 6393 8086 9472
0677 2387 3991 5400 6669 8109 9474
0796 2457 4224 5469 6880 8126 9612
0844 2869 4230 5542 6904 8286 9693
0853 3056 4369 5593 7019 8320 9851
0885 3148 4482 5625 7195 8325 9899
1337 3228 4548 5732 7445 8444
1632 3267 4594 5747 7482 8540
1715 3306 4716 5789 7489 8588
1772 3310 4728 5799 7562 8852
1774 3311 4795 5893 7627 8944

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:13/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 357247
2nd Prize Rs.7000/- 96825
3rd Prize Rs.3500/-
04152 13910 14627 16690 27754
27924 32367 55615 71003 90520
4th Prize Rs.200/-
0772 2573 2990 4291 6244 7036 7257
7712 8513 8557
5th Prize Rs.100/-
0218 0247 1424 1912 2353 3980 4758
5900 8550 9446
6th Prize Rs.50/-
0033 1610 3797 4643 6218 8183 9195
0123 1629 3814 4695 6538 8187 9332
0246 1696 3853 4724 6948 8216 9397
0313 1805 3856 4796 6964 8360 9418
0360 2205 3918 4839 7152 8423 9666
0363 2244 3947 4958 7333 8456 9704
0448 2475 3957 5094 7395 8491 9751
0478 2767 4216 5136 7517 8531 9839
0561 3147 4252 5424 7565 8596 9844
0695 3204 4268 5513 7600 8793 9886
0782 3259 4294 5656 7611 8926
0997 3313 4302 5706 7743 8991
1393 3545 4443 5986 7909 9013
1438 3600 4555 6129 8082 9097
1604 3731 4615 6217 8167 9181

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 214665
2nd Prize Rs.7000/- 71423
3rd Prize Rs.3500/-
29785 36575 38398 57616 63905
66641 66683 76341 89527 93834
4th Prize Rs.200/-
2185 2278 3024 4183 4319 6993 7140
7668 7919 9547
5th Prize Rs.100/-
2088 2439 2623 3766 3963 5093 5957
6527 7145 8613
6th Prize Rs.50/-
0011 1175 2850 4165 5888 7543 9292
0030 1276 2863 4714 6071 7568 9448
0097 1311 2905 4720 6183 7593 9485
0164 1341 2953 4794 6317 7860 9541
0243 1543 3096 4881 6330 7916 9543
0252 1572 3108 5191 6441 8050 9593
0259 1744 3153 5196 6738 8205 9663
0360 1774 3243 5199 6757 8339 9675
0502 1790 3252 5259 6760 8389 9774
0543 1997 3306 5309 6834 8607 9861
0576 2097 3514 5345 6992 8723
0581 2200 3566 5362 7061 8950
0666 2312 3856 5405 7197 9106
0802 2595 4008 5827 7324 9158
0980 2721 4148 5885 7537 9207

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:13/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 679300
2nd Prize Rs.7000/- 15290
3rd Prize Rs.3500/-
01632 09120 32324 39983 49984
54349 57735 60897 64039 76021
4th Prize Rs.200/-
0187 0343 0423 1261 1673 5618 6369
6874 7469 7966
5th Prize Rs.100/-
0071 1369 2376 3869 3894 4101 5636
6195 8968 9411
6th Prize Rs.50/-
0074 1803 3344 4330 5608 6843 9024
0400 1805 3421 4364 5761 7001 9113
0440 1841 3504 4499 5839 7004 9390
0583 1859 3548 4640 5859 7552 9611
0640 1918 3576 4655 6094 7715 9614
0738 2016 3622 4976 6109 7742 9704
0843 2275 3729 5056 6117 7835 9838
0926 2279 3767 5062 6131 7849 9839
1199 2649 4084 5106 6137 7973 9877
1265 2687 4086 5120 6248 8058 9921
1355 2924 4109 5166 6364 8522
1465 2976 4151 5257 6380 8608
1510 3028 4216 5302 6500 8662
1610 3059 4269 5310 6724 8701
1798 3339 4316 5485 6833 8737

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 971183
2nd Prize Rs.7000/- 73275
3rd Prize Rs.3500/-
05845 18948 19799 25547 27468
35627 78621 83194 86603 86786
4th Prize Rs.200/-
1328 1359 1694 2033 2863 5577 7190
8311 9347 9733
5th Prize Rs.100/-
0089 1814 3039 3332 3601 4512 7035
8063 8454 9734
6th Prize Rs.50/-
0113 2043 3696 5439 6959 8160 9348
0330 2277 3775 5477 6989 8304 9396
0389 2391 3799 5608 7130 8306 9500
0455 2559 3803 5763 7207 8360 9544
0681 2584 3877 5917 7238 8593 9640
0782 2673 4059 5927 7254 8620 9714
1083 2712 4498 6044 7280 8625 9804
1099 2754 4738 6222 7393 8771 9817
1153 2861 4747 6316 7438 8833 9962
1276 2953 4841 6317 7510 8942 9993
1462 3033 4948 6319 7573 8982
1792 3148 5080 6367 7638 8997
1887 3258 5218 6551 7828 9087
1963 3487 5226 6630 7990 9247
2034 3535 5436 6818 8100 9248

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:13/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 928601
2nd Prize Rs.7000/- 53653
3rd Prize Rs.3500/-
02992 14335 16145 26476 29137
62238 64326 85422 93140 94366
4th Prize Rs.200/-
1033 2815 4034 5307 5928 6424 6582
7145 8429 8467
5th Prize Rs.100/-
0718 0819 1000 1805 2205 3518 3921
6504 8158 9571
6th Prize Rs.50/-
0150 1886 3362 4857 6350 7436 9189
0366 2418 3375 4926 6441 7680 9230
0508 2444 3554 5148 6453 7760 9245
0543 2445 3640 5189 6593 7862 9253
0899 2446 3708 5301 6807 7953 9303
1006 2459 3787 5362 6818 8030 9523
1011 2491 3902 5500 7127 8152 9568
1071 2509 3992 5514 7253 8243 9697
1088 2750 4073 5552 7316 8249 9955
1185 2865 4495 5637 7355 8426 9977
1322 2940 4692 5754 7387 8512
1374 3184 4721 5790 7401 8578
1556 3205 4770 6038 7402 8613
1710 3230 4784 6137 7424 8659
1884 3324 4843 6263 7429 8688

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 145792
2nd Prize Rs.7000/- 72128
3rd Prize Rs.3500/-
04965 15437 19754 22816 25924
26241 49086 56985 59360 77169
4th Prize Rs.200/-
0159 0182 1402 1553 2966 3602 5060
5208 5991 7562
5th Prize Rs.100/-
0152 1650 1972 2360 4004 6480 8448
8568 8859 9217
6th Prize Rs.50/-
0398 2073 3577 4571 6024 7515 9195
0439 2213 3617 4862 6053 7561 9228
0549 2294 3735 4877 6077 7794 9403
0703 2324 3882 4883 6132 7941 9406
0742 2508 3897 5046 6147 8002 9686
1012 2741 3928 5303 6152 8008 9839
1016 2756 4017 5395 6222 8156 9903
1075 2845 4042 5433 6446 8203 9917
1208 2884 4307 5465 6558 8365 9973
1446 3096 4317 5615 6581 8508 9999
1546 3170 4396 5636 6649 8511
1670 3276 4426 5639 6735 8791
1768 3369 4529 5688 7176 8815
1779 3375 4558 5710 7384 8981
1903 3481 4562 5867 7434 8984

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:13/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 859922
2nd Prize Rs.7000/- 72905
3rd Prize Rs.3500/-
15694 26489 37419 48948 59418
61670 72604 83405 94507 94684
4th Prize Rs.200/-
0804 2217 3187 4195 4478 4680 6339
6570 7271 8029
5th Prize Rs.100/-
0669 1251 2563 4094 5437 6898 7573
7687 7791 9450
6th Prize Rs.50/-
0202 1753 3035 4607 6365 7539 9152
0240 1775 3086 4764 6421 7751 9203
0686 1865 3109 4821 6432 7925 9256
0715 1935 3209 4833 6534 7941 9352
0818 2016 3287 4971 6767 7968 9535
0917 2183 3296 4990 6774 8181 9570
0943 2212 3413 5006 6792 8282 9636
1019 2390 3428 5238 6841 8365 9737
1036 2518 3773 5528 6882 8386 9830
1050 2560 3980 5739 7165 8393 9933
1081 2633 4039 5888 7209 8662
1101 2659 4196 5930 7210 8723
1105 2787 4257 6021 7330 8866
1205 3020 4281 6043 7354 8912
1676 3022 4290 6344 7434 8963

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 647107
2nd Prize Rs.7000/- 69935
3rd Prize Rs.3500/-
14772 25615 36613 47989 58546
69638 71377 71805 82484 93462
4th Prize Rs.200/-
0686 1163 1883 2939 3395 3467 4625
9251 9294 9351
5th Prize Rs.100/-
0235 1609 2349 2801 4038 6758 7179
7254 7511 8647
6th Prize Rs.50/-
0025 1541 3103 5055 6201 7545 9076
0071 1697 3158 5087 6225 7582 9107
0161 1771 3272 5124 6300 7644 9170
0383 1851 3669 5138 6786 7906 9321
0449 1852 4013 5287 6927 8048 9380
0661 1912 4037 5344 7074 8061 9496
0708 1922 4242 5435 7102 8076 9692
0781 2048 4279 5607 7151 8186 9730
0885 2251 4296 5696 7168 8211 9910
0890 2259 4309 5702 7200 8290 9938
1150 2429 4382 5757 7286 8465
1400 2795 4479 5872 7294 8636
1438 3022 4578 5917 7414 8776
1444 3080 4879 5924 7487 8786
1501 3095 4882 6000 7504 8955

# పెద్దపులులు క్షేమం

≫ సెర్చ్ ఆపరేషన్‌ను ముగించారు. గత శనివారం, సోమవారంలలో రెండు పెద్దపులులు విషప్రయోగం వల్ల మృతి చెందడంతో ఒక్కసారిగా సంచలనం నెలకొంది. అటవీ శాఖ ఉన్నతాధికారులు గత నాలుగైదు రోజులుగా అక్కడే మకాం వేసి దర్యాప్తు చేపట్టారు. ముందుగా పులుల మధ్య స్థానిక వివాదంతో జరిగిన ఘర్షణలో అవి మృతి చెందాయని భావించారు. అక్కడికి చేరుకున్న అటవీ శాఖ చీఫ్ డాబ్రియేల్ పర్యవేక్షణలో సాగిన దర్యాప్తులో విష ప్రయోగం జరిగినట్లు తేలడంతో ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. వాంకిడి ప్రాంతానికి చెందిన పశుకాపర్లు ఈ ఘటనకు కారకులని దర్యాప్తులో తేలడం వారికి కోర్టులో ప్రవేశపెట్టడం, రిమాండ్ విధించడం వంటివి జరిగాయి. అయితే కాపర్లు తీసిన వీడియోలో మొత్తం మూడు పులులు తిన్నట్లు దృశ్యాలు నమోదు అయ్యాయి. రెండు పులుల కళేబరాలు మాత్రమే కనిపించడంతో మూడవ దాని కోసం గాలింపు చేపట్టారు. మూడవ పెద్దపులితో పాటు రెండు పిల్లలు కూడా ఉండాలని ట్రాకింగ్ సిబ్బంది వివరించడంతో వాటి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. 72 బృందాలతో, 105 ట్రాకింగ్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు మూడు వందల మంది బృందాలుగా అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. అయితే ఎక్కడా పులుల జాడ తెలియలేదు. శనివారం ఎస్ 6 తల్లితో పాటు కనిపించకుండా పోయిన పులి పిల్లలు సైతం కనిపించడంతో అటవీశాఖ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. గత నెల 27వ తేదీన దరిగాం అటవీ ప్రాంతంలో ఎస్ 9 పులి ఒక పశువుపై దాడి చేసి హతమార్చి మాంసాన్ని తినింది. ఆ తరువాత వాంకిడి ప్రాంతానికి చెందిన పశుకాపర్లు చనిపోయిన పశుకళేబరానికి గడ్డిమందు పూసి పులులను చంపేందుకు కుట్రపన్నారు. గత శనివారం కే 15 పులి ఈ మాంసాన్ని తిని విషం కారణంగా రెండు కిలోమీటర్ల దూరంలో మృతి చెందింది. స్థానిక పోరుతో మరో పులితో జరిపిన యుద్ధంలో పులి మృతి చెందిందని అటవీ శాఖ అధికారులు భావించారు. అయితే రెండు రోజుల వ్యవధిలో ఎస్9 సైతం మృతి చెందింది. ఈ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులకు పులి మెడకు ఇనుప ఉచ్చు ఉన్నట్లు కనుగొన్నారు. పకడ్బందీ పథకం ప్రకారం ఈ ఘటన జరిగిందని భావించిన అధికారులు లోతైన విచారణను ప్రారంభించారు. పశువు కళేబరం వద్ద ఈగలు కూడా మృతి చెంది ఉండటంతో విషప్రయోగం జరిగిందని నిర్ధారణకు వచ్చారు. అనంతరం జరిపిన దర్యాప్తులో ఆరుగురు వ్యక్తులకు ఈ ఘటనతో ప్రమేయం ఉందని గుర్తించారు. అనుమానితులను అదుపులో తీసుకుని విచారించగా వాస్తవాలు వెలుగుచూశాయి. విషం పూసిన పశుమాంసాన్ని మూడు పులులు తిన్నట్లు వీడియోలు లభించాయి. అప్పటి నుంచి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. చివరకు శనివారం 73వ క్యాంపు సిబ్బందికి కే 14 పులి పాదముద్రలు, 51 క్యాంపు సిబ్బందికి కే16, 17పులులు ట్రాప్ కెమెరాలో తారసపడ్డాయి. ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామంలోని ఒక రైతుకు పత్తి చేనులో పులి కనిపించింది. ఈ సమాచారాన్ని రైతు అటవీ శాఖ అధికారులకు తెలిపాడు.

**శాఖాపరమైన చర్యలకు సన్నద్ధం**

కాగా పులుల సమాచారం లభించడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు శాఖాపరమైన నిర్లక్ష్యంపై దృష్టిసారించారు. పులులు మృత్యువాత పడుతుంటే తమకు సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులు ఆగ్రహంతో ఉన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది. అధికారులకు పులులు విష ప్రయోగం వల్ల మృతి చెందినట్లు సమాచారం ఉన్నప్పటికీ తమకు తెలియజేయకుండా, పులుల మధ్య పోరాటం జరిగిందని చెప్పడం జరిగింది. అదేవిధంగా గతంలో కూడా కొన్ని పులులు మృతి చెందగా వాటి సమాచారం తమకు ఇవ్వలేదని అధికారులు భావిస్తున్నారు. దీనితో ఈ ప్రాంతంలో జరుగుతున్న అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. ఒకరిద్దరు అధికారులు, క్షేత్ర సిబ్బందిపై వేటు పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. పెద్దపులులు కదలికలు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయని, ఈ సమయంలో వాటికి పూర్తి స్థాయి రక్షణ కల్పించడంతో క్షేత్రస్థాయి సిబ్బంది, ట్రాకర్లు సమర్థవంతంగా పనిచేయడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. కాగా ట్రాకర్లకు నెలవారీ జీతాలు సక్రమంగా ఇవ్వకోవడం వల్ల వారు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటూ పూర్తిస్థాయిలో తమ విధులపై దృష్టి కేంద్రీకరించడం లేదని తెలుస్తోంది.




జైపూర్‌లో శనివారం 13వ ఎలక్ట్రోహోమియోథెరఫి సెమినార్‌ను ప్రారంభించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## 'ఇండియా' కూటమి చైర్మన్‌గా ఖర్గే

≫ ఇదే విషయమై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, యుపి సమాజ్‌వాది చీఫ్ అఃలేష్ యాదవ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఖర్గే ప్రకటించడంతోప్రస్తుతానికి కన్వీనర్‌పదవికి నియామకాలు ఖరారుకాలేదు. ఇండియా కూటమి చీఫ్ తర్వాత స్థానంలో కన్వీనర్ వ్యవహరిస్తారు. 18 విపక్షాల కూటమి అయిన ఇండియా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఎన్డీయే కూటమికి గట్టిపోటీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. మూడోసారి ఎన్డీయే ఎన్నికకాకూడదన్న లక్ష్యంతో విస్తృతస్థాయి కసరత్తులుచేసింది. అన్ని పార్టీలప్రతినిధులు శనివారం నాటి వర్చువల్ సమావేశానికి హాజరయ్యారు. ఒక్క తృణమూల్‌కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీనుంచి మాత్రమే ఎవ్వరూ హాజరుకాలేదు. జాతీయ స్థాయిలో సమిష్టిగా ఎన్డీయే కూటమికి పోటీ ఇవ్వాలని నాయకులందరూ తీర్మానించారు. జాతీయ స్థాయిలోనే ఆలోచించాలని, రాష్ట్రస్థాయి వివాదాలు ఈ కూటమిలోకి తీసుకురావద్దని పలువురునాయకులు సూచించారు. ఇండియా కూటమికి ఛైర్మన్‌ను ఎంపికచేయడంతో ఒక పెద్ద సవాల్‌ను కూటమి అధిగమించినట్లయింది. ఇక సీట్ల పంపకాలపైనే చచర్చలుజరపాల్సి ఉంది. ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాదిపార్టీ సీట్ల వాటాల్లో కాంగ్రెస్‌పట్ల విముఖంగా ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి సీట్ల పంపకాలు లేకపోవడంకూడా ఇందుకు ఒక కారణం అయింది. రాష్ట్రపార్టీ చీఫ్ కమల్‌నాథ్ ఆరుస్థానాలివ్వడాన్ని అంగీకరించలేదు. ఇక కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో జరపుతున్న చర్చలుకూడా అసంపూర్తిగానే ఉన్నాయి. ఢిల్లీలో నాలుగుస్థానాలు, పంజాబ్‌లో ఏడుస్థానాలు కోరుతుంది. అయితే ఆప్ అందుకు సుముఖంగా లేదు. ఢిల్లీ, పంజాబ్ రెండింటా కూడా ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉంది. పార్టీకి ఎక్కువ సంఖ్యలో సీట్లు రావాలని కోరుకుంటున్నది. ఆప్ గోవా, హరానయనా, గుజరాత్ రాష్ట్రాల్లోకూడా పోటీచేయాలనిచూస్తోంది.

## నేటి నుంచి రాహుల్ 'న్యాయ్ యాత్ర'

≫ అస్సాం, మేఘాలయ, పశ్చిమబెంగాల్, బీహార్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్, గుజరాత్‌ల మీదుగా మహారాష్ట్రచేరుకుని ముంబయిలో ఈ యాత్రను ముగిస్తారు. ఉత్తర దక్షిణ దిక్కులను కలిపేవిధంగా ముందు భారత్‌జోడో యాత్రచేసిన రాహుల్‌గాంధీ ఇపుడు భారత్‌జోడో న్యాయ్‌యాత్రను ప్రారంభిస్తున్నారు. మణిపూర్‌లో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఈ యాత్రకు జెండా ఊపి లాంఛనంగాప్రారంభిస్తారు. 14వ తేదీనుంచి మార్చి 20వ తేదీవరకూ ఈ యాత్ర కొనసాగుతుంది. ప్రజలకు మరింత చేరువగా వెళ్లేందుకువీలుగా ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. మార్చినెలలో మాత్రం కొంతదూరం పాదయాత్రనిర్వహిసానతరు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, జైరామ్‌రమేష్ కాంగ్రెస్‌సీనియర్‌నాయకులు పలువురు పాల్గొంటున్నారు. మహిళలు, యువత, అణగారిన వర్గాలప్రజలకు చేరువగా ఈ న్యాయ్‌యాత్ర కొనసాగుతుందని నేతలు చెపుతున్నారు. తొలివిడత నిర్వహించిన భారత్‌జోడో యాత్ర 7,202 కిలోమీటర్లమేర సాగింది. కన్యాకుమారినుంచి జమ్ముకాశ్మీవరకూ సాగింది. తొలివిడతగా 4080 కిలోమీటర్లు కవర్‌చేసి 12 రాష్ట్రాల్లోని 75 జిల్లాలమీదుగా 126 రోజులు కొనసాగింది. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జనవరిలో ఈ యాత్రను ముగించారు. భారత్ న్యాయ్‌యాత్ర ద్వారా దేశప్రజలకు ఆర్థిక న్యాయం, సామాజిక న్యాయం, రాజకీయాలపరంగా చట్టసభల్లో న్యాయం చేసేందుకే నిర్దేశించినట్లు ఎఐసిసి ప్రధాన కారనయదర్శి జైరామ్‌రమేష్ వెల్లడించారు.

## 5 లక్షల ఎకరాల్లో కొత్త ఆయకట్టు

≫ ఆయన తెలిపారు. జాతీయ ప్రాజెక్టు హోదాకు అనుగణంగా గత ప్రభుత్వం ప్రణాళిక డిజైన్ చేయలేదని అయినా నిధులు మంజూరు చేస్తామని షెకావత్ హామి ఇచ్చారని ఆయన తెలిపారు. కేంద్రమంత్రి సూచనల మేరకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిధులు మంజూరుకు ఈ వారం చివరలో భారతప్రభుత్వంకు నివేదిక సమర్పిస్తామని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో కెసిఆర్ చేసిన తప్పిదాల కారణంగా తెలంగాణ ప్రజలు తరతరాలుగా దుష్పరిణామాలు చవి చూడబోతున్నదని ఆవేదన చెందారు. అంబెద్కర్ ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టును కాళేశ్వరం లిఫ్ ఇరిగేషన్‌గా మార్పు చేయకపోతే దాని నిర్మాణంలో నాలుగో వంతు వ్యయం కూడాఖర్చు కాకపోయేదని 16లక్షలఎకరాలకు కొత్త ఆయకట్టు వచ్చేదని ఆయన అభిప్రాయపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కెసిఆర్ అనేక చారిత్రాత్మక తప్పిదాలు చేశారని తెలంగాణ ప్రజలు తరతరాలు మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందని అన్నారు. ఐడిసి పరిధిలో ఉన్న చిన్న ఎత్తిపోతల పథకాలను త్వరగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ప్రస్తుతం తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి, రానున్నవేసవిదాహార్తి తీర్చుకోవడానికి కర్నాటక నుంచి 10 టిఎంసిల నీటిని అభ్యర్థిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఒక బృందం కర్నాటకకు వెళ్ళుతుందని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు!

≫ పరిశీలన, 22 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చారు. 29వ తేదీన పోలింగ్ నిర్వహిం చి, అదే రోజున ఫలితాలు ప్రకటించనున్నారు. తెలంగాణలో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దీంతో మంత్రి పదవి దక్కించుకునేందుకు నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సీనియర్ల నుంచి జూనియర్ ఎమ్మెల్యేల వరకు మంత్రి పదవుల కోసం లాబీయింగ్ ప్రారంభించారు.

### వారం - వర్జ్యం

తేది : 14-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
తదియ ఉ.8.00, ధనిష్ఠ ఉ.10.22
వ.సా.4.53-6.20
దు.సా.4.26-5.11, శ్రావణ కార్తె
శుభసమయం - ఉ.7.00-7.38
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** స్థలాలు, భూములు కొనుగోలు వ్యవహారాలు పురోభివృద్ధిలో ఉంటాయి.

**వృషభం :** స్నేహితులకు మీ వంతు సహాయసహకారాలు అందిస్తారు. సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల జాగ్రత్త.

**మిథునం :** కుటుంబ పురోభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం :** జీవితభాగస్వామికి విలువైన బహుమతులు కానుకగా ఇస్తారు. ఋణాలు తీరుస్తారు.

**సింహం :** పొదుపుపై దృష్టిని సారించి మంచి ఫలితాలు సాధిస్తారు. ఆర్థికంగా బాగుంది.

**కన్య :** విద్యా విషయాలకు సంబంధించిన కృషి ఫలిస్తుంది. పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి.

**తుల :** ఆరోగ్యపరంగా స్వల్ప నలతగా ఉంటుంది. వ్యవహారాలు అనుకూలిస్తాయి. వాహనయోగం.

**వృశ్చికం :** నామినేటెడ్ పదవులు లభించే సూచనలు ఉన్నాయి. ప్రజా సంబంధాలు బాగుంటాయి.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనపు బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది.

**మకరం :** వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు.

**కుంభం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు మీకు అనుకూలంగానే ఉంటాయి. ఆర్థికంగా అనుకూలంగా ఉంది.

**మీనం :** విదేశీయాన వ్యవహారాలు సానుకూలమవుతాయి. పోటీ పరీక్షలలో, ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

## కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలి

### రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలి పారు. పాత నిర్బంధపు చీకట్లను రూపు మాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పునకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నా రు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు... అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజాపాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. సకల జనహితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సిఎం హామీ ఇచ్చారు.

## రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 13:** రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

## కారుల బారులే..

≫ టోల్‌ప్లాజాలను సందర్శించి జాతీయ రహదారిపై రాకపోకలను పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, టోల్‌ప్లాజా మేనేజర్, సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణపై సమీక్షించి పలు సూచలను చేశారు. శనివారం ఉదయం ఓ దశలో చౌటుప్పల్ పట్టణం దాటేందుకే గంట సమయం పట్టింది. టోల్ ప్లాజా వద్ద సంక్రాంతి పర్వదినం కావడంతో తెల్లవారు జాము నుంచే హైద్రాబాద్ వైపు నుంచి విజయవాడ, గుంటూరు వైపు భారీ ఎత్తున వాహనాలను వెల్లడం ఆరంభమయ్యాయి. కొన్ని వాహనాలకు ఫాస్ట్‌ట్యాగ్‌లో సరిపగ్గ డబ్బులు లేక, టోల్ మోరాయించడంతో వాహనాలు టోల్‌గేట్ దాటేందుకు భారీగా సమయం పడుతుంది. పండుగ కోసం ఆనందంతో బయలుదేరిన ప్రయాణికులంతా రహదారిపై పిల్లలతో నానా ఇక్కట్లకు గురయ్యారు. రాజదాని ప్రాంతం దాటిన తర్వాత భారీ ట్రాఫిక్ ఉడటంతో జాతీయ రహదారిపై ఉన్న ప్రతి హోటల్ వద్ద భారీగా వాహనాలను నిలిపి టిఫిన్స్, భోజనాలు చేసి తిరిగి ప్రయాణం సాగించారు. మండలంలోని ప్రతి గ్రామ స్టేజి వద్ద, యూ టర్న్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.

## ఏపి డిప్యూటీ సీఎంపై బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (బేగంబజార్), జనవరి 13, ప్రభాతవార్త:** ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి నారాయణ స్వామిపై 3సెక్షన్ల కింద బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్య మంత్రి నారాయణస్వామి కాంగ్రెస్, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నారాయణపేటలో చిరుత మృత్యువాత

### అనారోగ్యమా? ఇతర కారణాలా?



మృతి చెందిన చిరుత

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 13, ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కంసానిపల్లి ప్రాంతంలో మూడు చిరుతలు సంచరించినట్లు స్థానికులు గుర్తించారు. శనివారం ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో రెండు మూడు చిరుతల సంచారం జరగడంతో గమనించిన గ్రామస్తులు వెళ్లి చూసేందుకు ప్రయత్నించారు. అయితే ఒక చిరుతకు గాయాలపాలుకావడంతో అస్వస్థత వల్లనో వేగంగా ముందుకు కదలలేకపోవడంతో స్థానికులు గమనించి పెద్దఎత్తున వచ్చి చూసేందుకు ప్రయత్నించారు. యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున సెల్ఫీలు దిగి సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ చేశారు. నిస్సహాయస్థితిలో ఉన్న చిరుతను చూసి గ్రామస్తులు అటవిశాఖ పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇదిలా ఉండగా చిరుత అదే ప్రాంతంలో ఒక్క సారిగా కుప్పకూలిపోయింది. అక్కడికి వెళ్లి గమనించిన దామరగిత ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, ఫారెస్టు అధికారి సంతోష్, లక్ష్మణ్‌నాయక్, సిబ్బంది ఆరోన్ నరహరి ఘటన స్థలాన్ని పరిశీలించారు.

## ఎసిబికి చిక్కిన వాటర్‌వర్క్స్ బోర్డు జిఎంకు మూడేళ్ల జైలు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్ దగ్గర నుంచి లంచం తీసు కుని ఎసిబికి చిక్కిన వాటర్ వర్క్స్ బోర్డు జిఎంకు ఎసిబి కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధిం చింది. తార్నాకలోని వాటర్ వర్క్స్ బోర్డు జిఎంగా 2010లో పనిచేసిన రత్లావత్ లోకిలాల్ కాంట్రాక్టర్‌గా పనిచేసిన మైసయ్యకు పెండింగ్ బిల్లులపై సంతకం పెట్టేందు కు 50 వేల రూపాయలు లంచం అడిగాడు. దీంతో బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేయగా ఎసిబి అధికారులు లోకీలాల్‌ను అప్పట్లో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనం తరం ఆయనపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ 14 ఏళ్ల పాటు సాగింది. దీనిపై ఎసిబి కోర్టు శుక్రవారం నాడు తీర్పు వెలువ రిస్తూ నిందితుడు లోకీలాల్‌కు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు 15 వేల రూపాయల జరిమానా విధించింది.

## ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన పథకం కింద

# ఇప్పటివరకు 3.50 కోట్ల మందికి లబ్ధి

● కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రాజ్‌కుమార్‌సింగ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 13, ప్రభాత వార్త:** ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన పథకం కింద ఇప్పటివరకు 3.50 కోట్ల మంది పేదలకు ఇళ్లు నిర్మించుకోవడానికి రుణాలు అందించడం జరిగిందని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రాజ్‌కుమార్ సింగ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేసేందుకు 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమం ద్వారా సమూజంలో చిట్టచివరి వ్యక్తికి చేరువచేసేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి రాజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ పేదలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే లక్ష్యంతో ఆయుష్మాన్‌భారత్ కార్యక్రమం కింద 8.50కోట్ల మంది లబ్దిదారులకు లబ్ది చేకూరడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రభాగాన నిలిపేందుకు వీలుగా మోదీ ప్రభుత్వం ఆర్థికంగా ముందుకు సాగుతోందన్నారు. 2027-28 నాటికి దేశం అభివృద్ధిలో మూడో స్థానంలో చేరే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు 100శాతం అందించడమే ఈయాత్ర ముఖ్య యాత్ర ఉందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడమే యాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. అటల్ పెన్షన్ యోజన, ఎంజిఎన్‌ఆర్‌ఈజీఏ, వడ్డీ లేని రుణాలు, వ్యవసాయ సంబంధిత పథకాలు ఉద్దేశ్యమని, స్వచ్ఛభారత్ అభియాన్, పిఎం ఉజ్వల యోజన, పిఎం గరీబ్‌కల్యాణ్ యోజన వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరువచేయడం, అవగాహన కల్పించడంపై ఈ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ దేవాశిష్ మిత్ర, డీజీఎం మోహన్‌దాస్, బ్యాంక్ చీఫ్ మేనేజర్ వివేక్,రఘురామ్, తెలంగాణ స్టేట్‌లెవెల్ బ్యాంకర్స్ కమిటీ ఏజీఎం హరి, ప్రాంతీయ మేనేజర్ జి.లింగస్వామి, బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి, బిజెపి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేశ్‌రామ్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు కె.అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి రాజ్‌కుమార్‌సింగ్

## కాగితాలకే పరిమితమైన జీరో ఎఫ్ఐఆర్ అమలు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** జీరో ఎఫ్ఐఆర్. రాష్ట్ర పోలీసు శాఖలో కొన్నేళ్లుగా వున్న ఈ విధానం పై అధికారులు, పాలకులు గొప్పలు చెప్పుకోవడానికే త ప్ప ఆచరణలో బాధితులకు న్యాయం అందించలేక పోతోంది. ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసుల ఆలస్యం కారణ ంగా అనేక కుటుంబాల్లో విషాదం నెలకొనగా తాజాగా హైదరాబాద్‌లోని హబీబ్‌నగర్ పరిధిలో ఓ యువతి అదృశ్యం ఘటన కూడా ఒక కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. ఈ తరహా ఘటనల్లో క్షేత్రస్థాయిలో వుండే పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నా ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూడడంలో విఫలమ వుతున్నారు.

పోలీసు స్టేషన్‌కు బాధితులు వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేసినపుడు వీటికి సంబంధించిన నిజానిజాలు తెలుసుకుని వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీ సులు కచ్చితంగా వ్యవహరించని పక్షంలో అనేక అనర్థాలు జరుగుతుంటాయి. శివార్లలోని శంషాబాద్‌లో దిశ ఉదంతం దేశ వ్యాప్తంగా ఎంతటి సంచలనం రేపిందో అం దరికి తెలిసిందే. వెటర్నరీ వైద్యురాలైన యువతిని నలుగురు కామాంధులు కిడ్నాప్ చేయడంతో పాటు సామూహికంగా అత్యాచారం చేసి, శవాన్ని కూడా మరోచోటికి తర లించి దహనం చేయడం 2019 నవంబర్‌లో జరిగిన ఈ దారుణం దేశ వ్యాప్తంగా అందరిని కలచి వేసింది. తమ కూతురు ఇంటికా రాలేదని, తాను శంషాబాద్‌లో వున్నానని, భయంగా వుందని ఫోన్ చేసిందని యువతి తల్లిదండ్రులు నాడు శంషాబాద్ పోలీసు స్టేషన్‌కు ఆగమేఘాల మీద వెళ్లి ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదు...ఎవరో స్నేహితులతో వెళ్లి వుంటుంది...రేపు ఉదయానికి మీ అమ్మాయి తిరిగి వస్తుంది..అంటూ డ్యూటీలో వున్న ఎస్ఐ తలబిరుసుగా సమాధానం ఇచ్చారు. దీంతో చేసేది లే క ఆ యువతి తల్లిదండ్రులే తమ కూతురుకోసం వెతికారు. చివరకు మరుసటి రోజున చటాన్‌పల్లి వద్ద ఆ యువతి శవం సగం కాలిన పరిస్థితిలో కనిపించడంతో తెలు గు రాష్ట్రాలతో పాటు దేశంలోని అన్ని నగరాలలో తీవ్ర సంచలనం రేపింది. ఈ దారుణానికి ఒడిగట్టిన నలుగురిని పోలీసులు అరెస్టు చేయడంతో పాటు ఆ తరువాత జ రిగిన విచారణలో భాగంగా చోటుచేసుకున్న ఎదురు కాల్పుల్లో వారు మరణించడం తెలిసిందే. దిశ దారుణంలో పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లుగా కనిపించగా ఈ ఉద ంతంలో ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్లపై చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు సమస్యను అక్కడితో ముగించారు. తాజా విషయానికి వస్తే హబీబ్‌నగర్ పరిధిలో నివసించే తహాసీన్ అనే యువతి వారం రోజుల క్రితం ఇంట్లో నుంచి అదృశ్య మయ్యింది. దీనిపై ఆ యువతి సోదరుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆధార్ కార్డు తేవాలని, సవాలక్ష యక్ష ప్రశ్నలు వేయడంతో యువతి సోదరుడు వాటిని తెచ్చేసరికి మరింత సమయం గడిచిపోయింది. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు కావడంలో ఆలస్యమైంది. ఈలోపు ఆ యువతి మొయినా బాద్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని కాల్చుకుని ఆత్మహత్య చేసుకుంది. తన స్నేహితు రాలు తనను విడిచి వెళ్లిపోవడంతో ఆ బాధతో తెహాసీల్ బలవన్మ రణానికి పాల్పడింది. తెహాసీల్ అదృశ్యం అయిన వెంటనే జిరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, యువతి సెల్‌ఫోన్ ఆధార ంగా విచారణ చేసివుంటే ఆమెను కాపాడగలిగే అవకాశం వుం డేది. తాజా ఘటన తరువాతైన ఉన్నతాది .కారు లు జాగ్రత్తలు తీసుకుంటారో? లేదో? చూడాల్సి వుంది.

**హబీబ్‌నగర్‌లో యువతి అదృశ్యంపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయని పోలీసులు**

**యువతి ఆత్మహత్యతో ఓ కుటుంబంలో విషాదం**

## రాజ్‌భవన్‌లో ఘనంగా పొంగల్ వేడుకలు

### ఢిల్లీ వెళ్తున్నా.. కాని రాజకీయ పర్యటన కాదు: గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 13:** రాజ్‌భవన్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. సంక్రాంతి పండుగలో భాగంగా కుండలో సాయసం వండారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ దేశ,రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి,భోగి శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ తనకు వ్యక్తిగతంగా ప్రత్యేకమని అన్నారు. ఎందుకంటే చిరకాల స్వప్నమైన రామమందిర నిర్మాణం పూర్తవుతుందన్నారు. అయోధ్య రామమందిరం ప్రాణ ప్రతిష్ట ఈ ఏడాది ప్రత్యేకత అని తెలిపారు. రామ్‌మందిర్ పాటను హిందీతో పాటు తెలుగులోనూ విడుదల చేయనున్నట్లు గవర్నర్ తెలిపారు. ఏడాది కూడా సుభిక్షంగా ఉండాలని,అందరూ సంతోషంగా ఉండాలని గవర్నర్ తమిళిసై ఆకాంక్షించారు. ఇది అభివృద్ధి చెందిన భారత దేశం అని చెప్పారు. కాగా, శుక్రవారం పుదుచ్చేరి రాజ్ నివాస్‌లో జరిగిన పొంగల్ వేడుకల్లో గవర్నర్ తమిళిసై కూడా పాల్గొన్నారు. కాగా, శనివారంనాడు ఆమె మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి వేడుకల కోసం ఢిల్లీ వెళ్తున్నానని, ఇది రాజకీయ పర్యటన కాదని పేర్కొన్నారు. గవర్నర్ తమిళిసై శనివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లారు. ఆదివారంనాడు ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షాతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కానున్నారు. అగ్రనేతలతో సమావేశాలకు సంబంధించిన అపాయింట్‌మెంట్లు ఇప్పటికే ఖరారు అయ్యాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో ఆమె పోటీ చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని మీడియాతో చెబుతున్నప్పటికీ, బిజెపి అధిష్ఠానం మాత్రం లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ చేయాల్సిందిగా ఆమెకు సూచిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఓడిపోతే ఆమెకు రాజ్యసభ లభించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

### ఆగ్రహంతో భర్తను చితకబాది.. చంపిన బంధువులు!



సింధు (ఫైల్)



నాగర్జున (ఫైల్)

**అచ్చంపేట, జనవరి 13, ప్రభాతవార్త:** కుటుంబ కలహాలు, వేధింపుల కారణంగా ఓ వివాహిత ఆత్మహత్య చేసుకోగా, ఆమె భర్తను చితకబాది హతమార్చిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన వివరాలు.. లింగాల మండలం చెన్నంపల్లికి చెందిన సింధు (26)కు అచ్చంపేటలో శ్రీరామ్ సరియన్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఖమ్మం జిల్లాకు చెందిన నాగర్జున (30)తో పరిచయం ఏర్పడింది. 3 సంవత్సరాల క్రితం ఇరువురు ప్రేమ వివాహం చేసుకొని అచ్చంపేటలో నివాసం ఉంటుందన్నారు. కొంతకాలంపాటు సవ్యంగా సాగిన వీరి వైవాహిక జీవితంలో ఆ తర్వాత గొడవలు ప్రారంభమయ్యాయి. దాంతో కుటుంబకలహాలతో శుక్రవారంరాత్రి సింధు తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించింది. కొనఊపిరితో ఉన్న ఆమెకు అచ్చంపేటలోని శ్రీరామ్ సరియన్ ఆసుపత్రిలో డాక్టర్ కృష్ణ ప్రథమచికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండటంతో నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి మరింత విషమంగా మారడంతో సింధును హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఇదిలాఉండగా సింధు మృతి చెందడంతో ఆమె కుటుంబసభ్యులు భర్త నాగార్జునను వాహనంలో ఎక్కించుకొని అందులోనే చితకబాదడంతో ఆమనగల్లు సమీపంలో మృతి చెందినట్లు పోలీసులు గుర్తిం చారు. తమ కూతురు ఆత్మ హత్యకు డాక్టర్ కృష్ణ, అతని భార్య కారణమని మృతురాలి తల్లి ఆరోపించారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ గోవర్ధన్ కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

आईआरईएल (इंडिया) लिमिटेड IREL (ఇండియా) లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
Unleashing Values
आज़ादी का अमृत महोत्सव
CIN : U15100MH1950GOI008187 Website : www.irel.co.in
ISO 9001: 2015, ISO 14001: 2015 & ISO 45001 : 2018 Company
Ref: ADVT.NO.23-24/13 టెండర్ ప్రకటన తేదీ: 14.01.2024
IREL, OSCOM ఈ క్రింద పేర్కొన్న ఐటమ్‌లు/ఉద్యోగ వివరణల కొరకు ప్రతిపాదన అభ్యర్థన ఆహ్వానిస్తోంది

| బిడ్ నం. | ఉద్యోగం/ఐటమ్ వివరణ |
|---|---|
| 2024_IREL_181405_1 | ఒడిషా, బ్రహ్మగిరిలో మినరల్ సాండ్స్ మైన్ అభివృద్ధి మరియు నిర్వహణ కోసం కాంట్రాక్ట్ బిడ్ రేట్ (దయచేసి 10.01.2024న ముందుగా ప్రచురించిన టెండర్ ఐడి 2024_IREL_180402_1 స్థానంలో ఈ టెండర్‌ను చూడండి) |

బిడ్డర్ టెండర్ డాక్యుమెంట్‌ను, http://irel.co.in లేదా https://etenders.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్లకు సంబంధించిన ఏదైనా సవరణ/విస్తరణ పై వెబ్‌సైట్‌లో మాత్రమే ఉంచబడును.
CBC 48129/12/0049/2324 సం/- GM & HEAD, MMD, OSCOM

## ఓటుకు నోటు, ఎంపి, ఎమ్మెల్యేల కొనుగోలును నిరోధించండి

### సిజెఐకి పీపుల్స్ సునామీ పార్టీ లేఖ

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** డబ్బులతో ఓటర్లను కొన డం, ఎంపి, ఎమ్మెల్యేలను కొనుగోలును నిలుపుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి అఃల భారత బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు సిహెచ్ భూపాల్ గౌడ్ శనివారం లేఖ రాశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయని లేఖలో సిజేఐకి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి అధ్యక్ష పాలన ఒక్కటే పరిష్కారమని ఆ దిశలో చర్యలు తీసుకోవాలని కోరారు.

## భోగభాగ్యాలతో పల్లెలు, పట్టణాలు విలసిల్లాలి: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ పల్లెలు పట్టణాలు భోగభాగ్యాలతో విల్లసిల్లాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు రాష్ట్రనీటిపారుదల శాఖ పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలుగు ప్రజలు అత్యంత సంప్రదాయబద్ధంగా ఆనందోత్సహాలతో భోగి సంక్రాంతి పండుగలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సంపదలు పంచేది సంక్రాంతి,రైతులకు కనుమ పండుగ ఉంటాయని ఆయన తెలిపారు. గంగిరెద్దులు గొబ్బెమ్మలు, బోగిమంటలతో సందడిగా పల్లెలో వాతార్ణం నెలకొందని ఇలాగే ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్.రమణ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.99086 11188,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్థుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్దతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): మెస్సర్స్ అస్త్ర ఇంట్రాక్టివ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ చిరునామా: ఫ్లాట్ నెం.201, శ్రీనివాస టవర్స్, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003, కమ్యూనికేషన్ చిరునామా: మూడవ అంతస్తు, 16-11/20/7/హెచ్/2ఎ, వైష్ణవి కాంప్లెక్స్, డామినోస్ పిజ్జా పైన, మూసరమ్‌బాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, సలీం నగర్, మలక్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500036. హామీదారులు: 1) శ్రీ అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: రామదాసు (మేనేజింగ్ డైరెక్టర్ మరియు పర్సనల్ హామీదారు/తనఖాదారు), ఫ్లాట్ నెం.201, శ్రీనివాస టవర్స్, రామ్‌నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003. 2) శ్రీ లగుడు శ్రీను (డైరెక్టర్ మరియు పర్సనల్ హామీదారు), ఫిజిక్స్ టీచర్, కేరాఫ్: సెంట్ జోసఫ్ హైస్కూల్, అరకు ఆర్‌యస్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531151. 3) శ్రీ అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున స్వామి, తండ్రి: రామదాసు (పర్సనల్ హామీదారు / తనఖాదారు), డి.నెం.9-2-12/2, వెస్త వారి అగ్రహారం, వెంకటేశ్వర గుడి దగ్గర, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533201. 4) శ్రీ కిస్టపతి విక్రమ్ రెడ్డి (పర్సనల్ హామీదారు), డి.నెం.2-41/ఎ, రెడ్డి కాలనీ, అప్పిరెడ్డిపల్లి, దేవరుప్పల మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణ-506303. డిమాండ్ నోటీసు తేది: 18-04-2022
బకాయి మొత్తం: తేది.28-02-2022 నాటికి రూ.2,05,71,753.36 పై. + తేది.01-03-2022 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో మినహాయించబడును).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :
1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2061/2009, తేది.13.05.2009 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్), 2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2062/2009, తేది.13.05.2009 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్), 3) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6233/2012, తేది.16.10.2012 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్). 4) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.8066/2019, తేది.21.12.2019 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్), 5) రిజిస్టర్డ్ మెమరాండమ్ ఆఫ్ డిపాజిట్ టైటిల్ డీడ్స్ నెం.3600/2020, తేది:27-07-2020 అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్), 6) రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం.3300/2007 (తేది:23-07-2007) యస్ఆర్ఓ అమలాపురం ప్రకారం (ఒరిజినల్).
ఐటమ్ నెం-ఎ: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని పడమరవైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున వెంకట స్వామి, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: చప్పిడి సత్యనారాయణ మూర్తి గారి భూమి-72', దక్షిణం: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-19'6", పడమర: అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం పైన తెలిపిన సేల్ డీడ్ నెం.8066/2019 లోనిది-77', ఉత్తరం: శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి-21'.6".
ఐటమ్ నెం-బి: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని తూర్పు వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లిఖార్జున వెంకట స్వామి, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం పైన తెలిపినది-77', దక్షిణం: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి-19', పడమర: అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు గారి స్థలం-83', ఉత్తరం: శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి-19'.6".
రిజర్వు ధర : రూ.34,50,000/- ధరావత్తు : రూ.3,45,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం-2: 1) రిజిస్టర్డ్ పార్టీషియన్ డీడ్ నెం.3300/2007, తేది.23.07.2007 ప్రకారం, అమలాపురం యస్ఆర్ఓ (ఒరిజినల్):
ఐటమ్ నెం-ఎ: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని తూర్పు వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: అబ్బిరెడ్డి రవి గారి స్థలం, దక్షిణం: పితాని అప్పన్న గారి స్థలం, పడమర: అబ్బిరెడ్డి రామదాసు గారి స్థలం, ఉత్తరం: 20 అ॥ల వెడల్పు ఉమ్మడిదారి.
ఐటమ్ నెం-బి: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం, కామనగరువు గ్రామం, సమీప డోర్.నెం.5-194, సర్వే నెం.809/2లోని పడమర వైపు 169.40 చ॥గ॥ల భూమి అబ్బిరెడ్డి నాగ సుబ్రమణ్య వెంకట నరసింహ రావు, తండ్రి: లేటు ఎ.రామదాసు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: అబ్బిరెడ్డి శ్రీ విజయ గణపతి మల్లికార్జున వెంకట స్వామి గారి స్థలం, దక్షిణం: 20 అ॥ల వెడల్పు ఉమ్మడిదారి, పడమర: అబ్బిరెడ్డి యేసుబాబు గారి స్థలం, ఉత్తరం: శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి భూమి.
రిజర్వు ధర : రూ.34,50,000/- ధరావత్తు : రూ.3,45,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 20-02-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:16-01-2024 నుండి 19-02-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
తేది: 12-01-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## విద్యుదుత్పత్తి సిబ్బందికి క్రీడల్లో తొలి ప్రాధాన్యత

### తెలంగాణ జెన్‌కో డైరెక్టర్ లక్ష్మయ్య

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** విద్యుత్ ఉత్పత్తి చేసే యూనిట్లలో పనిచేస్తున్న కార్మికులకు తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో క్రీడల్లో మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ లక్ష్మయ్య చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కెటిపిఎస్) 7వ దశ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జెన్‌కో ఇంటర్ ప్రాజెక్టు ఫుట్ బాల్, బ్యాడ్మింటన్ పోటీల ముగింపు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు మెరుగైన విద్యుత్ ఉత్పత్తిని సాధిస్తునే క్రీడలపై దృష్టిసారించాలన్నారు. తదుపరి విజేతలకు బహుమతులను అందచేశారు. ఫుట్ బాల్ క్రీడల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ 5, 6, కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ (కెటిపిపి) నిలిచాయి. బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లను వరుసగా శ్రీశైలం, కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ 7వ దశ జట్లు సాధించాయి. ఈ కార్య క్రమంలో కొత్తగూడెం థర్మల్‌పవర్‌స్టేషన్ చీఫ్ ఇంజినీర్లు ఎం.ప్రభాకర్‌రావు, శ్రీనివాసబాబు, పి వెం కటేశ్వరావు, స్పోర్ట్స్ సెక్రటరీలు వీరాస్వామి, నరసింహారావు, వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ప్రధాన బ్యాంకులకు రూ.2.49 కోట్ల జరిమానా

### నిబంధనల ఉల్లంఘనపై షాకిచ్చిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను మూడు ప్రధాన బ్యాంకులకు షాక్ ఇస్తూ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది. రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను ధనలక్ష్మి బ్యాంక్, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, ఇఎస్ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లపై 2.49 కోట్ల రూపాయల మేర జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. రుణాలు, అడ్వాన్స్‌లు, కెవైసి నిబంధనలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ సూచించిన మార్గదర్శకాలు పాటించనందుకు పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్‌పై 1 కోటి రూపాయలు, ధనలక్ష్మి బ్యాంక్‌కు 1.20 కోట్ల రూపాయలు, అలాగే బ్యాంకుల్లో వినియోగదారులకు సంబంధించి సర్వీస్ నిబంధనలు పాటించనందుకు ఇఎస్ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై 29.55 లక్షల రూపాయల మేర జరిమానా విధించింది.

# ఒబిసి కులగణనకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

## ఆ సంఘాల నేతలతో రాహుల్‌గాంధీ భేటీ



రాహుల్ గాంధీని కలిసిన బీసీ సంఘాల నేతలు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జాతీ జనగణలో బీసీ కులగనన చేర్చి దేశవ్యాప్తంగా బీసీ కులాల లెక్కలు తీస్తామని, ఓబీసీ కులగననే బీసీల అన్ని సమస్యలకు పరిష్కారమని ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆపార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. బీసీలకు దామాషాకు అనుగుణంగా వాటా దక్కేలా చేస్తుందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాలకు చెందిన ఓబీసీ సంఘాల ప్రతినిదులు, జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, అఖిల భారత బీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య నేతృత్వంలో న్యూఢిల్లీలోని జనపథ్‌లో ఉన్న రాహుల్‌గాంధీ నివాసంలో భేటీ అయ్యారు. దేశవ్యాప్తంగా ఓబీసీలు సమస్యలు, డిమాండ్‌లపై రాహుల్ గాంధీ ఓబీసీ ప్రతినిదులతో సుమారు గంట సమయంపాటు చర్చించారు. జస్టిస్ ఈశ్వ రయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఓబీసీ కులగనన నిర్వహించకుండా కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేసిందని, బీసీ రిజర్వే షన్‌లు జనాభా దామాషా ప్రకారం పెంచకుండా, కేం ద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయ కుండా బీసీలపై క్రిమిలేయరు విధిస్తూ అన్యాయం చేసిందని తెలిపారు. ఇటీవల నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సభలో తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఓబీసీ కులగణన నిర్వహించి బీసీలకు జనాభా దామాషా ప్రకా రం అన్ని రంగాల్లో వాటాను కల్పిస్తామని ప్రకటించి నందుకు కృతజ్ఞతలను తెలిపారు. మహిళా బిల్లులు బీసీ మహిళలకు సబ్ కోట రిజర్వేషన్‌ల పెంపునకు కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా ఉండడం వలన ఆపార్టీ బీసీలు అండగా ఉండాలన్నారు. రాహుల్ గాంధీ చేపట్టబోయే భారత్ జోడో న్యాయ యాత్రకు బీసీలు అందరూ మద్దతుగా నిలుస్తామని, ఇండియా కూటమికి కూడా తాము అన్ని విధాల మద్దతుగా ఉంటామని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రత్యేక చొరవ తీసుకొని మండల్ కమిషన్ సిఫార్సులను పూర్తిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు రాహుల్ గాంధీని కోరారు. రాహుల్ గాంధీని కలిసిన వారిలో మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ చంద్రశేఖర్, మెళ్లయ్యానాయక్, గోమాస శ్రీనివాస్, డాక్టర్ రవి, జనగాం రవీందర్ గౌడ్ ఇతర రాష్ట్ర ప్రతినిదులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఎంతో ఆశతో యాసంగి పంటలు వేసే ప్రయత్నంలో ఉన్న రైతాంగానికి ఆదిలోనే సమస్యలు వెంటాడుతున్నాయి.కేంద్ర,రాష్ట్రాల విధానాలకు తోడు, వాతావరణంలో మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు, అంతంత మాత్రంగానే మద్దతు ధరలు, ఏటా పెరుగుతున్న పెట్టుబడి వ్యయం, చీడపీడలు, నకిలీ విత్తనాలు, కొనుగోళ్లలో దోపిడీ వెరసి పంటలసాగు రైతులకు కష్టతరంగా మారింది. ఇవన్నీ ఒకవైపు అయితే పంటలకు సాగు నీరు పెద్దసమస్య అయింది. వర్షాభావపరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రిజర్వాయర్లలో నీటి మట్టాలు తగ్గి వాటి ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగు నీటిని ఇచ్చేపరిస్థితి లేకుండా పోయింది.ఈయాసంగి సీజన్‌లో కృష్ణమ్మరైతాంగానికి కన్నీళ్లనే మిగిల్చింది. జూరాల, నాగార్జునసాగర్ తదితర ప్రాజెక్టుల ఆయకట్టు పరిధిలో సాగు ఆశలు ఆవిరయ్యాయి.రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సరిపడా లేనందున యాసంగి సీజన్‌లో వాటి ఆయకట్టు కింద భూముల్లో వరి పంటను సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.వరికి బదులుగా ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలపై దృష్టిసారించాలని చెబుతున్నారు. వరిసాగుకు నీరు సరిపోదు కనుక ఆరుతడి పంటలను వేసుకుంటే అనుకూలంగా ఉంటుందని అధికారులు ప్రచారం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా మధ్య మానేరు, దిగువమానేరు రిజర్వాయర్ల పరిధిలోవారబంది పద్ధతిలో నీటిని ఇస్తామని స్పష్టం చేస్తున్నారు. సాగు నీటిని సరఫరా చేయలేమని ఇరిగేషన్ అధికారులు ప్రకటించ డంతో వివిధప్రాంతాల్లో క్రాప్ హాలిడే అమలు చేయాల్సిన పరిస్థితి తప్పనిసరికానుంది. మరో పక్క తెలంగాణలో ప్రభుత్వాలు మారడంతో రైతుబంధు, రుణమాఫీ వంటివి పెండింగ్‌లో పడటంతో అటు బ్యాంకులు రుణాలు ఇవ్వక,ఇటు ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించక యాసంగి సాగు రైతులకు భారంగా పరిణమించింది.

# సమస్యల వలయంలో యాసంగి

సిహెచ్ వి వి రఘుబాబు

తెలంగాణ రైతాంగం యాసంగి సాగులో నిమగ్నమైంది. వివిధ సమస్యల నడుమ రైతులు పంటల సాగు పనులు చేస్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో వివిధ జిల్లాల్లో పంటల సాగు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పంటలకు ప్రాజెక్టుల ద్వారా సాగు నీరు అందే పరిస్థితి లేకపోవడంతోపాటు, రైతు బంధు సాయం అందక, వానాకాలంలో పండించిన ధాన్యాన్ని అమ్ముకున్నా వాటి సొమ్ములు రాక, రుణాలు మాఫీ కాక బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వక రైతులు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడి కోసం దిక్కులు చూస్తున్నారు. ఒక వైపు సమయం మించిపోతుండటం, మరోవైపు పైసలు లేకపోవడంతో అయోమయంలో పడ్డారు. యాసంగిలో సాగు నీటి సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితులు తలెత్తడంతో రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలకు క్రాప్ హాలిడే తప్పడం లేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ 10 ఏళ్లలో తొలిసారిగా యాసంగి సీజన్‌కు సంబంధించి సాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు క్రాప్ హాలిడే ప్రకటించారు. తెలంగాణలోని నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సాగర్ ఎడమ కాల్వ కింద 12 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. నిర్ణయంతో రైతుల్లో యాసంగి పంటలపై సందిగ్ధత నెలకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యాసంగికి బోరుబావులే దిక్కయ్యాయి. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో దాదాపు 6 లక్షల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఇక జూరాల ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో అధికారికంగా 70వేల ఎకరాలు, అనధికారికంగా మరో 30వేల ఎకరాలకు సాగు నీరు బంద్ అయింది. ఎగువన నారాయణ్‌పూర్ డ్యాం కింద కూడా యాసంగిలో క్రాప్ హాలిడే ప్రకటించారు.నారాయణపూర్ డ్యాం కింద రెండవ పంట సాగైతే, దిగువన జూరాలకు కొంత నీరువచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పుడు ఎగువన ప్రాజెక్టు సైతం పంట విరామం ప్రకటించడంతో జూరాల కింద యాసంగి కష్టంగా మారింది. ప్రధానంగా శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌పై ఆధారపడిన ఎత్తిపోతల పథకాలు ఈ యాసంగిలో బందుపెట్టే పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగు నీటి ప్రాజెక్టుల్లో జూరాల కుడి, ఎడమ కాలువల కింద యాసంగి పంటలను పరిమితంగా సాగు చేయాలని ఇప్పటికే వ్యవసాయ,సాగునీటి అధికారులు రైతులకు స్పష్టం చేశారు. వారబంది ప్రకటించిన తర్వాత నీటి లభ్యతను బట్టి ఏయే ప్రాంతాలకు నీరందుతుందో చెబుతామని అధికారులు అంటుండటంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఈ యాసంగిలో ప్రాజెక్టుల కింద మొత్తంగా 28.95 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీటిని ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. గత ఏడాది యాసంగి 33.65 లక్షల ఎకరాలకు



సాగు నీరు ఇచ్చిన అధికారులు ఈ సీజన్‌లో 5లక్షల ఎకరాలకు కోత పెట్టారు. ప్రధానంగా నాగార్జునసాగర్, మాధవరెడ్డి, కల్వకుర్తి ప్రాజెక్టుల కింద యాసంగికి సాగునీరివ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో యాసంగి సీజన్‌లో ఏపంటలు వేయాలనే దానిపై రైతుల్లో గందరగోళం నెలకొంది. అయితే రాష్ట్రంలో వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటలసాగు అయితే అవన్నీ మిగులుతాయని అధికారులు అంటున్నారు. ఎకరం పొలంలోవరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని చెబుతోంది. సీతాఫలం సాగుకు ఎకరానికి 57,900 రూపాయలు ఖర్చవుతుండగా,దిగుబడి అయితే 65నుండి75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుండగా, ఎకరం పొలానికి 2.80 లక్షల రూపాయలు మేరఆదాయం వస్తుంది.దీంతో ఖర్చులుపోను నికర ఆదాయం రైతు ఎకరానికి 2.20 లక్షల రూపాయలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం 12,500 రూపాయలు మాత్రమే వస్తుందని లెక్క చెబుతున్నారు. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, 25వేల రూపాయల వరకూ ఈ పంట సాగుకు ఖర్చవుతుంది. ఇలా ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చని పేర్కొంటోంది. ఇక తెలంగాణలో రైతు బంధు సొమ్ములు అందకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వంలో రైతుబంధు చెల్లింపులు ప్రారంభమైనా అది నత్తనడకగానే సాగుతోంది. గత ప్రభుత్వం ఇచ్చినట్లుగానే ఎకరానికి 5 వేలరూపాయలు చొప్పున యాసంగి ఇవ్వనున్నట్లు కొత్త ప్రభుత్వం ఇప్పటికే స్పష్టంచేసింది.ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 70లక్షలమంది రైతుల ఖాతాల్లో దాదాపు 7వేల కోట్ల రూపాయలను జమ చేసేందుకు చర్యలు చేపట్టారు. అయితే ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. కొన్ని చోట్ల రైతు బంధు కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ నల్లగొండ, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల తదితర జిల్లాల్లో రైతు బంధు సొమ్ముల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. దీనికి తగినట్లుగా వానాకాలం పండించిన ధాన్యం అమ్మినా అధికారులు వాటి తాలూకా సొమ్ములు ఇంకా రైతులకు చెల్లించ లేదు. ఈ విధంగా రైతులకు దాదాపు 1,000 కోట్ల రూపాయల మేర ధాన్యం సొమ్ములు బకాయిలున్నాయి. అదేవిధంగా గత సర్కార్ విడుదల చేసిన లక్ష రూపాయల లోపు రుణమాఫీ సొమ్ములు పలువురు రైతులకు చేరలేదు. రుణాలను చెల్లించిన రైతులకు రుణ మాఫీ సొమ్మును ఇవ్వకుండా ఇతర బకాయిలు పలు బ్యాంకులు జమ చేసుకున్నాయి. మరికొన్ని చోట్ల సాంకేతిక పరమైన సమస్యలతో రుణ మాఫీ నిధులు వెనక్కి మళ్లాయి. కొందరికి మూతపడిన ఖాతాలోలనడబ్బులు జమ అయిన తదుపరి అవి తిరిగి వెళ్లిపోగా, ఇంకొందరికి డబ్బులొచ్చినట్లు ఫోన్లకు మెసేజ్‌లు వచ్చినా ఖాతాల్లో మాత్రం సొమ్ములు పడలేదు. ఈ నేపథ్యంలో లక్ష రూపాయలు, ఆపైన రుణాలు తీసుకున్న రైతులు ఇంకా 11లక్షల మంది ఉన్నారు. ఇంకా 10వేల కోట్ల రూపాయలకు పైగా పంటరుణాలను మాఫీచేయాల్సి ఉంది. ఈవిధంగా రుణాలు మాఫీ కాక, బ్యాంకులు కొత్త రుణాలు మంజూరు చేయకపోవడంతో రైతులకు పెట్టుబడి ఎక్కడా దొరకడం లేదు. మరోపక్క యాసంగిలో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, సోయాబీన్, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని ఎత్తివేశారు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 47.67 శాతం చొప్పున 26,18,989 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో 40.56 శాతం మేర 16,42,957 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. అయితే భూపాలపల్లి జిల్లాలో ఇంతవరకూ 5.19 శాతం చొప్పున 3,957 ఎకరాల్లోను, మెదక్ జిల్లాలో 7.70 శాతం మేర 12,042 ఎకరాల్లో, ములుగు జిల్లాలో 8.75 శాతం చొప్పున 4,179 ఎకరాలతో యాసంగి పంటల సాగు వెనకబడిపోయింది. ●

---

రాష్ట్రం

మహారాష్ట్ర

# గెలిచినట్లేనా?

ఎ.వి.వి ప్రసాద్

శివసేన ఎవరిది? అనే ప్రశ్నకు మొత్తానికి ఒక సమాధానం దొరికినట్లయింది. కేవలం సంఖ్యల ఆధారంగా తీర్పు చెప్పవలసి వస్తే, ఆ తీర్పు ఎలా ఉంటుందో మహా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ చెప్పిన తీర్పుతో అందరికి తెలిసింది.ఆతీర్పు ప్రకారం శివసేన ఇక సిఎం ఏక్‌నాథ్ షిండే వర్గానిదే. బాల్‌ఠాక్రే 1966లో ఏర్పాటు చేసిన ఈ పార్టీ తర్వాత ఆయన కుమారుడు ఉద్ధవ్‌ఠాక్రే నాయకత్వంలో కూడా అధికారంలోకి వచ్చినా, అనేకానేక రాజకీయ కారణాలవల్ల చేతులు మారి దాదాపు రెండు సంవత్సరాల క్రితం 2022 జూన్‌లో ఏక్‌నాథ్ షిండే చేతుల్లోకి వెళ్లింది. అప్పటి నుంచి రెండు గ్రూపుల పోరు సాగుతూనే ఉంది. ఉద్ధవ్ సుప్రీం కోర్టుకు వెళ్లడంతో తీర్పుచెప్పవలసిన బాధ్యత అసెంబ్లీ స్పీకర్‌దేనంటూ కోర్టు తాను పక్కకు తప్పుకొంది. 2024 జనవరి 10వ తేదీలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో, ఒక రోజు ముందుగానే నర్వేకర్ తీర్పు చెబుతూ శివసేనను సిఎం షిండేకు అప్పగించారు. అక్కడితో సమస్యకు పరిష్కారం లభించినట్లు కనిపించినా, అసలు సమస్య అక్కడే మొదలయినట్లు కూడా కనిపిస్తుంది. కొద్ది నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో షిండేకు అనుకూలంగా ఈ నిర్ణయం వెలువడడం వల్ల బిజెపికి ఎక్కువ లాభం చేకూరుతుందని చెప్పవచ్చు. షిండే నేతృ త్వంలోని శివసేన వర్గానికే పార్టీ ఎమ్మెల్యేలలో అత్యధికుల మద్దతు ఉన్నదనీ, అందువల్ల అదే నిజమైన శివసేన పార్టీ అనీ స్పీకర్ తేల్చారు. అయితే దీనిని తాము ఆమోదించబోమనీ, స్పీకర్ ఎటువంటి నిర్ణయం ప్రకటించినా, అసలు శివసేన పార్టీ తమదేననీ ఉద్ధవ్ అంటున్నారు. ఇది ముందు ముందు మరో 'న్యాయసమస్య'గా పరిణమించవచ్చు. 2019లో ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రిగా మహావికాస్ అఘాడీ (ఎంవిఎ) ప్రభుత్వం ఏర్పాటైంది. అప్పటికి శివసేనలో ఉన్న ఎమ్మెల్యేలు 55 మంది మాత్రమే. తర్వాత 2022 జూన్ 21న అసెంబ్లీలో సభా నాయకుడుగా ఉన్న ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలో 34 మంది ఎమ్మెల్యేలు తిరగబడడంతో పార్టీ నిలువునా చీలింది. తర్వాత షిండే నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటైంది. ఇదొక విచిత్రమైన పరిణామం. బిజెపి తాను అధికారంలోకి రావడానికే శివసేనలో చీలిక తెచ్చిందనీ, అందువల్లనే షిండే గ్రూపు బయటకు రాగానే వారికి మద్దతు ప్రకటించి శివసేన-బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందనే విమర్శలు అప్పట్లో వినిపించాయి. అప్పటి నుంచి ఉద్ధవ్ న్యాయ పోరాటం సాగిస్తూనే ఉన్నారు. ఒకవేళ షిండే గ్రూపులోని 34 మందిపై అనర్హతవేటు పడితే, ప్రభుత్వం కూలిపోకుండా ఉండేందుకు ఎన్‌సిపిలోని అజిత్ పవార్ గ్రూపును కూడా ప్రభుత్వంలో చేర్చుకొని ఆయనకు కీలకమైన డిప్యూటీ సిఎం పదవిని కూడా ఇచ్చింది. షిండే గ్రూపు ప్రభుత్వం నుండి వైదొలగవలసి వస్తే, ప్రభుత్వం పడిపోకుండా



ఏక్‌నాథ్ షిండే

అజిత్‌పవార్ గ్రూపు ఆదుకొంటుందని బిజెపి భావించి ఉండవచ్చు. షిండే శివసేనకు 34 మంది ఎమ్మెల్యేలుండగా, అజిత్‌పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి 44 మంది ఎమ్మెల్యేలున్నారు. ఎన్సీపి చీఫ్ అయిన శరద్‌పవార్ వైపు మిగిలింది 9 మంది ఎమ్మెల్యేలు మాత్రమే. అటు ఉద్ధవ్‌కు మిగిలింది 10మంది ఎమ్మెల్యేలు. ఇలా నంబర్ గేమ్‌లో షిండే గ్రూపు, అజిత్ గ్రూపుతో కలిసి బిజెపి ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఈ పరిస్థితిలో అసలు శివసేన షిండేదే అని స్పీకర్ చెప్పడంతో అజిత్ గ్రూపు అదే ప్రాధాన్యంతో ఉంటుందా, లేక సమీకరణాలు మారుతాయా అనే సందేహం కూడా కలుగుతుంది. 16 మంది శివసేన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హతవేటు వేసి ఉంటే బలాబలాలు తారుమారయ్యేవి. కానీ ఆయన అటువంటి చర్య తీసుకొనకపోవడంతో షిండే ప్రభుత్వానికి ముప్పు తప్పినట్లయింది. షిండే గ్రూపులోని శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడలేదు గనుక, అజిత్ పవార్ గ్రూపులోని ఎమ్మెల్యేలపై కూడా ఎటువంటి అనర్హత వేటు పడకపోవచ్చు. ఇలా షిండే ప్రభుత్వం ఎటువంటి ముప్పు లేకుండా బయటపడినప్పటికి, లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొనడంలో అనేక సమస్యలు చుట్టుముట్టవచ్చు.షిండే గ్రూపు వైదొలగితే, ఆ స్థానంలోకి తాను వచ్చి ముఖ్యమంత్రి అవ్వాలనే అభిప్రాయంతో ఉన్న అజిత్ పవార్‌కు ఈ తాజా పరిణామం మింగుడుపడకపోవచ్చు. ఎన్సీపిలో చీలిక తెచ్చి బిజెపితో ఆయన అందుకే చేతులు కలిపారని కూడా అప్పట్లో అందరు అనుకొన్నారు. ఇప్పట్లో అటువంటి మార్పులు ఇక రావని తేలడంతో ఆయన భవిష్యత్ వ్యూహం ఎలా ఉంటుందనే విషయంలో కూడా రకరకాల అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అజిత్‌వర్గం, షిండే వర్గం ఒకే రకమైన ప్రయోజనాలతో ప్రభుత్వంలో కొనసాగడం కూడా కష్టమే. షిండే గ్రూపు కంటె అజిత్ గ్రూపునకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నారు గనుక తనకు మరింత ప్రాధాన్యం కల్పించాలని అంటే ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అజిత్ కోరే అవకాశం లేకపోలేదు. ఇది షిండేకు ఉండే నిరంతర సమస్య. ఉద్ధవ్ మళ్లీ సుప్రీంను ఆశ్రయిస్తే అప్పుడు ఎటువంటి తీర్పు వస్తుందో అన్నది షిండేకు మరో సమస్య. రెండు మూడు నెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికలు షిండే, అజిత్ వర్గాలకు పెద్ద పరీక్షగా మారుతాయి. ఆ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించిన వర్గానికి తర్వాత ప్రాధాన్యం పెరగవచ్చు. నంబర్ గేమ్‌లోనైతే షిండే నెగ్గారు కానీ, తర్వాత జరిగే ఎన్నికల గేమ్‌లో ఏం జరుగుతుందో చూడాలి. ఆ గేమ్‌లో ఫలితాలు మారితే ప్రభుత్వంలో పదవులు కూడా మారుతాయనే చెప్పాలి. ఏదిఏమైనా షిండేకు లభించిన ఈ ఊరటను ఆయన ఎంతకాలం కొనసాగించగలుగుతారో చూడాలి. లోక్‌సభ ఎన్నికల తర్వాత మరికొన్ని పరిణామాలు జరగవచ్చనే పరిశీలకులు భావిస్తున్నారు. ●

---

దేశం

తైవాన్

# తైవాన్‌పైనే ప్రపంచ దేశాల ఫోకస్

గన్ని మోహన్

తూర్పు ఆసియా ప్రాంతంలో స్వతంత్ర దేశంగా కొనసాగుతున్న తైవాన్ ఎన్నికలు ఇప్పుడు ప్రపంచదేశాలన్నింటికీ ఉత్కంఠ భరితంగా మారాయి. ఇందుకు కారణాలు అనేకం అయినా ఆదేశం వెనక్కి తగ్గడంలేదు. ప్రస్తుత అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్ వెన్ రెండు పర్యాయాలు పూర్తిచేసుకోవడంతో మళ్లీ పోటీచేసే అవకాశం లేదు. పైగా ఆమె అనుసరించిన విదేశాంగ విధానంతో చైనా ఆధిపత్యం పెరిగిందని, చైనాతో దూకుడుగా వ్యవహరించడంవల్లనే ఇప్పుడు తైవాన్ భూభాగం మాదేనంటూ బీజింగ్ పాలకులు దుందుడుకుతనంతో ఉన్నారన్న విమర్శలు ఆమె ఎదుర్కొన్నారు. అదే అధికార పార్టీనుంచి ఇప్పుడు గత ఉపాధ్యక్షుడు విలియమ్ లాయ్‌చింగ్‌తే అధ్యక్షబరిలో నిలుచున్నారు. శనివారం జరిగిన పోలింగ్‌లో సుమారు రెండుకోట్ల మందివరకూ ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు సిద్ధం అయ్యారు. దేశవ్యాప్తంగా 18వేల పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేసిన ఈ ద్వీపంలో అధికార మార్పిడి జరిగేందుకు చైనా ఇప్పుడు సుతరాము అంగీకరించడంలేదు. ఎందుకంటే 180 కిలోమీటర్లమేర విస్తరించి ఉన్న తైవాన్ జలసంధి ప్రపంచదేశాల వాణిజ్య జలరవాణాకు కీలకం. దక్షిణ హిందూ సముద్రం మాదేనని చెపుతూ వస్తున్న చైనా ఈ జలసంధి అదే ప్రాంతంలోకి వస్తుండటంతో ఎప్పటికైనా సైనిక చర్యతో అయినా సరే తైవాన్‌ను తమ దేశంలోకి విలీనం చేసుకుంటామని చెపుతూ వస్తోంది. యుద్ధ విమానాలు చక్కర్లు కొట్టాయి. సముద్రజలాల్లో యుద్ధనౌకలను మోహరింపచేసింది. తైవాన్‌ను నయాన్నోభయాన్నో దారికి తెచ్చుకోవాలని శతవిధాలా ప్రయత్నించింది.అయినా కూడా ప్రస్తుత అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్‌వెన్ ఎంతమాత్రం తగ్గలేదు. ఎన్నికలకు పిలుపునిచ్చింది. ఎన్నికలు జరిగినా ఉపేక్షించబోమని, తమ భూభాగంలో ఎప్పటికైనా తైవాన్ కలిసిపోతుందంటూ చైనా పాలకులు మరింతగా భయపెడుతున్నారు. ఇప్పుడు ఈ ద్వీపదేశానికి కావాల్సింది ప్రజాస్వామ్యం, స్వయం ప్రతిపత్తితోపాటు అంతర్జాతీయ అగ్రరాజ్యాలతో దౌత్యబంధం పెంచుకోవడం. అంతేకాకుండా చైనాను కట్టడిచేసేందుకు తైవాన్‌కు కలిసొచ్చే దేశాలతో మరింత సంబంధాలు పెంచుకోవడం అన్నదిశగా ఆలోచిస్తోంది. అధికారంలో ఉన్న డెమొక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ అభ్యర్థి విలియమ్ లాయ్‌చింగ్‌తే ఇందుకు అన్నివిధాలా అర్హుడని ఆదేశ ఓటర్లు విశ్వసిస్తున్నట్లుగానే కనిపిస్తోంది. ఎక్కువ మంది అయితే ఆయనవైపే మొగ్గుచూపిస్తున్నట్లు తెలుస్తోంది. తైవాన్ ఎప్పటికీ సార్వభౌత్వం కలిగిన దేశమేనని, అదే నిజమని చెపుతున్న లాయ్‌కే ఈసారి ఎన్నికల్లో నప్రాధాన్యం లభిస్తుందని చెపుతున్నారు. అయితే ఆదేశ సార్వభౌమత్వాన్ని కేవలం 12 దేశాలు మాత్రమే గుర్తించాయి. అయితే ఫ్రాన్స్, అమెరికా, బ్రిటన్ వంటి అగ్రరాజ్యాలు మాత్రం తైవాన్‌పై చైనా జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఎందుకంటే తైవాన్ జలసంధి మీదుగానే జలరవాణా



లాయ్‌చింగ్‌తే

జరుగుతుంది. ఆదేశాల నౌకలన్నింటిపైనా చైనా పెత్తనాన్ని ఎంతమాత్రం సహించవు అందుకే ఇప్పుడు తైవాన్‌లో లాయ్‌చింగ్‌తేకు ఎక్కువ ప్రాధాన్యత కనిపిస్తోంది.పైగా ఇప్పుడు తైవాన్‌లో ఉన్న ఏకైక సెమికండక్టర్ కంపెనీనుంచి వచ్చే చిప్‌లే ప్రపంచ దేశాలకు అత్యంత కీలకంగా మారుతున్నాయి. ఎంతో పోరాటం చేసిన తైవాన్‌కు ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించుకున్నామని, ఈ వ్యవస్థను ఎవ్వరూ చీల్చలేరని చెపుతున్న లాయ్‌చింగ్‌తేకు ఎన్నికల్లో జనాదరణ కూడా పెరుగుతోంది. ప్రతిపక్షంలో ఉన్న హైయూయీ చైనాతో అంటకాగడానికే ప్రాధాన్యత నిస్తున్నారు. చైనాతో సంబంధాలు మరింత పెంచుకుంటేనే తైవాన్‌కు భవిష్యత్తు అంటూ చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో జరుగుతున్న ఎన్నికల్లో అత్యధికులు ప్రస్తుత ఉపాధ్యక్షుడికే పట్టం కడతారని పోలింగ్ సరళి చెపుతోంది. వాస్తవానికి తైవాన్ పసిఫిక్ మహాసముద్రం, దక్షిణచైనా సముద్రాలను కలుపుతూ గేట్‌వేగా ఉంటున్నది. ఆర్థికవ్యవస్థలకు అత్యంత కీలకమైన సెమికండక్టర్ మైక్రోచిప్స్ ఈదేశంనుంచే ఎగుమతులు అవుతుంటాయి. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు ఒకవిధంగా తైవాన్ స్వయంప్రతిపత్తి, సార్వభౌమత్వానికి గుర్తింపుఅని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. మొత్తం 113సీట్లు ఉన్న పార్లమెంటుకు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఇతర సభ్యులను ఎన్నుకుంటారు.అలాగే ఇతర స్థానిక సంస్థలకు సైతం ఒకేసారి ఎన్నికలు పూర్తవుతాయి. ఎన్నికలు పూర్తిఅయితే తమకు దౌత్యపరంగా కొంత వెసులుబాటు పెరుగుతుందని భావిస్తున్న తైవానీయులు ఎన్నికల్లో భారీ సంఖ్యలో ఓటు వేసేందుకు రావడం చూస్తే తైవాన్ ప్రజాస్వామ్య వ్యవస్థకే వారంతా కట్టుబడి ఉన్నట్లు స్పష్టం అవుతోంది. బరిలో ప్రస్తుత అధ్యక్షుడు లాయ్‌చింగ్‌తే తోపాటు అమెరికాకు రాయబారిగా వ్యవహరించిన హిసియావో భికిమ్‌తోపాటు ప్రధాన ప్రతిపక్షం కెఎంటినుంచి కుమోమింటాంగ్ పోటీలో ఉన్నారు.వీరితోపాటే బిలియనీర్ టెర్రిగౌ అంటే స్మార్ట్‌ఫోన్ల తయారీసంస్థ ఫాక్స్‌కాన్ అధినేత టెర్రిగౌవ్ కూడా తైవాన్ ఎన్నికల బరిలో ఉన్నారు. అయితే ఆయన గత నవంబరులోనే ప్రజల మద్దతు తక్కువగా ఉన్నట్లు సర్వేల్లో తేలడంతో పోటీ నుంచి వైదొలిగారు.వచ్చే మే నెల నాటికి తైవాన్‌కు కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఈతరుణంలో అత్యధిక తైవాన్ దేశస్తులుమాత్రం విలియమ్ లాయ్‌చింగ్‌తేకు మొగ్గుచూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు జరిగే తైవాన్ ఇప్పుడు ఆదేశానికి ఉన్న జలసంధి కారణంగా ప్రపంచంలోని అగ్రరాజ్యాలన్నీ కూడా ఉత్కంఠతో పరిశీలనచేస్తున్నట్లు తెలుస్తోంది.లాయ్‌చింగ్‌తే ఎన్నికైన పక్షంలో చైనా ఆధిపత్యానికి కొంతవరకూ తెర పడుతుందన్న నమ్మకం కూడా ఆదేశ ప్రజల్లో వ్యక్తం అవుతోంది. అదే జరిగితే అగ్రరాజ్యాల మద్దతుతో తైవాన్ కొత్తఅధ్యక్షుడు చైనాను సాధ్యమైనంతగా దూరం పెట్టవచ్చని పరిశీలకుల అంచనాలు, విశ్లేషణల్లో వాస్తవం లేకపోలేదు. ●

---

# బంగ్లాలో సమ్మిళిత అభివృద్ధికి అవామీలీగ్ కృషి



పతకమూరు దామోదర్ ప్రసాద్

బంగ్లాదేశ్ పార్లమెంట్ జాతీయ సంసద్ 300 స్థానాలకు జనవరి 7న జరిగిన ఎన్నికల్లో అనుకున్నట్లుగానే అధికార అవామీలీగ్, ఇతర మిత్రపక్షాలు అఖండ విజయం సాధించాయి.అవామీలీగ్ స్వయంగా 222 స్థానాలలో గెలుపొందగా జాతీయపార్టీ వంటి మిత్రపక్షాలు, స్వతంత్రులు 62 స్థానాలు చేజిక్కించుకున్నారు. శ్రీమతి ఖలీదా జియా నేతృత్వంలో ప్రధాన ప్రతిపక్షం బంగ్లానేషనలిస్టు బిఎన్‌పి ఇస్లామిక్ మతవాద జమాత్ పార్టీలు స్వేచ్ఛగా,న్యాయంగా జరగడం లేదని ఎన్నికలను బహిష్కరించాయి. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా,తటస్థ ఆపద్ధర్మ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎన్నికలు జరపాలని బిన్‌పి చేసిన డిమాండ్‌ను హసీనా తిరస్కరించారు. గోపాల్ గంజ్ 3స్థానం నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన షేక్‌హసీనా వరుసగా 4వ సారి మొత్తంమీద 5వసారి బంగ్లాదేశ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఈ ఎన్నికలు బూటకమని బిఎన్‌పి ఆరోపించగా,ప్రధాని ప్రతిపక్షం పాల్గొనని పార్లమెంట్ ఎన్నికలకు మాన్యత లేదని అమెరికా తదితర పాశ్చత్యదేశాలు అభివర్ణించాయి. ఎన్నికల బహిష్కరణ పిలుపు ప్రభావం కొంత పని చేసినట్లుంది.దాదాపు 12 కోట్ల ఓటర్లలో 42 శాతంమంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవడం అందుకు నిదర్శనం, అయితే ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో హైదరాబాద్ మహానగరంలో కేవలం 39శాతం ఓటింగ్ జరగడాన్ని బట్టి చూస్తే ఆసక్తి, ఉత్సాహం లేని ఎన్నికల్లో ప్రజలు పాల్గొనడం తక్కువేనని స్పష్టమవుతున్నది.బంగ్లాదేశ్‌లో కూడా అవామీలీగ్ అధికార అభ్యర్థులపై పార్టీ తిరుగుబాటుదార్లు, ఇతరులు స్వతంత్రులుగా బరిలో నిలిచారు.బంగ్లానేషనలిస్ట్ పార్టీ 2014 సందర్భంగా కూడాఇవే ఆరోపణలుచేసి ఎన్నికలుబహిష్కరించింది. అయితే 2018ఎన్నికలలో పాల్గొన్నా కేవలం 7స్థానాలే గెలిచింది.వచ్చేఐదేళ్లలో బంగ్లాదేశ్‌ను అన్నిరంగాలలో అభివృద్ధి చేసి ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని హసీనా అన్నారు. ఎన్నికలలో పాల్గొనాలో వద్దో నిర్ణయించుకునేహక్కు ప్రతిపార్టీకి ఉంటుందని, ఒకపార్టీ ఎన్నికలలో పోటీ చేయనంత మాత్రన బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం లేదనడం సరికాదని హసీనా అన్నారు. గత 15ఏళ్ల అధికారంలో వున్న షేక్‌హసీనా అవామీ లీగ్ ఈసారి కూడా ఘనవిజయం సాధించడంతో ప్రస్తుత బంగ్లాపార్లమెంటరీ వ్యవస్థలో తిరుగులేని నాయకురాలిగా నిలిచారు.భారత సైన్యం దన్నుతో బంగ్లా ముక్తివాహిని జరిపిన పోరాటంలో విజయం సాధించి దేశనాయకత్వ బాధ్యతలను చేపట్టిన వంగబంధుషేక్ ముజీ బుర్రహ్మాన్‌ను,ఆయన భార్య, ముగ్గురు కుమారులను 1975లో అప్పటి సున్యాధికారులు దారుణంగా హతమార్చిన విషయం తెలిసిందే.అప్పుడు విదేశాలలో చదువుకుంటున్న షేక్‌హసీనా, ఆమె చెల్లెలు ప్రాణాలతో మిగిరాలు. ఆ తర్వాత 1996లో షేక్‌హసీనా తొలిసారి బంగ్లా ప్రధాని అయ్యారు.తర్వాత ఖలీదా జియా నాయకత్వంలో అధికారానికి వచ్చిన బంగ్లా నేషలిస్టు పార్టీ జమాత్ ఇస్లామ్ తదితర జిహాదీ శక్తుల ఒత్తిడికి లొంగి ఇస్లామిక్ రాజ్యాంగంగా మార్చిహిందువులకు హక్కులులేకుండా చేసిన మతవాద, భారతవ్యతిరేక, అమెరికా అనుకూల విధానాలను అనుసరించి ఉపఖండంలో అశాంతికి అజ్యం పోశారు. 2018 పార్లమెంట్ ఎన్నికలలో 80శాతం ఓట్లుపోలవ్వగా ఈసారి 42శాతంమంది మాత్ర మే ఓటింగ్‌లో పాల్గొన్నట్లు బంగ్లాదేశ్ ప్రధాన ఎన్నికల కమిషనర్ కాజీ హబీబుల్ అవల్ తెలియజేశారు. గెలిచిన వారిలో 62మంది అవామీ లీగ్ తిరుగుబాటుదారులు,అనుకూల స్వతంత్రులున్నందున, అర్థవంతమైన ప్రతిపక్షం ఉండకపోవచ్చని పరిశీలకులు అభిప్రాయడ్డారు. స్వేచ్ఛగా,న్యాయంగా ఎన్నికలు జరిగాయని ప్రపంచానికి చాటడానికి వారిని పోటీకి అవామీలీగ్ ప్రోత్సహించింది. బంగ్లా నేషనలిస్టు పార్టీ చేసిన ఆరోపణలను ఆ పార్టీ ఖండించింది. మాన్యతలేని ఈ బూటకపు ఎన్నికలను రద్దుచేసి, తటస్థ ప్రభుత్వ ఆధ్వర్యంలో మళ్లీ ఎన్నికలు జరపాలని బిఎపి డిమాండ్ చేయడం గమనార్హం. భారత్‌లో



కూడా శ్రీనరేంద్ర మోడీ నాయకత్వంలోని కమలం పార్టీ వచ్చే ఏప్రిల్, మేలో జరిగే లోక్‌సభ ఎన్నికలలో గెలిచి 3వసారి అధికారంలోకి రావడానికి బహుముఖ వ్యూహాలు అనుసరిస్తూ ప్రాంతీయ పార్టీలను కట్టడిచేస్తూ తమకు అనుకూలంగా మార్చికోవడానికి శతవిధాలా యత్నిస్తున్నది. ప్రతిపక్ష ఇండియకూటమి బలపడకుండా చేయవలసినదంతా చేస్తోంది. భారతీయసంస్కృతి సాంప్రదాయాల వైభవాన్ని, ప్రతిష్టను నిలిపి,అయోధ్యలో దివ్యమైన, భవ్యమైన రామమందిర నిర్మాణాన్ని పూర్తిచేసి, మర్యాదా పురుషోత్తముడు శ్రీరామచంద్రుని ఆదర్శాలను నిలిపి భారతదేశ కీర్తి ప్రతిష్టలుపెంచిన శ్రీ నరేంద్రమోడీ 3వ దఫాప్రధాని కావడం ఖాయమని కాషాయ పార్టీ శ్రేణులు ధీమావ్యక్తం చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో కూడా ఇలాగే వ్యక్తి పూజా పరాకాష్టకు చేరి సేక్ హసీనాను బంగ్లా మాతగా అభివర్ణిస్తున్నారు. గతంలో దేశంలో అత్యసవర పరిస్థితులు అమలులో ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీడికె బారువా నాటి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఇందిరే ఇండియా, ఇండియా ఏ ఇందిర అనికీర్తించిన విషయం తెలిసినదే. బంగ్లాదేశ్‌కు 5వసారి ప్రధాని అవుతున్న హసీనా భారత్‌కు గొప్ప స్నేహితురాలు.వారి కుటుంబమంతా దారుణహత్యలకు గురైనపుడు హసీనా తదితరులకు భారత్ ఆశ్రయిమిచ్చింది.1971లో బంగ్లావిముక్తి కోసం పోరాడినప్పుడు,1975లో షేక్ ముజీబర్ రహ్మాన్ కుటుంబ సభ్యులు దారుణహత్యకు గురైనప్పుడు భారత్ చేసిన సాయాన్ని మరువలేని హసీనా తరచూ అం టుంటారు. అందుకే భారత బంగ్లాదేశ్ మధ్య భూ,సుద్ర సరిహద్దుల వివాదం ఉభయ తారకంగా పరిష్కారమయ్యాయి. పలు నగరాలకు రైళ్లనౌకల ప్రయాణ, సరుకుల రవాణా పెరిగి వాణిజ్యం ఊపందుకుంది.5వ సారి ప్రధాని అవుతున్న షేక్ మసీనాకు భారత ప్రధాని ఫోన్‌చేసి అభినందించారు లేఖ కూడా రాశారు. ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేసిన బంగ్లా ప్రజలను కూడా అభినందించారు. భారత బంగ్లాదేశ్ మధ్యప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి భారత్ కట్టుబడిఉందని, బంగ్లా అభివృద్ధికి అన్నివిధాలా తోడ్పతామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ ప్రజాస్వామ్యప్రస్థానం అంతసజావుగా సాఫీగా జరగలేదు.1971లో పాక్ సైనిక, పశ్చిమ పాక్ నాయకులను ఎదిరించిపోరాడి ప్రజలు స్వతంత్ర బంగ్లాదేశ్‌ను సాధించారు. పశ్చిమపాక్ ఆహార అలవాట్లు,సంస్కృతీ సంప్రదాయాలకు, బంగ్లా సంస్కృతి సంప్రదాయాలకు పొంతన కుదరక అణచివేతకుగురైన బంగ్లాప్రజలు పోరుబాట ద్వారా స్వాంతంత్ర్యం సాధించుకుని వెనుకబడినస్థాయి నుంచి వర్ధమాన దేశంగా ఎదగడానికి ప్రయత్నిస్తున్నది. బంగ్లాదేశ్‌లో 91శాతం జనాభా ముస్లింలే.హిందు జనాభా 1941లో 28శాతం. స్వతంత్ర దేశంగా ఏర్పడిననాడు హిం దువుల జనాభా 13.5శాతం.ప్రస్తుతం హిందువుల జనాభా 8 శాతం. హిందువులకు సమాన హక్కులు ఇవ్వరాదని జిహాదీల డిమాండ్. బీఎన్‌పి వారికి వత్తాసు పలుకుతూ భారత వ్యతిరేక వైఖరి అనుసరిస్తోంది. ఉపఖండంలో కీలక స్థానంలో ఉన్నందున చైనా,అమెరికా బంగ్లాదేశ్‌పై ప్రభావం చూపి ప్రాబల్యం పలుకుతూ భారత వ్యతిరేకత వైఖరి అనుసరిస్తోంది. ఉపఖండంలో కీలకస్థానంలో ఉన్నందున చైనా, అమెరికా బంగ్లాదేశ్‌పై ప్రభావం చూపి ప్రాబల్య విస్తరణకు ప్రయత్నిస్తున్నాయి. చైనా బంగ్లాదేశ్‌లో ఎన్నోమౌలిక సదుపాయల ప్రాజెక్టులలో భాగస్వామిగాఉంది. భారత రష్యాలు కూడా బంగ్లాలో అణువిద్యుత్ కేంద్రం నిర్మాణానికి తోడ్పడుతున్నాయి.అందరి సహకారంతో ఆర్థికాభివృద్ధి సాధించాలని హసీనా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. హిందువులకు కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పిస్తూ సమ్మిళిత అభివృద్ధి అవామీలీగ్ ప్రభుత్వం కృషి చేస్తున్నది. బంగ్లావిముక్తి వ్యతిరేకశక్తులను హసీనా కఠినంగా అణచివేస్తుండటంతో, బీఎన్‌పి,జమాత్ పార్టీల కిందిస్థాయి కార్యకర్తలు అధికాధికంగా అధికారపార్టీలో చేరుతున్నారు. వీరి మతవాద దృక్పథం అవామీ లీగ్‌లౌకిక వాదాన్ని నీరుగారుస్తున్నది.సాహిత్యంలో నోబెల్ బహుమతి గ్రహీత,ప్రముఖ వంగకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రముఖ నవలా రచయిత శరత్ చంద్ర చటర్జీల రచనలలో దుర్గామాత ప్రస్తావనలున్నాయని మతవాదులు వాటిని పాఠ్యపుస్తకాల నుండి తొలగింపజేయడం విచారకరం.అవామీలీగ్ హసీనా తర్వాతితరం క్రమంగా చైనా వైపు మొగ్గినా ఆశ్చర్యంలేదంటున్నారు. 17 కోట్లకు పైగా జనాభా గల బంగ్లాదేశ్ శాంతి సుస్థిరలతో పురోభివృద్ధిచేం దాలని భారత్ పొరుగు మిత్రదేశంగా బలంగా కోరుకుంటున్నది. ●

# అది 'వర్చువల్' కూటమి

## అందుకే సమావేశాలు కూడా వర్చువల్: బిజెపి అధ్యక్షుడు నడ్డా ఎద్దేవా



**న్యూఢిల్లీ, జనవరి 13:** ప్రతిపక్ష కూటమి ఇండియాపై బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా శనివారం ధ్వజమెత్తానతరు. అదో వర్చువల్ కూటమి మాత్రమేనని ఎద్దేవాచేసారు. ఈ కూటమి వారి కుటుంబాలను, ఆస్తులను పెంచుకోవడం, కాపాడుకోవడమే అజెండాగా పనిచేస్తోందని అన్నారు. అభివృద్ధి భారత్‌కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషిచేస్తున్నారని, యువత రైతులు మహిళా సాధికారతకోసం తపిస్తున్నారన్నారు. పేదరికాన్ని నిర్మూలిస్తున్నారని పేర్కొన్నారు. కానీ ప్రతిపక్షం మాత్రం దేశం కోసం తపించే మోడీని తొలగించాలని చూస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష కూటమి పార్టీలు వర్చువల్‌గా సమావేశం అవుతాయని, ఒక వర్చువల్ కూటమి వర్చువల్ సమావేశాలు మాత్రమే నిర్వహించుకోగలదని ఎద్దేవా చేసారు. కరుణానిధి, ప్రకాశ్‌సింగ్ బాదల్ వంటి వారు ఎప్పుడూ తమ పిల్లల రాజకీయ భవిష్యత్తు గురించి ఆందోళన చెందేవారని, ఇపుడు మమతా బెనర్జీ, శరద్‌పవార్, ఫరూక్ అబ్దుల్లా, ఎంకె స్టాలిన్‌ల పరిస్థితీ అదే అన్నారు. అఖిలేష్ బాధ అంతా తన భార్య డింపుల్‌యాదవ్ రాజకీయ భవిష్యత్తుపైనే అని అన్నారు. వీరంతా అవినీతి అక్రమాలకు పాల్పడి సిబిఐ, ఈడీ కేసులు ఎదుర్కొంటున్నారని, కానీ దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తు న్నారని తిరిగి తమపైనే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు బెయిల్‌పై బయట ఉన్నారని గుర్తుచేసారు. సబ్‌కాసాథ్, సబ్‌కా వికాస్ అంటూ మోడీ మాత్రం రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పారని గత ప్రభుత్వాలు మతం, కులం పేరుతో విభజించి పాలించాయని మోడీ మాత్రం సాంప్ర దాయ విధానాన్ని మార్చారని అన్నారు.

పేదలు యువత, రైతులు మహిళలను నాలుగు పెద్దకులా లుగా ప్రధాని గుర్తించారని పేర్కొన్నారు. ఒబిసిల కోసం మోడీ ఎంతోకృషిచేసారని, ప్రతిపక్షాలకు కాషాయభయం పట్టుకుందన్నారు. ప్రజలంతా మంచి,చెడులు గుర్తించి మెలగాలని పిలుపునిచ్చారు. ఐఐటిలు,ఐఐఎంలు, ఎయిమ్స్, ఇతర సంస్థల సంఖ్య పెరగడాన్ని నడ్డా ఉదహరిస్తూ యువతకు అవకాశాలకు సంబంధించినంతవరకూ మోడీ ప్రభుత్వంలో దేశం పరివర్తన చెందిందన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవమైన 25నాటికి తమ సభ్యులను ఉద్దేశించి మోడీప్రసంగించే నాటికి కోటిమంది కొత్త ఓటర్లను నమోదుచేయాలని లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు.



## చైనా బొగ్గుగనిలో పేలుడు

### 10 మంది మృతి, ఆరుగురు గల్లంతు

**బీజింగ్,జనవరి 13:** చైనాలోని హెన్స్ ప్రావిన్సులోని ఓ అండర్ గ్రౌండ్ బొగ్గు గనిలో భారీపేలుడు సంభవించింది. బొగ్గు గనిలో సహజంగా ఉత్పత్తయిన గ్యాస్ కారణంగా ఈ పేలుడు జరిగింది. పేలుడు ధాటికి 10మంది కార్మికులు మరణించగా మరో ఆరుగురు గల్లంతు అయ్యారు. ఈ విషయాన్ని చైనా అధికారిక మీడియా సిసిటివి వెల్లడించింది. పేలుడు జరిగినప్పుడు బొగ్గుగనిలో 425 మంది కార్మికులు పనిచేస్తున్నారు. పేలుడు తర్వాత బొగ్గుగనిలో అధికారులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. గనుల భద్రతకు సంబంధించి ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ఇటీవలి కాలంలో చైనాలోని బొగ్గుగనుల్లో ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. గనులపై ప్రభుత్వానికి సరైన నియంత్రణ లేకపోవడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### 12 మంది దుర్మరణం

**ఖాట్మండు,జనవరి 13:** నేపాల్‌లోని దంగ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 12మంది దుర్మణంచెందగా, మృతుల్లో ఇద్దరు భారతీయులు ఉన్నారు. ఓ ప్రవేటు బస్సులో నేపాల్ గంజ్‌లోని బంకే నుంచి ఖాట్మండ్‌కు ప్రయాణికులతో బయల్దేరింది. రాప్తినది మీదుగా వెళ్తున్న సమయంలో బస్సు అదుపు తప్పినదిలో పడిపోయింది.ఈ ప్రమాదంలో 12 మంది మృతిచెందినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇందులో ఇద్దరు భారతీయులని, ఎనిమిది మందిని గుర్తించినట్లు,మరో నలుగురి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ ప్రమాదంలో మరో 22 మందికి స్వల్పగాయాలతో బయట పడ్డారని పోలీసులు తెలిపారు.క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి సమన్లు

### 18న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) శనివారం నాడు మరోసారి సమన్లు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి కేజ్రీవాల్‌ను విచారించేందుకు ఇడి సిద్ధమవడం తెలిసిందే. ఇందుకుగానూ ఆయనకు ఇప్పటికే మూడుసార్లు ఇడి అధికారులు సమన్లు జారీ చేయడం విదితమే. ఇడి అధికారులు తనను అకారణంగా వేధిస్తున్నారని, తనకు సమన్లు జారీచేసే అధికారం ఇడికి లేదని, వీటిని కొట్టివేయాలని ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఇడి అధికారులు కేజ్రీవాల్‌కు మరో సారి సమన్లు జారీచేసి ఈ నెల 18వ తేదీన విచారణకు తప్పకుండా హాజరు కావాలని కోరారు.



## ప్రముఖ సంగీత విద్వాంసురాలు ప్రభా ఆత్రే కన్నుమూత

### పద్మవిభూషణ్ అందుకొన్న మేటి గాయని

**ముంబయి, జనవరి 13:** శాస్త్రీయ సంగీత విభాగంలోమూడుసార్లు పద్మ అవార్డులు అందుకున్న ప్రముఖ శాస్త్రీయసంగీత గాయకురాలు ప్రభా ఆత్రే కన్నుమూసారు. 92వ ఏట ఆమె శనివారం ఉదయం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు రావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ముంబయిలో ఆమె వాస్తవానికి ఒక కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. ఈలోపే శ్వాస ఇబ్బందులు తలెత్తడంతో ఆమెను దీనానాద్ మంగేష్కర్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే ఆసుపత్రికి చేరుతున్న సమయంలోనే ఆమె కన్నుమూసినట్లు వైద్యులు తేల్చారు. భారతీయశాస్త్రీయ సంగీతం ఒక మేలిమి వజ్రంకోల్పోయిందని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చెప్పారు. ఆమె కుటుంబానికి జరిగిన నష్టంనుంచి కోలుకోడానికి ఆభగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ కూడా ఆత్రే మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఇతర సీనియర్ నాయకులు ప్రభా ఆత్రే శాస్త్రీయ సంగీతానికి చేసిన సేవలను గుర్తుచేసారు. పూణెలో 1932 సెప్టెంబరు 13వ తేదీ జన్మించిన ప్రభా ఆత్రే తన జన్మదినం రోజుననే కన్నుమూసారు. 2022లో ఆమెకు పద్మవిభూషణ్ అవార్డు లభించింది. మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఆమెకు అటల్ సంస్కృతి అవార్డును అందచేసారు. అంతకుముందు ఆమె 1990లో పద్మశ్రీ అవార్డును కూడా అందుకున్నారు. 2002లో పద్మభూషన్ అవార్డును ఇచ్చి కేంద్రం ఆమెను సత్కరించింది. 2022లో పద్మవిభూషణ్ సత్కారం లభించింది. పిన్నవయసునుంచే శాస్త్రీయ సంగీతం అలవరుచుకున్నారు. మరాఠి థియేటర్ ఆర్ట్స్‌లో కూడా ఆమె వివిధ పాత్రలు పోషించారు. సంగీత్‌నాటక్స్, సంశయ్‌కల్లోల్, మానాప్‌మాన్, సుభద్ర, విద్యాహరణ్ వంటి వాటిలో కూడా ఆమె పాత్రలుపోషించారు. భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని ప్రపంచం నలుమూలల విస్తరించడంలో ఆమె విశేషకృషిచేసారు. ఖ్యాల్, తుమ్రి, దాద్రా, ఘజల్, గీత్; నాట్యసంగీత్ వంటి వాటిలో ఆమె అత్యంతనైపుణ్యం సాధించారు.

## అయోధ్యకు హైటెక్ భద్రత!

**లక్నో, జనవరి 13:** అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపనకు ముందు భారీ భద్రతా ఏర్పాట్ల నేపథ్యంలో అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నారు. దాడులు, చొరబాట్లను అడ్డుకునేందుకు రామజన్మభూమి ప్రాంతం 24 గంటలూ ఫూల్ ప్రూఫ్ భద్రతతో నిమగ్నమవుతోంది. అందుకోసం రూ.90 కోట్ల విలువైన హైటెక్ పరికరాలు, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు.

ఏదైనా దాడి నుంచి రక్షించడానికి రూపొందించబడిన క్రాష్ రేటెడ్ బొల్లార్డ్‌లు, జన్మభూమి మార్గం గుండా వెళుతున్న రహదారిపై ఏదైనా వాహనాన్ని గుర్తించే అండర్ వెహికల్ స్కానర్‌లు ఏర్పాటు చేశారు. దీంతోపాటు రిమోట్ ఆపరేటెడ్ బూమ్ బారియర్స్, ముడుచుకునే మెటాలిక్ గేట్లు కూడా సిద్ధం చేశారు.

సిసిటివి నిఘావ్యవస్థ, యాక్సెస్ కంట్రోల్ సిస్టమ్, క్రాష్‌రేటెడ్ బోలార్డ్స్, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, భద్రతా సిబ్బందికి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, యాంటీ డ్రోన్ సిస్టమ్స్, నైట్‌విజన్ పరికరాలు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ డివైజ్‌లు, డి ఆర్మర్ డిస్‌రప్టర్ సహా అనేక పరికరాలను ఉపయోగిస్తున్నారు.

దీంతోపాటు అయోధ్య ప్రాంతాన్ని ఎల్లోజోన్, రెడ్ జోన్‌లుగా కమాండ్ కంట్రోల్ కేంద్రాలను విభజిస్తూ అన్ని కెమెరాల ఫీడ్ స్టోర్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతోపాటు సెక్యూరిటీ చెక్‌పోస్టుల నుంచి వ్యక్తులు వచ్చే క్రమంలో ప్రసాదం లేదా ఇతర బహుమతి లాంటి వస్తువులను తీసుకెళ్లడం అనుమతించబడదని అధికారులు అన్నారు. వాటిని లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్స్, స్మార్ట్‌వాచ్, హెడ్‌ఫోన్‌లు, బ్లూటూత్ ఇయర్‌బడ్‌లు లేదా వ్యక్తిగత ఆరోగ్య గాడ్జెట్‌లతో సహా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు జనవరి 22న సెక్యూరిటీ గేట్‌ల నుంచి అనుమతించబడవని అధికారులు స్పష్టం చేశారు.

## మాజీ మోడల్ దివ్య హత్య కేసు..

### 11 రోజుల తర్వాత కాలువలో మృతదేహం లభ్యం



**చండీగఢ్, జనవరి 13:** గ్యాంగ్‌స్టర్ నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో నిందితురాలైన మాజీ మోడల్ దివ్యా పాహుజా ఇటీవల హత్యకు గురైన విషయం విదితమే. ఈ నెల 2వ తేదీన గురుగావ్‌లోని హోటల్‌లో ఆమెను కొందరు వ్యక్తులు కాల్చి చంపారు. ఆమె మృతదేహాన్ని అక్కడి నుంచి తరలిస్తున్న దృశ్యాలు సిసి కెమెరాలో రికార్డయ్యాయి. వీటి ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు, హోటల్ యజమాని అభిజీత్ సింగ్‌తో పాటు ఇద్దరు సిబ్బందిని అరెస్టు చేశారు. నాటి నుంచి ఆమె మృతదేహం కోసం పోలీసులు తీవ్రంగా గాలింపు చేపట్టారు. 11 రోజుల తర్వాత హర్యానాలోని ఓ కాలువలో గుర్తించారు. హత్య జరిగిన తర్వాత దివ్య శవాన్ని నిందితులు పంజాబ్‌లోని భక్రా కెనాల్‌లో పడేసినట్లు పోలీసులు వెల్లడించారు. అది హర్యానాకు కొట్టుకొచ్చినట్లు తెలిపారు. తోహానా జిల్లాలోని ఓ కాలువ నుంచి మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తన అభ్యంతరకర ఫోటోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నందువల్లే దివ్యను చంపానని నిందితుడు అభిజీత్ విచారణలో చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఐదుగురు వ్యక్తులు ఆమెను హోటల్‌కు తీసుకెళ్లి తుపాకీతో కాల్పులు జరిపినట్లు గుర్తించారు. హర్యానా గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలీతో దివ్యకు సంబంధాలున్నాయని పోలీసులు వెల్లడించారు. 2016లో ముంబైలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో సందీప్ మరణించాడు. అయితే అది నకిలీ ఎన్‌కౌంటర్ అని, సందీప్‌నకు ప్రత్యర్థి అయిన బిందర్ గుజ్జర్ అనే గ్యాంగ్‌స్టర్, హర్యానా పోలీసులతో కుమ్మక్కై చేయించాడని తేలింది. బిందర్ కుట్రలో భాగంగానే సందీప్‌ను ఆమె అక్కడికి తీసుకొచ్చినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసులో ఆమె ఏడేళ్లపాటు జైల్లో గడిపింది.

## అమెరికాను భయపెడుతున్న శీతాకాల తుఫాను



### 2000 విమానాల రద్దు!

**వాషింగ్టన్, జనవరి 13:** అమెరికాలో శీతాకాల తుఫాను ప్రభావంతో దాదాపు 2,000 విమానాలు నడుస్తుండగా.. మరో 2 వేల విమానాలు రద్దయ్యాయి.అమెరికాను శీతాకాల పెనుతుఫాను భయపెడుతోంది..మిడ్‌వెస్ట్, దక్షిణ ప్రాంతాల్లో దాదాపు 2,400 విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, మరో 2000 సర్వీసులను రద్దు చేసినట్లు అక్కడి ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ పేర్కొంది. దీంతో విమానాశ్రయాల్లో వేలాది మంది ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు.షికాగోలోని ఓ-హారే అంతర్జాతీయ విమానాశ్రయంలో 40శాతం విమానాలు ల్యాండింగ్ టేకాఫ్‌ను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. షికాగో మిడ్‌వే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు 60 శాతం ఇన్ బౌండ్, ఔట్‌బౌండ్ విమాన సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ తుఫాను ప్రభావం డెన్వర్, మిలావ్‌కీ మిచెల్ అంతర్జాతీయ విమానాశ్రయాలపైనా ఉన్నట్లు అక్కడి అధికారులుతెలిపారు.

తుఫాను ప్రభావంతో అమెరికా తూర్పు భాగంలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చలిగాలులు తీవ్రత వల్ల దాదాపు 150 మిలియన్ల మందికి పైగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు అక్కడి ప్రభుత్వ అధికారులు తెలిపారు. గ్రేట్‌లేక్స్ ప్రాంతం (లేక్ సుపీరియర్, లేక్ మిచిగాన్, లేక్ హురాన్, లేక్ ఏరియే, లేక్ ఒంటారియో)లో దాదాపు 2,50, 000 ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని చెప్పారు. తుఫాను కారణంగా కొన్నిప్రాంతాలలో అర అడుగు మేర మంచు పేరుకుపోయింది.



## యెమెన్‌పై కొనసాగుతున్న క్షిపణి దాడులు

### నౌకలు రావొద్దని అమెరికా హెచ్చరిక

**వాషింగ్టన్, జనవరి 13:** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలతో అట్టుడుకుతున్న పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్న హౌతీ రెబల్స్‌పై అమెరికా ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. యెమెన్‌లోని హౌతీల కేంద్రంపై అమెరికా శనివారం మరోసారి క్షిపణులతో దాడులు చేసింది. రాజధాని సనాలో భారీ పేలుడు శబ్దం వినిపించినట్లు కొన్ని కథనాలు వెల్లడించాయి. ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లోని యెమెన్ తీర ప్రాంతాల వైపు రావొద్దని అమెరికా జెండాలతో ఉన్న వాణిజ్య నౌకలను యుఎస్ నేవీ శుక్రవారం రాత్రి హెచ్చరించింది. మరో 72 గంటల పాటు ఆ మార్గంలో వెళ్లొద్దని సూచించింది. ఆ కొద్ది గంటలకే యెమెన్‌లోని హౌతీ కేంద్రంపై క్షిపణి దాడి జరిగింది. ఈ తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ, 'హౌతీలు మరిన్ని భీకర దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని హెచ్చరించారు. దీని బట్టి చూస్తుంటే, ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు ఇప్పుడప్పుడే తగ్గేలా కనిపించట్లేదు. శుక్రవారం తెల్లవారుజామున యెమెన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా, బ్రిటన్ సైన్యాలు ప్రతీకార దాడులు చేపట్టిన విషయంవిదితమే. ఈ సాయుధ ముఠాకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణుల వర్షం కురిపించాయి. రాజధాని సనా సహా 28 ప్రాంతాల్లో 70కిపైగా లక్ష్యాలను ధ్వంసం చేశాయి. ఈ ఉద్రిక్తతలు ఆందోళనకు దారితీశాయి. అమెరికా, యుకె దాడులను వ్యతిరేకిస్తూ సనా ప్రాంతంలో హౌతీ మద్దతుదారులు నిరసన చేపట్టారు.

అయితే ఈ దాడులకు అమెరికా, బ్రిటన్ మూల్యం చెల్లించుకోక తప్పదని హౌతీ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్‌కు సంబంధించిన నౌకలపై దాడులు ఏ మాత్రం ఆగబోవని హౌతీ మంత్రి హుస్సేన్ అల్ ఎజ్జి ప్రకటించారు. ఈక్రమంలోనే శుక్రవారం రాత్రి ఎర్ర సముద్రంలోని ఓ నౌకపై హౌతీ రెబల్స్ క్షిపణి దాడి చేశారు. అది గురితప్పి వాణిజ్య నౌకకు 500 మీటర్ల దూరంలో పడినట్లు తెలుస్తోంది.

## మాండ్య నుంచి లోక్‌సభకు సిద్ధమవుతున్న కుమారస్వామి

### రిసార్టులో పార్టీ నేతలతో రహస్య మంతనాలు



**బెంగళూరు, జనవరి 13:** కేంద్రంలో మరోసారి బిజెపికి అవకాశాలు ఉన్నాయనే సర్వేలతో కుమారస్వామి జాతీయ రాజకీయాల వైపు దృష్టి సారించారు. రాష్ట్రంలో బిజెపితో జెడిఎస్ పొత్తుపెట్టుకున్న తరుణంలో అనూహ్యమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. బిజెపితో పొత్తు విషయమై ఢిల్లీ పెద్దలతో చర్చలు సాగిన నేపథ్యంలోనే కేంద్రంలో మంత్రిని చేస్తామని కుమారస్వామికి భరోసా ఇచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలోని 28 లోక్‌సభ స్థానాల్లో జెడిఎస్ మూడు లేదా నాలుగింటికి మాత్రమే పరిమితమై మిగిలిన అన్ని చోట్ల బిజెపికి మద్దతు ఇవ్వాలని దాదాపు తీర్మానించినట్లు తెలుస్తోంది. వీటిలో హాసన్, మాండ్యకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. మాండ్య లోక్‌సభ స్థానం నుంచి ఉమ్మడి అభ్యర్థిగా కుమారస్వామి రంగంలోకి దిగే అవకాశంపై రెండు రోజులుగా కసరత్తు సాగుతోంది. చిక్కమగళూరు జిల్లాలోని ఓ రిసార్టులో మాండ్య జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల ముఖ్యనేతలతో చర్చలు జరిపారు.మాండ్య నుంచి ప్రస్తుతం సుమలత ఇండిపెండెంట్‌గా ఉన్నారు. ఇటీవలే ఆమె బిజెపికి మద్దతు ప్రకటించారు. వాస్తవానికి రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా సుమలత రంగంలోకి దిగాలనే ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం బబిజెపి, జెడిఎస్ మధ్య పొత్తుతో మాండ్య స్థానం జెడిఎస్ నేతలు నిర్ణయించిన వారికే టికెట్ దక్కుతుంది. అదే జరిగితే సుమలత కాంగ్రెస్‌లో చేరి అభ్యర్థి అవుతారా లేదా గతంలో మాదిరిగా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా అనేది కీలకం కానుంది. ఇటీవల కుమారస్వామి ఓ అడుగు ముందుకేసి సుమలతను కలుస్తానని అందులో తప్పేమిటని చేసిన ప్రకటన మాండ్య పరిధిలో ఏ విధంగా పని చేసిందనే అంశంపైనా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా బిజెపి నేతలకు వదిలేసి జాతీయ రాజకీయాల వైపు వెళ్లడం ద్వారా కేంద్రంలో మంత్రిగా కొనసాగవచ్చునని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి పండుగ తర్వాత కుమరస్వామి ఢిల్లీ వెళ్లి సీట్ల అంశాన్ని కొలిక్కి తీసుకువచ్చిన వెంటనే మాండ్య నుంచి పోటీ చేసే విషయాన్ని ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

## ప్రపంచంలోనే తొలి పోస్టల్ స్టాంప్ వేలానికి




**లండన్, జనవరి 13:** ప్రపంచంలోనే మొదటిదని భావిస్తున్న 180 ఏళ్ల నాటి పోస్టల్ స్టాంప్‌వేలానికి వచ్చింది. ఒక పెన్నీ ముఖ విలువతో కూడిన దీనికి దాదాపు రూ20 కోట్ల దాకా పలకవచ్చని భావిస్తున్నారు. 1850 మే 2 నాటికి తేదీ ఉన్న ఈ నల్లరంగు స్టాంప్‌ను పెన్నీ బ్లాక్ స్టాంప్‌గా పిలుస్తారు. ఇంగ్లండ్‌లో బెడ్లింగ్టన్ పట్టణానికి చెందిన విలియం బ్లెంకిన్ స్లోప్ అనే వ్యక్తికి అక్కడికి 300 మైళ్ల దూరంలో లండన్ నుంచి పంపిన లెటర్‌పై దీన్నిఅంటించారు. ఇలా స్టాంపులంటించడం ద్వారా ముందుగానే చార్జీలను చెల్లించే పద్ధతి ముందుగా ఉండేది కాదు.పోస్టుమెన్‌లకు రుసుము చెల్లించే వారు వాళ్లు గనకు నిరాకరిస్తే పోస్టలు వారికి నష్టమే మిగిలేది.

దీనిని చెక్ పెట్టేందుకు సర్ రోలాండ్ హిల్ పెన్నీ బ్లాక్ పోస్టుల్ స్టాంప్‌ను రూపొందించారు. ప్రఖ్యాత వేలం సంస్థ సౌత్ బీ ఫిబ్రవరిలో దీన్ని వేలం వేయనుంది. ఈ పోస్టల్ వేలానికి రావడం ఎంతో ఎక్సైటింగ్‌గా ఉందని సౌత్‌బీ గ్లోబల్ హెడ్ రిచర్డ్ ఆస్టిన్ అన్నారు.

## మైసూర్‌శ్యాండల్ నకిలీ సబ్బుల తయారీ

### హైదరాబాద్‌లో దాడి, 2 కోట్ల విలువైన సబ్బులు స్వాధీనం

**బెంగళూరు,జనవరి 13,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో పేరుమోసిన మైసూరుశ్యాండిల్ సబ్బులను నకిలీగా తయారుచేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్న కర్మాగారంపై శనివారం ఇక్కడి కెఎస్ డిఎల్ అధికారులు దాడిచేశారు. సుమారు 2కోట్ల రూపాయల విలువైన సబ్బులను ఇతర సామాగ్రిను సీజ్ చేశారు.కర్ణాటక సోప్స్ డిటర్జెంట్స్ లిమిటెడ్ అధికారులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్‌లోని మలక్‌పేటకు చెందిన రాకేష్‌జైన్, మహవీర్ జైన్ అక్కడ సబ్బుల కర్మాగారం తెరిచి నకిలీ మైసూర్ శ్యాండిల్ సబ్బులను తయారుచేసి విక్రయిస్తున్నారు.కెఎస్‌డిఎల్‌కు అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు మలక్‌పేట పోలీసుల సాయంతో ఇవాళ నకిలీ సబ్బుల తయారీ కర్మాగారంపై దాడిచేశారు. అక్కడ అమ్మకానికి సిద్ధంగా ఉన్న 11వేల సబ్బులను స్వాధీనం చేసుకున్నారు. సికిందరాబాద్‌లో రాకేష్‌జైన్ ఆఫీస్ ఉంది. అక్కడకూడా సోదాలు జరిగాయి.పండగల సీజన్ కావటంతో తమకు 25 లక్షల రూపాయల సబ్బులు కావాలని కెఎస్‌డిఎల్ అధికారులు రాకేష్‌జైన్‌ను సంప్రదించారు.

ఈరోజు సబ్బులను సరఫరా చేస్తామని నకిలీ కంపెనీదార్లు చెప్పటంతో సరుకు తీసుకునేందుకు మలక్‌పేట పోలీసులతో కెఎస్‌డిఎల్ అధికారులు వెళ్లారు.నకిలీ సబ్బులకంపెనీ బండారం బయట పడటంతో పోలీసులు నిందితులను అదుపు లోనికి తీసుకున్నారు. వందకు పైగా కార్టన్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు.



మర్రి చెన్నారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తదితరులు

# మర్రి చెన్నారెడ్డి సేవలు చిరస్మరణీయం

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
## మర్రి చెన్నారెడ్డి జయంతి సందర్భంగా
## నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 13, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళ నాడు గవర్నర్‌గా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ కొనియాడారు. శనివారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 105వ జయంతి వేడుకలు మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు మర్రి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని మర్రి చెన్నారెడ్డి రాక్‌గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా తమిళిసై సౌందరరాజన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, మాజీ గవర్నర్ రామ్మోహన్‌రావు, మాజీ స్పీకర్ సురేష్‌రెడ్డి, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీమంత్రి ఎంవి మైసూరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ తెలంగాణ అడ్వకేట్ జెఏసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి హాజరై మర్రి చెన్నారెడ్డి ఘాట్‌వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమిళిసై మాట్లాడుతూ రాజకీయ నాయకులకు, యువతకు మర్రి చెన్నారెడ్డి ఆశయాలు, ఆలోచ నలు మార్గదర్శకం కావాలన్నారు. ఆయన తమిళనాడు గవర్నర్‌గా ఉన్నప్పుడు తాను పీజీ విద్యార్థినిగా ఉన్నానని గుర్తు చేసుకున్నారు. డాక్టర్‌గా రాణించిన చెన్నారెడ్డి తరువాత రాజకీయశక్తిగా ఎదిగారని అన్నారు. మాజీ ముఖ్య మంత్రి నాదెండ్ల భాస్కర రావు మాట్లాడుతూ చెన్నారెడ్డి లలితకళలను ఎంతో ఇష్టపడేవారని, ఈ రాక్‌గార్డెన్‌ను ఒక కళా క్షేత్రంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో చెన్నారెడ్డి మనవలు ఆదిత్యారెడ్డి, పురోవర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్, బిజెపి ముషీరాబాద్ నాయకులు రమేష్‌రాం, కవాడిగూడ అధ్యక్షుడు మహేందర్‌బాబు, వెంకటేష్, గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ హయాంలోనే అయోధ్య గుడికి పునాది

## టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ హయాంలోనే అయోధ్య రామాల యానికి పునాది వేశారని, కోర్టు కేసుల కారణంగా నిర్మించలేదని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. గాంధీభవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ మా డిఎన్ఎలోనే రాముడి సందేశం వుంటుందని ఆయన తెలిపారు.
రఘుపతి రాఘవ రాజారామ్ పతీతపావన సీతారాం అని మహాత్మాగాంధీ చెప్పిన సందేశంపై ఒక్కసారి ఆలోచించాలని ఆయన కోరారు. ఈనెల 22న ప్రతి ఇంటా గాంధీ భజన చేయాలని ఆయన కోరారు. భద్రాచలంలో ప్రతి యేటా సీతారాముల కళ్యాణం జరుగుతోంది. ప్రతి ఒక్కరు రామున్ని ఆదర్శంగా తీసుకోవాలి. తెలంగాణలో కాంగ్రెస్ 16 పార్లమెంటు సీట్లు గెలువబోతున్నది.
అధిష్ఠానం ఆదేశిస్తే నాగర్‌కర్నూల్‌లో పోటీ చేస్తాను. సోనియా కారణంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయారని ఎపి డిప్యూటీ సిఎం ఆరోపణలు చేయగా ఆయన పై బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనదని మల్లు రవి తెలిపారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన అగ్నివీర్ కు వ్యతిరేకంగా గాంధీభవన్‌లో టిపిసిసి ఎక్స్ సర్వీస్‌మెన్ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజర య్యారు.

# సిఎం క్యాంపు కార్యాలయంగా పైగాప్యాలెస్?

## సిఎం రేవంత్‌రెడ్డి విదేశ పర్యటన తర్వాత నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** నగరంలోని అద్భుత కట్టడాల్లో ఒకటైన బేగం పేటలోని పైగాప్యాలెస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారిక క్యాంప్ కార్యాలయంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసిహెచ్ఆర్‌డి) లోనైతే బాగుంటుందని అనుకున్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉన్న మరో భవనం కోసం వెదకాలని సిఎం ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు కొత్తభవనాల వేటలో పడ్డారు. నగరంలోని పలు భవనాలను సందర్శించి చివరకు పైగాప్యాలెస్‌ను ఖరారు చేశారు. సిఎంను కలిసేందుకు అందరికీ అందుబాటులో ఉండడమే గాక ప్రజావాణి తదితర కార్యక్రమాల నిర్వహణతోబాటు సచివాలయానికి సమీపంలో ఉన్నందున పైగాప్యాలెస్‌ను ఖరారు చేశారు. సిఎం రేవంత్ విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నాక క్యాంపు కార్యాలయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. సిఎం అధికారిక కార్యాలయంగా ఈ భవనానికి ఉన్న అనుకూలత, ప్రతికూలతలను తెలుసుకునేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎం దానకిషోర్‌తోపాటు సీనియర్ పోలీస్ అధికారులు ఇటీవల సందర్శించి అన్ని అంశాలను పరిశీలించి సిఎంకు నివేదిక సమర్పించారు. సిఎం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ భవనానికి చారిత్రక నేపథ్యం ఉంది. హైదరాబాద్ ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ వద్ద ప్రధానిగా పనిచేసిన నవాబ్ వికారుల్ ఉమ్రా 1900లో దీనిని నిర్మించారు. ఉమ్రాది పైగా వంశం కావడంతో పైగా ప్యాలెస్‌గా నామకరణం చేశారు. నిజాం కోసం ఈ భవనాన్ని నిర్మించి నప్పటికీ ఉమ్రాకే ఈ భవనాన్ని అప్పగించడం విశేషం. రెండున్నర ఎకరాలలో రెండున్నర అంతస్తుల్లో సువిశాలంగా ఈ భవనాన్ని నిర్మించారు. అత్యాధునిక హంగులతో యూరోపియన్ శైలిలో ప్యాలెస్‌ను తీర్చిదిద్దారు. 22 అడుగుల ఎత్తైన పైకప్పు ఉంది. మొదటి అంతస్తులో 20 గదులు ఉన్నాయి. విశాలమైన గదులు ఉండడం ఈ ప్యాలెస్ ప్రత్యేకత.

# చంద్రబాబుతో వైఎస్ షర్మిల భేటీ

## కుమారుడి వివాహానికి రావాలని
## టిడిపి అధినేతకు ఆహ్వాన పత్రిక

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడిని కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించారు. అనం తరం షర్మిల మీడి యాతో మాట్లాడారు. ఈ సమా వేశానికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని, నా కుమారుడు రాజారెడ్డి పెళ్లికి చంద్రబాబును పిలిచేందుకు మాత్రమే వచ్చానన్నారు. వేడుకకు హాజరై ఆశీర్వదిస్తానని చెప్పార న్నారు. మా కుటుంబంలో వివాహాలకు చంద్రబాబును వైఎస్సార్ పిలిచారన్నారు. క్రిస్మస్ సందర్భంగా లోకేశ్‌కు స్వీట్లు పంపానని, ప్రతి విషయాన్ని రాజకీయాలతో ముడిపెట్టవద్దన్నారు. కెటిఆర్, కవిత, హరీష్‌రావుకు కూడా స్వీట్లు పంపామన్నారు. రాజకీయం అనేది మా జీవితం కాదు, అది మా వృత్తి, ప్రజాపోరాటంలో భాగంగా విమర్శలు చేసుకుంటామని, రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు ఉండకూడదన్నారు. స్నేహపూర్వక వాతా వరణం ఉండాలన్నారు అందరం ప్రజల కోసమే పనిచేయాలన్నారు. పండకగో, పెళ్లికి లాంటివి పంపిస్తే తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబు నాయుడిని కేవళం పెళ్లికి మాత్రమే పిలవడానికి వచ్చామన్నారు. చంద్రబాబు ఒక పార్టీ అధ్యక్షుల, నేను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను, మాకు రాజకీయంగా ఎలాంటి లావదేవీలు లేవన్నారు. వైఎస్సార్ తన బిడ్డల పెళ్లికి చంద్రబాబును పిలిచారని, మా పెళ్లిళ్లకు చంద్రబాబు వచ్చి దీవించారన్నారు. నాకు ఏ బాధ్యత ఇవ్వాలనేది కాంగ్రెస్ పార్టీ ఇష్టమన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానికి చేయాలని వైఎస్సార్ కోరుకునేవారు అన్నారు. రాహుల్ ప్రధాని అయితేనే మతకలహాలు తగ్గుతాయన్నారు.



# రామప్ప దేవాలయం అద్భుత కట్టడం

## పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు
## పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బి.కమలాకర్‌రావు
## మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

**ములుగు, జనవరి 13, ప్రభాతవార్త :** రామప్ప దేవాలయం ఒక అద్భుత కట్టడమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 33 జిల్లాల తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌లు శనివారం రామప్ప దేవాలయానికి వచ్చి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీతో పాటు పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిని, వివిధ జిల్లాల సంఘ బాధ్యులను పీఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం, వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోకిల శ్రీరంగం, అడిచర్ల రాజయ్యలు వారిని సాదరంగా ఆహ్వానించి దేవాలయంలో పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి దేవాలయం గురించి, శిల్ప కళా సంపదను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన రామప్ప దేవాలయంలో అద్భుత పరిచే శిల్ప కళా సంపద ఉందని, ఇది ఒక అద్భుత కట్టడమని వారు తెలిపారు. రామప్పకు యునెస్కో గుర్తింపు రావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి దేవాలయం సందర్శన నిమిత్తం నిత్యం వేలాది మంది విద్యార్థులు వస్తున్నారని, ఈ ప్రాంతం ఒక హిస్టారికల్ ఎన్‌సైక్లోపీడియా అని వారు తెలిపారు.



రామప్పను సందర్శించిన ఎమ్మెల్సీ, పిఆర్టీయు రాష్ట్ర నాయకులు

# తెలంగాణలో నిజమైన సంక్రాంతి సంతోషాలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జనవరి 13,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు కావడంతో సంక్రాంతి సంతోషాలు ప్రజల్లో వెల్లివిరుస్తున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కొమిటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పండుగ సందర్భంగా తీపివంటలు పిల్లలకు బోగిపళ్ల పోయడం వంటి సాంప్రదాయలతో ఇండ్లన్ని కళకళలాడుతాయని ఇలాగే ప్రతి రోజు వుండాలని ఆయన ఆకాంక్షను తెలిపారు. పిల్లలు గాలిపటం ఎగురవేసేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా రహదారుల్లో సురక్షితంగా ప్రజలు ప్రయాణించాలని మితిమీరిన వేగంతో ప్రయాణించవద్దని ఆయన తెలిపారు.

# కారు, ఆటో ఢీ.. ఇద్దరు మృతి

## కల్వర్టులో పడిపోయిన రెండు వాహనాలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోసుచేసుకుంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్. శ్రీనాద్ తెలిపిన వివరాల ప్రకారం కాప్రా ఈసిఐఎల్ శ్రీరాంనగర్ కాలనీకి చెందిన బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్లో సైంటిఫిక్ ఆపీసర్‌గా విధులు నిర్వహిస్తున్నా మేరువ ఆదిశేషరెడ్డి(57)తన తల్లి ఎం. రాములమ్మ(88)కలిసి స్విఫ్ట్ కారులో నేషనల్ హైవే-44పై వెళ్తున్నారు. ఘాన్సీ మియాగూడ గ్రామ పరిధదిలోని కల్వర్టు నిర్మాణం జరుగుతున్న ప్రదేశానికి రాగానే ముందు వెళ్తున్న ఆటోను కారు డ్రైవర్ వేగంగా ఢీకొట్టాడు. కారుతోపాటు మరో వాహనం అదుపుతప్పి పక్కనే క్యాష్ బ్యారియర్లు సిమెంట్ దిమ్మెలను ఢీకొని నెమ్మదిగా కల్వర్టు నిర్మాణం కోసం తవ్విన నీటి గుంతో పడిపోయాయి. ఈ ప్రమాదంలో కారులోని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కల్వర్టు నుంచి కారు, శవాలను బయటకు తీశారు. శవాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



గుంతలో పడిన కారు, ఆటో

# ఆరు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ కపట నాటకాలు

## ఇప్పటికే ఆరుసార్లు ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్
## బిజెపి సీనియర్ నేత ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని పాలించమని ప్రజలు అధికారం అప్పగిస్తే, సిఎం రేవంత్‌రెడ్డి నెలరోజుల్లోనే ఆరు సార్లు ఢిల్లీకి వెళ్లారని బిజెపి సీనియర్ నేత ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శాసన సభలో స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్, అంతకుముందు కాంగ్రెస్ పాలనలో జరిగిన అక్రమాలు, అవినీతి, అరాచకాలపై మాట్లాడారని, జలయజ్ఞం, ధనయజ్ఞంగా మారిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగాయని మాట్లాడారు. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ దోషిని పట్టుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన కుంభకోణాలు విషయంలో డబ్బులు రికవరీ చేయలేదన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కనబడుతున్న పరిస్థితి కూడా కెసిఆర్ ప్రభుత్వ తరహాలోనే కనబడుతుందన్నారు.
సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం కూడా ప్రకటనలు మాత్రమే పరిమితం అయిందన్నారు. కాళేశ్వరం రీ డిజైన్ పేరుతో ప్రజా ధనాన్ని దోచుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు సైతం కొత్త డిజైన్ గురించి ఆలోచన చేస్తున్నట్లుగా వారి ఆలోచన కనపడుతుందన్నారు.
నెలరోజుల్లోనే ముఖ్యమంత్రి ఆరు సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. రాష్ట్రాన్ని పాలించమంటే ఢిల్లీకి వెళ్తున్నారన్నారు. పాలన ఢిల్లీ నుంచి కొనసాగిస్తున్నట్లా? లేదంటే అధిష్ఠానానికి కప్పం కట్టేందుకు పర్యటనలు కొనసాగిస్తున్నట్లా? అంటూ ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ ఫాంహౌజ్ నుంచి పాలన సాగించారని, రేవంత్ ఢిల్లీకి వెళ్తూ వారి డైరక్షన్‌లో పాలన సాగిస్తున్నాడన్నారు. బిఆర్ఎస్ తరహాలోనే పాలన కొనసాగిస్తున్నాడన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రజలను లైన్లలో రోజుల తరబడి నిలబెట్టారన్నారు. కాంట్రాక్టర్లను, ఏజెంట్లను, సప్లైయర్లను లైన్‌లోకి తెచ్చుకున్న మంత్రులు మరోవైపు కనిపిస్తున్నారన్నారు. కొత్తగా రేషన్ కార్డులను ప్రజలు కోరుకుంటుంటే ఉన్న రేషన్ కార్డులను ఎలా తీసివేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. అర్హులైన వారి రేషన్‌కార్డు ఒక్కటి తీసివేసినా బిజెపి వారి తరుపున ఉద్యమిస్తుందన్నారు. నెలరోజులుగా ఉచిత బస్సు ప్రయాణం గురించి వివరాలు సేకరించామన్నారు. సరిపడా బస్సులు లేక, బస్సులు రాక ఉచితంగా ప్రయాణించే మహిళల పాట్లు దారుణంగా ఉన్నాయన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విక్రంగౌడ్ భేటీ

## త్వరలో కాంగ్రెస్‌లో చేరే అవకాశం?

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, దివంగత నేత ముఖేష్‌గౌడ్ కుమారుడు విక్రంగౌడ్ త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవ కావం ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ విషయంలో త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాగా శనివారం సోమాజిగూడలోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో విక్రంగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసారు. హైదరాబాద్ నగరంలో తన తండ్రి ముఖేష్‌గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా పలు రాజకీయ అంశాలపై చర్చకు వచ్చినట్లు కూడా తెలిసింది. చేరికపై స్పష్టత రావాల్సి ఉంది. కాగా ఇటీవలే విక్రంగౌడ్ బిజెపికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# కూలి పనులకు వచ్చి.. అనంత లోకాలకు

## అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన బైక్
## ఇద్దరు అక్కడిక్కడే దుర్మరణం, మరొకరు వరంగల్ ఎంజిఎంకు తరలింపు

**మేడారం, ప్రభాతవార్త :** కూలీ పనుల కోసం వచ్చిన యువకులు మండల కేంద్రం నుండి గంగారం గ్రామానికి వచ్చారు. మోటార్‌బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొన్న దుర్ఘటనలో ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. మరొకరు సీరియస్‌గా ఉండగా అంబులెన్స్‌లో ఎంజీఎంకు తరలించారు. గ్రామస్తుల కథనం ప్రకారం తాడ్వాయి మండల కేంద్రంలోని సహకార సంఘం భవనానికి రంగులు వేసేందుకు శ్యాంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన వంశీ, పవన్, మరొక యువకుడు ముగ్గురు కలిసి వచ్చారు. మూడు నెలల కాలంగా ఈ భవనానికి రంగులు వేస్తున్నారు. ఉన్నట్టుండి శుక్రవారం మధ్యాహ్నం బైక్‌పై గంగారం వెళ్లారు. ముఖ్యమైన పనులు చూసుకుని తిరిగి ప్రయాణమయ్యారు. రాత్రి కావడంతో తాడ్వాయి సమీపంలోని నాంపెల్లి వద్దకు రాగానే బైక్ అదుపు తప్పి వేగంగా నడపడం మూలంగా చెట్టును ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికి అక్కడే చని పోయారు. బైక్‌పై వెనుక కూర్చున్న యువకుడికి తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఎంజీఎంకు పంపించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయం తెలియగానే పత్తిపాక గ్రామానికి చెందిన కుటుంబసభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. శనివారం ఉదయం మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏటూరు నాగారంలోకి సామాజిక ఆసుపత్రికి తరలించారు.



అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్సీ నాయకులు

# రూ.12 లక్షల 'అంబేద్కర్ అభయ హస్తం' అమలు చేయాలి

## బాబాసాహెబ్ విగ్రహం ఎదుట మాల,మాదిగ సంఘాల జెఏసి ధర్నా

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 13, ప్రభాతవార్త:** పది లక్షల దళిత బంధు వద్దు, 12 లక్షల అంబేద్కర్ అభయ హస్తం ముద్దు, గత ప్రభుత్వం ఎమ్మెల్యేల ద్వారా స్వీకరించిన దళిత బంధు పథకం దరఖాస్తులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది ఎస్సీలు శనివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రమం ఎదుట ధర్నా చేపట్టారు. మాల మాదిగ సం ఘాల జెఏసి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో మాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, ఎంఆర్‌పిఎస్ (కె.ఎస్.బాబు వర్గం) రాష్ట్ర అధ్యక్షుడు బోయిని ఎల్లేష్‌మాదిగ తదితరులు మాట్లాడుతూ నిరుపేద ఎస్సీల నుంచి డబ్బులు వసూలు చేసి ఎమ్మెల్యేల ద్వారా స్వీకరించిన దళిత బంధు పథకం దరఖాస్తులను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిదిన్నర ఏళ్ళ పాలనలో ఎస్సీల సంక్షేమం మొత్తం సంక్షోభంలో పడిందని, తీరని అన్యాయం జరిగిందని, 18 శాతం ఉన్న ఎస్సీలను పారిశ్రామిక వేత్తలుగా చేస్తామని గొప్పలు పలికిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనేక పథకాల్లో తీరని మోసం, దగా చేసిందని వారు ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ మోసాన్ని గ్రహించిన దళితులు గత అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం పట్ల పూర్తి చిత్తశుద్ధితో చేవేళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన 12 పథకాలను అమలు చేయాలని, ఇందులో ముఖ్యంగా 12 లక్షల అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎస్సీలోని వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు.

# 6 లక్షల మంది ఆటో డ్రైవర్ల ఉపాధికి దెబ్బ

## నెలకు రూ.15 వేల జీవనభృతి చెల్లించాలి
## వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా
## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉచిత బస్సు సౌకర్యంతో రాష్ట్రంలోని 6 లక్షల మంది అటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని వారిని ప్రభుత్వం వెంటనే అదుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు నెలకు రూ.15 వేల జీవనభృతి చెల్లించాలన్నారు. సిద్దిపేట అటో క్రెడిట్ కో-అపరేట్ సొసైటీ అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం ఆటో డ్రైవర్స్‌కు నిర్వహించిన ఆటల పోటీలను ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లా ఆటో క్రెడిట్ కో-అపరేటివ్ సొసైటీ అధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వ హించడం రాష్ట్రానికే అదర్శమన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మంచి కార్యక్రమే అయినా ఒకరికి మంచి చేయడానికి ఇంకొకరి కడుపు కొట్టడం సరికాదన్నారు. మరిన్ని బస్సులు పెంచి గ్రామీణ ప్రాంతాలకు నడపడంతో పాటు ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆటో కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని.. వారి సమస్య లను అసెంబ్లీలో లేవనెత్తి పరిష్కారానికి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తానని తెలిపారు. అటో కార్మికులను ప్రభుత్వం రోడ్డున పడేసిందని నెల నెల ఇఎంఐ కట్టలేక ఓ ఆటో కార్మికుడు హైదా రాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. ఆటో డ్రైవర్ల అరోగ్యం.. మానసికోల్లాసం కొరకు ఆటల పోటీలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. సిద్దిపేటలోని అటో కార్మికుల పిల్లల చదువులు మీ అరోగ్యంకు నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అటో డ్రైవర్లు నిత్యం బిజీ బిజీగా ఉంటారని అరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. సిద్దిపేట అటో క్రెడిట్ కో-అపరేట్ సొసైటీలో 1480 మంది సభ్యులుగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# కాళేశ్వరం కాపర్ డ్యామ్ పనులు వేగవంతం

## తుది దశకు చేరిన నిర్మాణ పనులు

## వారం రోజుల్లో డ్యామ్ పూర్తైతే..

## కుంగుబాటు, భూభౌతిక స్థితిపై అధ్యయనం

**హైదరాబాద్, జనవరి 13,ప్రభావార్త:** మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు అధ్యయనం చేయడంతో పాటు మరమ్మతు పనులు చేపట్టడానికి నిర్మిస్తున్న కాపర్‌డ్యామ్ పనులు శరవేగంగా కొనసాగుతు న్నాయి. వారం పది రోజుల్లో కాపర్‌డ్యామ్ నిర్మాణం పనులు పూర్తైతే రాష్ట్ర నీటి పారుదలశాఖ,జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎస్‌ఏ) సంఘటన జరిగిన ప్రాంతంలో లోతైన అధ్యయనం చేయడానికి వీలవుతుంది. ఏడవబ్లాక్‌లోని 19,20,21, పియర్స్‌పూర్తిగా తొలగించి వాటి స్థానంలో కొత్త పియర్లు కడితే సరిపోతుందా లేక భూమిలో కయ్య మిగితా ప్రాంతాలకు పాకే ప్రమాదం వుందా అనే అంశంపై నిపుణులు పరిశీలిస్తారు. కాపర్ డ్యామ్ ఐదు,ఆరు, ఏడు, ఎనిమిది బ్లాక్‌లు కవర్ చేస్తూ పియర్స్ కడుతున్నారు. పియర్స్ వద్ద భూభౌతిక స్థితిని పరిశీలించి నూతన నిర్మాణాలు చేపడుతామని నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు. ప్రస్తుతం బ్యారేజికి 85 పియర్లు, 84 గేట్లు వున్నాయి. 20వ పియర్ ఒక మీటరు ఇరవైఐదు సెంటీ మీటర్ కుంగినది,19,21 పియర్ ఒక మీటర్ వరకు కుంగినది. పియర్ల కుంగుబాటు కారణంగా క్రెస్టర్ గేట్‌లు కూడా కుంగిపోయాని నిఋలు భావిస్తున్నారు.

### డైమండ్ కటింగ్‌లో జర్మనీ, చైనా కంపెనీలు సిద్ధహస్తులు

కాళేశ్వరం లిఫ్ ఇరిగేషన్ స్కీమ్‌కు మూలా ధారమైన మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు పియర్స్ డైమండ్ కట్టింగ్ ద్వారా తొలగించాల్సిన అవసరం ఉంది. పియర్స్ తొలగింపును మూడు విధాలుగా చేయడానికి వీలు వున్నా డైమండ్ కటింగ్ ఎంచుకోవాల్సి వుంటుంది ఇది అత్యంత ఖర్చుతో కూడినది అయితే పొరుగున ఉన్న పిల్లర్లకు నష్టం వాటిల్లకుండా ఉంటుంది. డైమండ్ కటింగ్‌లో జర్మని, చైనా కంపెనీలు సిద్ధహస్తులని ఇంజనీరింగ్ అధికారులు అంటున్నారు. అయితే హిల్తీ ఇండియా అనే స్థానిక ప్రైవేట్ కంపెనీకి డైమాండ్ కటింగ్ పనులు అప్పగించారు. భారీ యంత్రాలతో సుమారు రెండు వారాలు 25మీటర్ల ఎత్తులో ఉన్న ఈ పియర్స్‌ను డైమండ్ కటింగ్ ద్వారా కూల్చివేత పనులు చేస్తారు.ఒక వేళ డైమాండ్ కటింగ్ వినియోగించపోతే పొరుగున ఉన్న బ్లాక్‌లపై పడే అవకాశం కూడా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పదవ పియర్స్‌పై కుంగుబాటు ప్రభావం పడిందని ఇంజనీర్లు అంటున్నారు. డైమాండ్ కట్టింగ్ కోసం సుమారు 50 కోట్ల రూపాయలు వ్యయం చేయాల్సి వుంటుంది.

### భూభౌతిక స్థితిపై పరిశోధన చేయనున్న నిపుణులు

మేడిగడ్డ మరమ్మతు పనులు ఫిబ్రవరి లో మొదలు పెడితేనే రానున్న వర్షాకాలం వరకు నీటిని నిల్వచేసి ఆయకట్టు ప్రాంతాలకు విడుదలచేసే అవకాశం వుంటుంది దీనికి గాను భూభౌతిక స్థితిపై అధ్యాయనం అత్యావశ్యకంగా మారింది. ఇంజనీరింగ్ వైఫల్యాలు శాస్త్రీయ అధ్యయనం చేయనున్నారు. నీటిపారుదలశాఖ ఇఎన్‌సి మురళీధర్‌రావు నివేదిక ప్రకారం క్రెస్ట్‌గేట్‌ను పియర్స్‌ను నిర్మించాలని నిపుణుల సలహాలు ఉన్నాయి. అదేజరిగితే ఈ రెండు పనులకు కనీసం 500 కోట్ల నుంచి 600 కోట్ల రూపాయలు వ్యయం చేయాల్సి వుంటుందని నీటిపారుదల శాఖఅధికారులు లెక్కలు కడుతున్నారు.ఎల్ అండ్ టి నిర్మాణ సంస్థ మాత్రం ఇప్పటికే మేడిగడ్డపై ఒక ఇదమిద్దమైన నిర్ణయంకు రాలేదు. కాపర్ డ్యామ్ నిర్మాణం అయిన తరువాత కేంద్ర ప్రభుత్వ ఆద్వర్యంలో ఉన్న ఎన్‌డిఎస్‌ఏ నిపుణులతో కలిసి భూభౌతిక పరిస్థితి ఇతర అంశాలను లెక్కలోకి తీసుకొని మేడిగడ్డ పునర్నిర్మాణం చేసే అవకాశాలు ఉన్నాయి.

# టిఎస్ఐఐసి ఎండిగా బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్‌గా డా. ఈ. విష్ణువర్ధన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరిం చారు. ఇటీవల జరిగిన బదిలీలలో టిఎస్ఐఐసి ఎండి ఈవి నర్సింహారెడ్డి బదలీ అయ్యారు. ఆయన స్థానంలో విష్ణువర్ధన్‌రెడ్డిని విసి, ఎండిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సంక్రాంతితో ప్రతి ఇంటా సంతోషం నిండాలి

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంక్షేమంతో ప్రతి ఇంటా సంతోషం నిండాలని కోరుకుంటున్నట్ల స్పష్టం చేశారు. భోగి మంటలు వెలుగులు అందరికి ఆరోగ్యాన్ని సుఖ సంతోషాలను ప్రసాదించాలని, మకర సంక్రాంతి సౌభాగ్యాలతో ప్రతి ఇల్లు శోభాయమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ప్రజలు భోగ భాగ్యాలతో, సుఖ సంతోషాలతో, సిరి సంపదనలతో తులతూగాలని అన్నారు.

# పదవుల పందేరంపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు

## కెసి వేణుగోపాల్‌తో సమావేశమైన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి న్యూఢిల్లీలో శనివారం ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్‌తో సమావేశమైనారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పోస్టుల భర్తీ వంటి విషయంలో ఇద్దరు కీలక సమావేశంలో పాల్గొన్నారని పార్టీ వర్గాల భోగట్టా. లోక్‌సభ ఎన్నికల నాటికి నామినేటెడ్ పోస్టులు కూడా పంపిణీ చేస్తే వచ్చే ఎన్నికలలో కార్యకర్తలు మరింత ఉత్సాహంగా ఉల్లాసంగా పనిచేస్తారని అదిష్ఠానం తీసుకున్న నిర్ణయం అనుగుణంగా చర్చలు సాగాయని కార్యకర్తలు తెలిపారు. మొత్తం ఆరు ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ చేయడానికి వీలుగా వుంటే అందులో రెండు ఎమ్మెల్యేలు ఎన్నుకొంటారు. రెండు గవర్నర్ నామినేటెడ్ పోస్టులు, ఒకటిపట్టభద్రలు, రెండోది స్థానికసంస్థల నుంచి ఎమ్మెల్సీ ఎన్నిక కావాల్సి వుంటుంది. వీటి అభ్యర్థులను ఖరారు చేసి సంక్రాంతి కానుకగా ప్రకటించాలని వారు భావిస్తున్నారు.

# సంక్రాంతి.. ప్రజల జీవితాల్లో ఉత్సాహాన్ని నింపాలి

## అందరికీ శుభాకాంక్షలు: డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభ సందర్భం ప్రజల జీవితాల్లో ఉత్సాహం నింపాలని శనివారం ఒక ప్రకటనలో ఆకాంక్షను వ్యక్తం చేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను రైతన్నలతో పాటు అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. పంటలు ఇంటికి చేరిన వేళ బంధుమిత్రులు, పశు పక్ష్యాదులతో ఆనందంగా జరుపుకోవడం ఆనవాయితీ అని, ఆ పరంపరను కొనసాగించాలని భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ శుభ సందర్భంగా మార్పు కోరుకున్న తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపడానికి 6 గ్యారంటీలను అమలు చేస్తామని డిప్యూటి సిఎం భరోసా ఇచ్చారు.

### సమాజ హితానికి సంక్రాంతి శుభకరం: మంత్రి జూపల్లి కృష్ణారావు

సమాజ హితానికి సంక్రాంతి పండుగ శుభకరమని, ఈ శుభ సందర్భాన్ని పురస్క రించుకుని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు.

సంక్రాంతి సంప్రదాయ పండుగ, రైతులు తెలుగు ప్రజలందరి పండుగ అని ఒక ప్రకటనలో అభివర్ణించారు. ఈ పండుగ ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షను వ్యక్తంచేశారు.


# 46 జూనియర్ సివిల్ జడ్జిల పోస్టులు ఖాళీ

## నియామకాలకు సంబంధించి కసరత్తు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను భర్తీ చేసేందుకు హైకోర్టు రిజిస్ట్రార్లు కసరత్తు మొదలుబెట్టారు. ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వం నుంచి సానుకూలత వ్యక్తమైన నేపథ్యంలో ఖాళీల భర్తీని వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కింది స్థాయి కోర్టుల్లో ఖాళీలు ఉండరాదనేది సిజే అలోక్ అరాధే లక్ష్యం. కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జూనియర్ సివిల్ జడ్జీల ఖాళీలను గుర్తించారు. 2023 కి క్యాలెండర్ ఇయర్‌కు సంబంధించి 46 పోస్టులు ,2024 సంవత్సరానికి సంబంధించి 104 పోస్టుల ఖాళీ ఉన్నట్లు గుర్తించారు.

# జో బైడెన్‌కు నిరసన సెగ..

## 'ఓటు వెయ్యం' అంటూ నినాదాలు



**వాషింగ్టన్, జనవరి 13:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రచారంలో నిరసన సెగ తగిలింది. గాజాలో భీకరమైన దాడులకు తెగబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. ప్రచారంలో భాగంగా పెన్సిల్వేనియాలో ఆయన పర్యటించారు. అయితే ఇజ్రాయెల్‌కు బైడెన్ మద్దతు ఇవ్వటంపై ఆగ్రంలో ఉన్న అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. పెద్ద ఎత్తున గుమిగూడిన ప్రజలువిధ్వంసకర జ్జోకు తాము ఓటు వేయబోమని నినాదాలు చేశారు.అధ్యక్షుడు జో బైడెన్ ఒక ఓడిపోయిన వ్యక్తి అని ఇంటికి వెళ్లిపోవాల్సిందేనని మండిపడ్డారు. దీంతో ఏం చేయలేక అధ్యక్షుడు జో బైడెణ్ పెన్సిల్వేనియా నుంచి వెనుదిరిగినట్టు తెలుస్తోంది. 2024లో జో బైడెన్ చేపట్టిన మొదటి ప్రచారంలో ఇలా నిరసన ఎదుర్కొనటం గమనార్హం. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు ఊహించి దానికంటే ఎక్కువగా క్షీణిస్తున్నాయి. గత ఎన్నికల సమయంలో 14 మిలియన్ల ఉద్యోగాలు సృష్టిస్తాన్న జో బైడెన్ హామీ ఇంకా నెరవేరలేదు. ఇప్పటికైనా అమెరికా ప్రజలు, కార్మికుల ఖర్చులు తగ్గించాల్సిన అవసరం ఉంది. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో 81 ఏళ్ల జో బైడెన్ ప్రతిపక్షనేత డొనాల్డ్ ట్రంప్ కంటే కూడా తక్కువ అప్రూవల్ రేటింగ్‌ను పొందుతునారు.అమెరికాలోని నల్లజాతి, కొన్ని మైనార్టీలు ఆదరణను క్రమంగా జో బైడెన్ కోల్పోతున్నట్లు తెలుస్తోంది.2020లో జోబైడెన్ గెలవడానికి సహకరించిన ఈ వర్గాలు ప్రస్తుతం జో బైడెన్ పాలనపై అసంతృప్తి ఉన్నట్లు ప్రచారం జరుగతోంది. ఇక నవంబర్ 5న అమెరకా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి.

# ద్రవ్య లోటు 5.2 శాతంతో మధ్యంతర బడ్జెట్!

## ఆర్థిక క్రమశిక్షణకే అత్యంత ప్రాధాన్యత

## మొక్కుబడిగానే జనాదరణ పథకాలు, ప్రోత్సాహకాలు

## ఓట్ ఆన్ అకౌంట్‌కు ఆర్థిక శాఖ కసరత్తు

## ప్రధాన ప్రకటనలు లేకుండానే 2024-25 బడ్జెట్

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రానున్న 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టే మధ్యంతర బడ్జెట్‌లో జనాదరణ పథకాలు, ప్రోత్సాహకాలు కంటే ఆర్థిక క్రమశిక్షణకు అత్యంత ప్రాధన్యత ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో స్థూల దేశీయోత్పత్తిలో (జిఎస్‌డిపి) 5.2 శాతానికి ద్రవ్యలోటు తగ్గించే విధంగా బడ్జెట్‌కు కసరత్తు జరుగుతోంది. ఈ విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి ద్రవ్య లోటు 4.5 శాతానికి తగ్గించాలనే లక్ష్యంతో మధ్యంతర బడ్జెట్‌కు రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఖచ్చితతమైన గణాంకాలు ఖరారవుతున్నపుపడు రెండంకెల నామమాత్రపు జిఎస్‌డిపి వృద్ధి అంచనాలు ఉన్నప్పటికీ 2024-25 కోసం ద్రవ్య లోటు ప్రస్తుత ఆర్థిక స్థాయిలో నిర్వహించబడవచ్చని, లేదా తగ్గించే అవాకాశాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ బడ్జెట్‌లో వడ్డీ చెల్లింపుల వాటా 20 శాతం, పన్నులు, సుంకాలలో రాష్ట్ర వాటా, సెంట్రల్ సెక్టార్ స్కీమ్‌తో కలిపి, ఖర్చు అధికంగా ఉంటుంది. మొదటిది 18 శాతం, రెండోది 17 శాతంగా ఉంటుందని లెక్కకడుతున్నారు, కేంద్ర నిధులతో కూడిన పథకాలకు 9 శాతం, రక్షణ రంగానికి 8 శాతం లభిస్తాయి. ఫైనాన్స్ కమిషన్ ప్రకారం, రాష్ట్రాలకు అధికార మార్పిడి, ఇతర బదిలీలకు దాదాపు 9 శాతం అవసరం ఉంటుందనే దిశగా బడ్జెట్‌కు కసరత్తు జరుగుతోంది. ఈ ఏడాది లోక్‌సభకు ఎన్నికలు జరగనున్నందున ఎటువంటి ప్రధాన ప్రకటనలు లేకుండానే ఫ్రిబరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. 2019 నుండి ఇది ఆమెకు ఆరో బడ్జెట్. ఇదే సమయంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వ ఆదాయ, వ్యయం యొక్క సవరించిన అంచనా (ఆర్‌ఇ)ని కూడా సమర్పించనున్నారు. మధ్యంతర బడ్జెట్ ద్వారా పార్లమెంట్ ఓట్ ఆన్ అకౌంట్‌ను ఆమోదించి, తదుపరి ప్రభుత్వం ఏర్పడే వరకూ పరిపాలనా ఖర్చులను భరించేందుకు ప్రభుత్వానికి తాత్కాలిక అనుమతినిస్తుంది. తదుపరిత సార్వత్రిక ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటి వరకూ వివిధ కేంద్ర ప్రభుత్వాలు 14 మధ్యంతర బడ్జెట్‌లను సమర్పించాయి. కాగా 2024-25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కసరత్తు దాదాపు చివరి దశకు చేరుకుంది.

# గంగాసాగర్ వెళుతున్న సాధువులపై మూకదాడి

## టిఎంసి పనేనంటూ భగ్గుమన్న బిజెపి

**కోల్‌కతా, జనవరి 13:** పశ్చిమబెంగాల్‌లోని పురూలియా జిల్లాలో సాధువులపై దాడి ఘటన సంచలనం సృష్టించింది. గంగానగర్ వెళుతున్న సాధువుల బృందంపై కొందరు అల్లరిమూక దాడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో పోలీసులు రంగంలోకి దిగి దాడికి పాల్పడిన 12 మందిని అరెస్టు చేశారు. ఈ దాడి ఘటనను బిజెపి తీవ్రంగా ఖండించింది. ఇది అధికార టిఎంసి పనేనంటూ విమర్శలు గుప్పించింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, గంగాసాగర్ వెళుతున్న సాధువుల బృందం దారి కనుక్కునేందుకు కొందరు మహిళల దగ్గరకు వెళ్లారు. భస్మ వేషధారణతో ఉన్న సాధువులను చూసి మహిళలు కేకలు వేయడంతో అల్లరిమూక అక్కడకు చేరుకుని సాధువులపై దాడి చేశారు. బట్టలు చింపి, చితకబాదారు. అయితే ఈ దాడిలో ఇంతవరకు ఎవరూ ఎలాంటి మతపరమైన కోణం కనిపించలేదని పోలీసులు తెలిపారు. అరెస్టయిన వ్యక్తుల్లో ఎవరైనా ముస్లింలు ఉన్నారా అనేది తెలుసుకుంటున్నట్లు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సాధువులను కాపాడతామని, వారంతా క్షేమంగా గంగాసాగర్ వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. సాధువులపై దాడి ఘటనను బిజెపి తీవ్రంగా ఖండించింది.

# తెలంగాణ' మాసపత్రిక చీఫ్ ఎడిటర్‌గా సుబ్రహ్మణ్యశాస్త్రి నియామకం.. ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన తెలంగాణ మాస పత్రిక చీఫ్ ఎడిటర్‌గా సీనియర్ జర్నలిస్టు కె సుబ్రహ్మణ్య శాస్త్రి నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార, పౌరసంబంధాలశాఖ ప్రత్యేక కార్యదర్శి కె అశోక్‌రెడ్డి శనివారం ఉత్త ర్వులు జారీచేశారు. శాస్త్రి నియామకానికి సంబం ధించిన ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయి.

# గాలిపటం ఎగరవేస్తూ ఇద్దరు పిల్లలు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 13:** గాలిపటం ఎగరవేస్తూ శనివారం హైదరాబాద్‌లో ఇద్దరు పిల్లలు మృతి చెందారు. గాలిపటం ఎగరవేస్తూ 4 అంతస్తుల భవనం పై నుంచి ఒక బాలిక మృతి చెందారు. నాగోల్‌లో ఈ విషాదం చోటు చేసుకుంది. 8వ తరగతి విద్యార్థి శివప్రసన్న మృతి చెందారు. ఉదయం అత్తాపూర్‌లో ఓ బాలుడు గాలిపటం ఎగరవేస్తూ భవనం పైనుంచి కింద పడి మృతి చెందారు.

# పాలమూరులో 2 ఎంపి స్థానాల గెలుపు బాధ్యత శాసనసభ్యులదే

## సిఎంతో వంశీచందర్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాల బాధ్యత శాసనసభ్యులు పూర్తిగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. న్యూఢిల్లీలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్‌రెడ్డి సమావేశమైనారు. రెండు లోక్‌సభ నియోజవర్గాలు అఖండమెజార్టీతో గెల వాలని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. బూత్‌లెవల్ కార్యకర్తలతో ఎమ్మెల్యేలు సమన్వం కలిగివుండాలని అసెంబ్లీ కంటే ఓటింగ్‌శాతం కాంగ్రెస్‌కు పెరగాలని ఆయన అన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల వద్ద పతంగులు ఎగరేయొద్దు

## ఎస్పీడిసిఎల్ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల వద్ద పతంగులు ఎగరవేయవద్దని ఎస్పీడీసీఎలన సిఎండి ఫరూఖీ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే ఎగరవేయాలని కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో ఒక వేళ వాటి వద్ద ఎగురవేసినట్లయితే మంజాలు వాటిపై పటి ప్రమాదాలు, విద్యుత్ అంతరాయాలు కలిగే అవకాశం ఉందన్నారు. కాటన్, నైలాన్, లినెన్‌తో చేసిన మాంజాలను మాత్రమే వాడలని, మెటాలిక్‌వి వద్దని చెప్పారు. మెటాలిక్ మాంజాలు లైన్లపై పడితే విద్యుత్ షాక్ కలిగే ప్రమాదం ఉందన్నారు. ఒక వేళ లైన్లపై పడినట్లయితే వాటిని వదిలేయాని లేకుంటే విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలే వీలుందని తెలిపారు. ఇటువంటి ఏమైనా జరిగినట్లయితే విద్యుత్ శాఖకు చెందిన 1912కి ఫోన్ చేయాలని సూచించారు.

# బీచుపల్లి సమీపంలో ప్రైవేట్ బస్సు బోల్తా

## షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు

## ప్రమాదంలో ప్రయాణికురాలు సజీవదహనం

## ఏడుగురికి బలమైన గాయాలు

## బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా

## చెల్లించాలని ఎమ్మెల్యే విజయుడు ప్రభుత్వానికి డిమాండ్

**ఇటిక్యాల, జనవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని 44 నంబర్ జాతీయ రహదారి బీచుపల్లి ఎర్రవల్లి గ్రామాల మధ్య హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం తెల్లవారుజామున సుమారు రెండున్నర గంటల సమయంలో డ్రైవర్ నిద్రమత్తు, నిర్లక్ష్యం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కకు దిగి బోల్తా పడడంతో షార్ట్ సర్క్యూట్ వల్ల ముందు భాగంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెనువెంటనే ప్రయాణీకులు పక్కనే ఉన్న షెడ్డులో నలుగురు వ్యక్తులు, హైవే పెట్రోల్ సిబ్బంది పోలీసులు. పలువురు కలిసి బస్సు అద్దాలను పగులగొట్టి బస్సులోని ప్రయాణీకులను 30 మందికి పైగా బయటకు రప్పించగా బస్సులో ఇరుక్కుపోయిన ఓ మహిళా ప్రయాణీకురాలు చెలరేగిన మంటలకు సజీవ దహనమైన ఘటన శనివారం తెల్లవారుజామున 2.30 గం.ల సమయంలో చోటు చేసుకుంది. బస్సులోని మరో ఏడుగురు ప్రయాణీకులకు బలమైన గాయాలు తగలగా గద్వాల కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అమెజాన్ ప్రైవేల్ వోల్వో బస్సు శుక్రవారం రాత్రి 11 గం.ల సమయంలో హైదరాబాద్ నుండి 35 మంది ప్రయాణీకులతో హైదరాబాద్ నుండి చిత్తూరు జిల్లాకు బయలుదేరగా జడ్చర్ల దగ్గర మరో డ్రైవర్‌కు డ్రైవర్ అప్పగించగా అక్కడి నుండి వచ్చి బీచుపల్లి, ఎర్రవల్లి గ్రామాల మధ్య హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా డ్రైవర్ నిర్లక్ష్యం నిద్రమత్తు కారణంగా రోడ్డు కిందికి బస్సు దిగడంతో బస్సు బోల్తా పడింది. ముందు భాగంలో షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకోవడంతో ఒక్కసారిగా ప్రయాణీకులు ఆర్తనాదాలతో ఇబ్బందులు పడ్డారు. అక్కడే 10 మీటర్ల దూరంలోనే హార్‌వెస్టర్ మిషన్లు షెడ్డు ఉండగా అందులోని నలుగురు వ్యక్తులు ప్రమాద ఘటనను గ్రహించిన వారు హైవే పెట్రోలింగ్ సిబ్బంది,ఇటిక్యాల ఎస్సై అశోక్‌బాబు, పోలీసు సిబ్బంది కలిసి సహాయ కార్యక్రమాలు మొదలుపెట్టారు. అంతేకాక ప్రమాద ఘటనకు 50 మీటర్ల దూరంలో ఉన్న ఇంటినుండి పైపు ద్వారా బస్సు మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తూ ఫైర్‌ఇంజన్ ద్వారా మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తూ బస్సు అద్దాలు పగులగొట్టి ప్రయాణీకులను బయటకు రప్పించారు. ఇదే సమయంలో బస్సులో హైదరాబాద్ నుండి పండగకు భర్త దగ్గరకు చిత్తూరుకు బస్సులో వెళ్తుండగా మాలతి అనే మహిళ ప్రయాణీకురాలు బస్సులో ఇరుక్కుపోవడంతో మంటలు ఎగిసిపడటంతో మహిళ ప్రయాణీకురాలు మాలతి 45 సంవత్సరాలు అనే మహిళ సజీవ దహనం అయిన ఘటన శనవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. అంతేకాక బస్సులోని ప్రయాణీకులలో ఏడుగురికి బలమైన గాయాలు తగలడంతో వారిని గద్వాలకు మరికొందరిని కర్నూలుకు తరలించారు. మృతురాలు ఇండియన్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో అసోసియేట్ రిసర్చ్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వెంటనే సమాచారం అందుకున్న గద్వాల డీఎస్పీ వెంకటేశ్వర్లు, అలంపూర్ సిఐ రాజు అక్కడికి చేరుకుని బస్సు కాలిపోయిన ఘటనను క్షుణ్ణంగా పరిశీలించారు. మహిళా మృతి విషయం కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించగా మొదట ఆమె అన్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని కాలిన మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు. చిత్తూరులో ఉన్న మృతురాలి భర్త శ్రీనివాసులు మధ్యాహ్న సమయంలో ప్రమాద ఘటన దగ్గరకు చేరుకుని తన భార్య కాలిపోయిన మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. దీంతో మృతురాలు భర్త కాలిన మృతదేహాన్ని చూసి గుర్తించడంతో మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి నుండి డా. రవింద్రనాథ్ శాస్త్రి ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం బంధువులకు మృతదేహాన్ని పోలీసులు అప్పగించారు. బస్సు ప్రమాద ఘటనపై గద్వాల డీఎస్పీ వెంకటేశ్వర్లు స్పందిస్తూ డ్రైవర్ నిద్రమత్తు నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం చోటు చేసుకుందని ముందు భాగంలో షార్ట్ సర్క్యూట్ వల్ల బస్సు దగ్ధం అయిందని అందులోని 30 మందికి పైగా ప్రయాణీకులు బయట పడ్డారని మహిళా బస్సులో ఇరుక్కు పోవడంతో చెలరేగిన మంటలకు సజీవదహనం అయిందని ఇలా జరగడం దురదృష్టకరమని భగవంతుని దయ అందరి సహకారంతో ప్రమాదం నుండి ప్రయాణీకులు బయటపడ్డారని గద్వాల డీఎస్పీ వెంకటేశ్వర్లు మీడియాకు వివరించారు.



అర్ధరాత్రి జరిగిన బస్సు ప్రమాదంలో మంటల్లో కాలిపోతున్న ప్రైవేట్ బస్సు

అదేవిధంగా ఇందులోనే ప్రయాణించిన ఓ ప్రయాణీకురాలుకు చెందిన బ్యాగు ఇతర వస్తువులు మంటలో కాలిపోయాయి. డీఎస్పీ వెంకటేశ్వర్లు, అలంపూర్ రాజు, ఆమె కుమారుడి సమాచారంతో కాలిపోయిన బూడిదలో పోలీసులచే వెతికించగా బంగారు గాజులు,చెవికమ్మలు, నెక్లెస్ వస్తువులు దొరకడంతో వాటిని సాయంత్రం సమయంలో ఎస్సై అశోక్‌బాబు బాధితురాలికి అప్పగించారు. అదేవిధంగా బస్సు ప్రమాద ఘటనను తెలుసుకుని జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు అక్కడికి చేరుకుని బస్సు మంటల్లో కాలిన ఘటనను వారు పరిశీలించారు. అందరి సహకారం వల్ల పెద్ద ప్రమాదం నుండి బయట పడ్డారని ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలపై కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని శిక్షణ పొందిన డ్రైవర్లను నియమించుకోవాలని డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా సామాన్యుల ప్రాణాలు పోతున్నాయని ప్రైవేట్ బస్సుల యజమానులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇదే సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గల కారణాలను ఎస్సైని అడిగి తెలుసుకుని పోస్టుమార్టం కొరకు సంబంధిత వైద్యాధికారులతో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చరవాణిలో మాట్లాడారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండల ఇంఛార్జి తహసిల్దార్ నందిని, ఆర్‌ఐ నరేష్, స్థానిక పంచాయతీ కార్యదర్శి కౌసల్య ప్రమాదం ఘటనపై పరిశీలించి ఘటనను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. బస్సు ప్రమాదం ఘటనపై స్థానిక ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ రవిందర్‌రెడ్డి, గ్రామాల నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అక్కడ జరిగిన ఘటనను చుట్టు పక్కల గ్రామాల వారు జాతీయ రహదారి వెంట వెళ్తున్న ప్రయాణీకులు ఆగి బస్సు ప్రమాద ఘటనను చూడడంతో ఆ ప్రాంతమంతా జనాలతో నిండిపోయింది. మృతురాలి భర్త శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస దర్యాప్తు చేపడుతున్నట్లు బస్సు ఇద్దరు డ్రైవర్లు పోలీసుల అదుపులో ఉన్నట్లు ఇటిక్యాల ఎస్సై అశోక్‌బాబు తెలిపారు.

# ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు: దిల్‌రాజు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మించిన భారీ చిత్రం గుంటూరుకారం... శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటించారు.. భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన ఈచిత్రం తొలిరోజున రూ.94 కోట్ల వసూళ్లను సాధించి, రికార్డు క్రియేట్ చేసింది.. ఈసందర్భంగా శనివారం మీడియా సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడారు.. గుంటూరు కారం.. సినిమా సంక్రాంతికి జనవరి 12న విడుదలైందన్నారు.. మేం ఊహించిన దానికటే గొప్ప స్పందన రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. కలెక్షన్లు చాలా బాగా వచ్చాయన్నారు.. చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఉనన సినిమా రీజనల్ తెలుగు



సినిమా వచ్చిందన్నారు. ప్రేక్షకులు ఎంకరేజ్ చేస్తున్నారని అన్నారు.. కొన్ని చోట్ల మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ ఈవెనింగ్ షోస్ కంతా ఆ టాక్ అంతా సమసిపోయిందన్నారు. చక్కగా ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే పండుగ సినిమా..కుటుంబంతో వచ్చి మహేష్, త్రివిక్రమ్‌గారి సినిమాను ఎంజాయ్ చేయండి అని అన్నారు. పాటలు, ఫైట్స్ సెంటిమెంట్ సహా అన్ని ఎలిమెంట్స్ ఉన్న ఫెస్టివల్ మూవీ అన్నారు.. అందరూ ఎంటర్‌టైన్‌మెంట్ అవుతారనే గ్యారెంటీ మాది అని అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని అన్నారు. రాత్రి ఒంటిగంట షోస్ మిక్స్‌డ్ టాక్ వచ్చిందని, నేను క్రాస్ చెక్ చేసుకోవటానికి సుదర్శన్ థియేటర్‌కి వెళ్లి సినిమా చూశానని అన్నారు. మహేష్ బాబుగారి క్యారెక్టర్‌ను బేస్ చేసుకుని చేసిన సినిమా అన్నారు. తల్లీకొడుకు మధ్య ఉండే ఫ్యామిలీ ఎమోషన్ మూవీ కుటుంబం అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసే సినిమా అన్నారు. క్లైమాక్స్‌ల వచ్చే ఎమోషన్ చివరలో వచ్చే సాంగ్ ఇలా అన్నింటిని ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. పండుగ తర్వాత సినిమా ఎంత కలెక్ట్ చేసిందనేది తెలుస్తుందన్నారు.. మరో నాలుగు రోజులు పండుగ ఉంటుందని, బాగుండే సినిమాను ఎవరూ ఆపలేరని అన్నారు.. అది చరిత్ర అన్నారు. ఏటా సంక్రాంతికి నిర్మాతల మధ్య చిన్నపాటి వార్స్ అనేవి జరుగుతుంటాయని, ఇది వ్యాపారం.. ఇక్కడ బిజినెస్ చాలెంజెస్ మాత్రమే ఉంటాయని, ఎవరికి ఎవరూ శత్రువులు లేరని అన్నారు.

## కమల్‌హాసన్ పాన్‌ఇండియా ప్రాజెక్టుకు దర్శకులుగా మాస్టర్స్ అన్బరివ్



ఉలగనయగన్ కమల్‌హాసన్, ప్రస్తుతం దిగ్గజ దర్శకుడు మణిరత్నం డైరెక్షన్‌లో మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్ స్టర్ యాక్షనర్ థగ్ లైఫ్ చేస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ జరుగుతోంది.. మరోవైపు కమల్‌హాసన్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్టు కెహెచ్237కు సంబంధించిన ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది.. ఈ చిత్రానికి ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ అన్బరిన్ (అన్బుమణి, అరివుమణి) దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని కమల్‌హాసన్ తెలిపారు.. ఇద్దరు ప్రతిభావంతులు, వారి కొత్త అవతార్‌లో కెహెచ్ 237 దర్శకులుగా చేరటం గర్వంగా ఉందన్నారు.. మాస్టర్స్ అన్బరివ్.. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌కు తిరిగి స్వాగతం అని ట్వీట్ చేశారు.. కమల్‌హాసన్ ఆర్ మహేంద్రన్ తమ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫోటో షూట్ ఆషికా రంగనాథ్

## అభిషేక్ అగర్వాల్‌కు అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ ఆహ్వానం

అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అగర్వాల్ గురించి పరిచయం అక్కర్లేదు.. ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 వంటి పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన అభిషేక్ అగర్వాల్ పాన్‌ఇండియా స్థాయిలో రూపొందించబడే కొన్ని ఎక్సయిటింగ్ ప్రాజెక్టులను లైన్ అప్‌లో ఉంచారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్నారు.. ఈ మహత్తర



కార్యక్రమానికి ఆహ్వానించబడినవారిలో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్, రెబల్‌స్టార్ ప్రభాస్ వంటి వారు ఉన్నారు.. ఈ ఆహ్వానం అందుకోవటం గౌరవంగా ఉందని పేర్కొన్నారు.. అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించటం గౌరవంగా భావిస్తున్నానని తెలి పారు.. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రానికి వెళ్లి చరిత్రను తిలకించటం గొప్ప భాగ్యమని, నా జీవితం భగవాన్ శ్రీరామునిచే ఆశీర్వదించబడిందని, మర్యాద పురుషోత్తముని అపూర్వ ఘట్టాన్ని చూసే అవకా శాన్ని నాకు కల్పించింది. అంటూ ఆయన ట్వీట్ చేశారు.. ఇది ప్రతి హిందువు , భారతీయుడు గర్వించదగ్గ సందర్భమని అన్నారు. అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జనవరి 22న జరగనుంది.

## కెప్టెన్ మిల్లర్ రిలీజ్ డేట్



నేషనల్ అవార్డు విన్నింగ్ సూపర్‌స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం తెలుగు వెర్షన్ మినహా అన్ని భాషల్లో ఈ విడుదల కానుంది... ఈసినిమా తెలుగు హక్కు లను కొనుగోలు చేసిన ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి , సురేష్ ప్రొడక్షన్స్ జనవరి 25న తెలుగు రాష్ట్రాల్లో కెప్టన్ మిల్లర్‌ను విడుదల చేయను న్నట్టు అనౌన్స్ చేశారు.. అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ఈచిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా విడుదలైన ట్రైలర్ అంచనాలను పెంచే సింది... ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. సురేష్ ప్రొడక్షన్స్ మద్దతుతో కెప్టెన్ మిల్లర్ తెలుగు రాష్ట్రాల్లో భారీస్థాయిలో విడుదల కానుంది.. టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఈసినిమా మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈసినిమా ట్రైలర్, టీజర్ సంచలనం సృష్టిం చాయి.. జి.శరవణన్, సాయి సిద్ధార్థ్‌లు సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. సందీప్ కిషన్, డాక్టర్ శివరాజ్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

## తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఖండన

మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్‌ఎల్‌పి హనుమాన్ సినిమా జనవరి 12న నుంచి ప్రదర్శన కోసం తెలంగాణలోని కొన్ని థియేటర్లు వారితో అగ్రిమెంట్ చేయటం జరిగిందని, కానీ ఆ థియేటర్లవారు ఈ అగ్రిమెంట్‌ను బేఖాతరు చేస్తూ నైజాం ఏరియా థియేటర్లలో ఈసినిమా ప్రదర్శనచేయలేదని తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, గౌరవకార్యదర్శి వైవిఎస్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిషయమై మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్, నిర్మాత నిరంజన్‌రెడ్డిగార్లు ఫిర్యాదు చేయటమైందన్నారు. థియేటర్లు అగ్రిమెంట్ ప్రకారం హనుమాన్ సినిమా ప్రదర్శన చేయకవపోవటం వలన డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు అపార నష్టం జరిగిందని, కాబట్టి ఈ థియేటర్లు వెంటనే హనుమాన్ సినిమా ప్రదర్శనున ప్రారంభించటంతో పాటు ఇప్పటి వరకు జరిగిన నష్టం భరించాలని పేర్కొన్నారు. థియేటర్ల వారి ఇలాంటి చర్యల వల్ల తెలుగు సినిమా పరిశ్రమ మనుగడకే ప్రమాదమన్నారు హనుమాన్ సినిమాకు న్యాయంచేయాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కోరుతుందన్నారు.



## 'నా సామిరంగ' నుంచి 'సీసా మూత ఇప్పు' సాంగ్ రిలీజ్

కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్ తో బజ్‌ను క్రియేట్ చేసింది.. పోస్టర్లు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది... ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించిన పాటలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి... తాజాగా మేకర్స్ ఈచిత్రం నుంచి సీసా మూత ఇప్పు.. పాటను విడుదల చేశారు. కీరవాణి ఈ పాటను ఫుల్ ట్యాపింగ్ నెంబర్‌గా కంపోజ్‌చేశారు. ఆస్కార్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందించారు.. మల్లికార్జున , రేవంత్, సాయిచరణ్, లోకేష్, హైమత్, అరుణ్ కొండియో ఈపాటను చాలా హుషారుగా ఆలపించారు.. ఈపాటలో నాగార్జున డ్యాన్స్ మూమెంట్స్ మాస్‌ను కట్టిపడేస్తున్నాయి.. నాగార్జునతో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ కలిసి డ్యాన్స్ చేయటం ప్రేక్షకులకు కనులపండువగా ఉంది.. ఈపాటకు థియేటర్లు దద్దరిల్లిపోవటం ఖాయం అని అంటున్నారు.. మంచి ప్రేమకథ, స్నేహం, భావోద్వేగాలు, మాస్, యాక్షన్ ఎలిమెంట్ కూడిన నా సామిరంగ సంక్రాంతికి రాబోతోంది... ఈచిత్రంలో నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించింది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పతాకంపై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందించారు.. ఈచిత్రం జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్... యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది... ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అద్భుతంగా అలరించి ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. ఈనేపథ్యంలో హీరో తేజ సజ్జ మీడియాతో మాట్లాడారు.**

## నా కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రం

**హను-మాన్ ఇంత గొప్ప విజయం అందుకోవటం ఎలా అన్పిస్తోంది?**
చాలా ఆనందంగా ఉంది.. అన్నిచోట్ల నుంచి మంచి స ్పందన వస్తోంది.. ప్రేక్షకులంతా చాలా గొప్పగా ఆదరిస్తునానరు.. బయట భాషల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంది... నేనెవరో తెలుగు ప్రేక్షకులకు పరచియం ఉంది. కానీ ఇతర భాషల వారికి నేనెవరో కూడ తెలియదు.. ఇలాంటి వారి నుంచి వస్తున్న గొప్ప స్పందన చాలా సంతోషాన్ని ఇస్తోంది.. ఇంత ఎక్స్‌ట్రార్డినరీ ఓపెనింగ్స్ నెంబర్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది... హనుమాన్ నా కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రంగా నిలిచిపోతుంది.. ఈ విజయం ప్రేక్షకులందరిది.. అందరూ గొప్పగా ఆదరించారు.. మంచి సినిమా వస్తే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారనటానికి హనుమాన్ నిదర్శనం.. ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు.. ఏదో ఒక దైవశక్తి మనల్ని నడుపుతుందని బలంగా నమ్ముతున్నాను.



**హను-మాన్ విడుదలకు ముందు కాస్త ఒత్తిడి వాతావరణం కన్పించింది కదా? అపుడు మీ ఆలోచనలు ఎలా ఉండేవి?**
చివరి పది రోజులుగా అసలు ఒత్తిడి తీసుకోలేదు.. ప్రతిది అనుకున్నట్టుగా జరుగుతుందని నమ్మకం పెట్టు కున్నాం.. ఇపుడు థియేటర్స్ ప్రతి ఆటకు పెరుగుతున్నాయి.. ఇది తప్పకుండా నాలుగు వారాలకు పైగా రన్ ఉండేది చిత్రమని ముందే బలంగా నమ్మాం.. ఈ వారం చూడనివారు మరోవారం కచ్చితంగా చూస్తారని భావిస్తున్నాం.

**నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి గారి గురించి?**
మా నిర్మాత నిరంజన్‌రెడ్డిగారు మాపై చాలా నమ్మకం ఉంచారు.. దర్శకుడు, నిర్మాత నమ్మకం చూసి నేను మరో చిత్ర కమిట్ అవ్వలేదు.. ఈ మధ్యలో ఏదైనా చిత్రం చేస్తే దాని ప్రభావం ఎంతో కొంత హనుమాన్‌పై పడే అవకాశం ఉంది.. అలాంటి అవకాశం లేకుండా బలంగా నమ్మి హనుమాన్ చేశాను.. ప్రేక్షకులతో కలిసి ప్రీమియర్స్ చూశాను.. వారి అద్భుతమైన స్పందన చూసి నా బరువంతా దిగిపోయినట్టు అన్పించింది.. విజయాన్ని ఆస్వాదిస్తూనే సినిమాను ఇంకా ఎక్కువ మంది ఆడియెన్స్‌కు చేరువ చేయటానికి గురించి ఆలోచిస్తున్నాం.. బెంగళూరు, చెన్నై, ముంబై వెళ్తున్నాం.. యుఎస్ వెళ్లే ఆలోచన కూడ ఉంది.

**షూటింగ్ సమయంలో మీరు మంచి ఇన్‌పుట్స్ ఇచ్చారని దర్శకుడు ప్రశాంత్‌వర్మచెప్పారు?**
ఒక నటుడిగా లొకేషన్‌లో నాకు ఏదైనా చెప్పాలనిపిస్తే మొహమాటం లేకుండా చెబుతాను.. నాకు అన్పించిందంటే ప్రేక్షకుడికి కూడ అన్పించే అవకాశం ఉంది కదా.. దర్శకుడు ప్రశాంత్‌వర్మగారు ఇన్‌పుట్ ఎవరు చెప్పినా వింటారు. అది ఆయన గొప్పతనం.. అంతిమంగా సినిమా అద్భుతంగా రావటమే అందరి లక్ష్యం.. హనుమాన్‌కి అందరం ఒక టీం వర్క్‌గా పనిచేశాం.

**హనుమాన్ లో బ్రదర్ సిస్టర్ ఎమోషన్ బాగా పండింది... వరలక్ష్మీశరత్‌కుమార్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
వరలక్ష్మీశరత్‌కుమార్‌గారు గ్రేట్ యాక్టర్, పెద్ద యాక్టర్‌తో వర్క్‌చేస్తున్నపుడు నేర్చుకునే అవకాశం ఉంటుంది.. పరస్పర సహకారంతోనే సన్నివేశాలన్నీ చక్కగా వచ్చాయి.

**ఇందులో హనుమాన్ విగ్రహం చూసినపుడల్లా చాలా దివ్యమైన అనుభూతి కలిగింది.. అది చేయటానికి ఎన్నిరోజులు పట్టింది?**
ఆ ఒక్కషాట్ కోసం ఆరునెలలు పట్టింది.

**హనుమాన్‌గా చిరంజీవిగారు కన్పిస్తారేమో అని చాలా మంది భావించారు? మీరు సంప్రదించారా?**
చిరంజీవిగారికి హనుమాన్ ప్రాజెక్టు గురించి తెలుసు.. మా ఉద్దేశ్యం కూడ చిరంజీవిగారికి తెలుసు.. (నవ్వుతూ), హనుమాన్ విషయంలో చిరంజీవిగారు చాలా ఆనందంగా ఉన్నారు. 12వ తేదీన కంగ్రాట్స్ మై బాయ్ సో ప్రౌడ్ ఆఫ్‌యు..అని అభినందనలు తెలుపుతూ నాకు మెసేజ్ పెట్టారు.

**హరిగౌర నేపథ్య సంగీతానికి మంచి స్పందన వస్తోంది. థియేటర్‌లో చూసినపుడు ఏమన్పించింది?**
ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ అండి.. కొన్ని సీన్స్ చూస్తూ డివైన్ ట్రాన్స్‌లోకి వెళ్తున్నారు ఆడియెన్స్.. హనుమాన్ సినిమా మేం చేశామని అనుకోవటం లేదు. హనుమాన్ మాకు జరిగింది .

**ఈచిత్రం జర్నీలో మీరు నేర్చుకున్నది ఏంటి?**
ఓపికగా ఉండటం నేర్చుకున్నాను.. (నవ్వుతూ)

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్టులు?**
ఒక సినిమా షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. త్వరలో అనౌన్స్ చేస్తాం.





# భోగభాగ్యాల భోగి

**చాంద్రమానం పాటించే తెలుగువారు సౌరమానం జరిపే పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి సంబరాలలో మొదటిది భోగి పండగ. ఇది ఇతర పండు గల వలె తిథి ప్రధానమైనది కాదు. ఇది ధనుర్మాసానికి, దక్షిణాయనానికి ఆఖరు రోజు. మకర సంక్రమణానికి పూర్వపు రోజు. రైతులకు పంట పర్యాయాలు ముగిసి ఈ పండుగ నాటికి ఇంటికి వచ్చేస్తాయి.**

వ్యవసాయపు పనులు రద్దీ తగ్గి సుఖంగా కాలక్షేపం చేయడానికి కావలసిన విశ్రాంతి లభించే కాలమిది. చేతికందిన పంటను అనుభవించడానికి తెచ్చుకుని భోగభాగ్యాలు అనుభవానికి రైతులకు వీలు కలిగించే పండుగ ఇది. కనుకనే 'భోగి' అని పేరు వచ్చింది. గోదాదేవి తిరుప్పావై రచన పూర్తి చేసిన ముప్పయవ నాడు రంగనాధుడు ప్రత్యక్షమై, ఆమెను వివాహమాడతానని, సకల భోగాలు సమకూరుస్తానని చెప్పి, వివాహమాడగా, వివాహతంతుపూర్తికాగానే ఆమె స్వామి వారిలో ఐక్యం పొందుతుంది. అందుకే భోగి అని ఈ పర్వదినానికిపేరు జన సామాన్యానికి భోగభాగ్యాలు ఇచ్చే రోజని ప్రతీతి. భోగినాడు మేఘాధిపతియైన ఇంద్ర పూజ చేయడం అన వాయితీ. భోగినాడు బలి చక్రవర్తి అణగిన దినంగా చెపుతారు. సాంప్రదాయాచరణ ప్రకారం ఈనాడు భోగిపిడ నివారణకై తెల్లవారగానే అభ్యంగన స్నానం చేయడం విధాయక కృత్యం. భోగినాడు భోగిపళ్లు అనే పురుతో రేగుపండ్లను పిల్ల మీద పోస్తారు. రేగుపండును బదరీఫలం రేగుచెట్టు, రేగు పండ్లు శ్రీమన్నారాయణ ప్రతిరూపం. వాటిని తలమీద పోయడం వలన శ్రీ లక్ష్మీనారాయణుల అనుగ్రహం పిల్లలపై ఉంటుందని, భోగి పండ్లు పోయడం వలన పిల్లల మీద ఉన్న చెడు దృష్టి, దిష్టి తొలుగుతుందంటారు. తలపై భాగంలో ఉండే బ్రహ్మరంధ్రంపై భోగి పండ్లను పోస్తే పిల్లలు జ్ఞానవంతులవుతారని విశ్వాసం. అలా చంటి పిల్లలకు తలంటు పోసి, భోగి పళ్ల పోయడంతో దృష్టి పరిహారం చేస్తారు. కొత్త బట్టలు కట్టి, కుర్చీలో కూర్చుండచేసి, రేగు పళ్ల, పైసలు, చెరుకు ముక్కలు, బోడికలు దిగువారబోస్తారు. ధనుర్మాసం నెల రోజులు ఆడపిల్లలు తయారుచేసిన గొబ్బి పిడకలు వేయడం, తెల్లవారగట్ల భోగింటలు వేయడం ఆచరించారు. భోగి మంటలలో వాడే దేశి ఆవుపేడ పిడకలని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. ఆ గాలి పిల్చడం ఆరోగ్యానికి మంచిది. సూక్ష్మక్రిములు నశిస్తాయి. ఇలా చేయడం వల్ల పిల్లలకు ఆయురారోగ్యాలు వృద్ధి కలుగుతాయని విశ్వాసం. నిజానికి భోగి మంటల్లో కాల్చాల్సింది పాత వస్తువులని కాదు. మనలోని పనికిరాని అలవాట్లు, చెడు లక్షణాలు, అప్పుడే మనకున్న పీడపోయి మానసిక ఆరోగ్యం, విజయాలు చేకూరుతాయి. ఆడపిల్లలు తెల్లవారు జామున లేచి పెట్టే గొబ్బిళ్లు, ఆర్ష కర్మలలో ప్రాముఖ్యం కలిగిన కళాభిజ్ఞత ఉట్టిపడే ముగ్గులు, పళ్లనైవేద్యాలు, బాజా భజంత్రీల వాద్యాలు ఎక్కడ చూసినా తెలుగుదనం ఉట్టిపడేట్టు చేసే పండగ ఇది భోగి పండగ.



# 29వ పాశురం

**శిత్తుం శిఱుకాలే వందున్నైచ్చేవిత్తు, ఉన్ పొత్తామరై మడియే పోత్తుం పొరుళ్కేళాయ్ పెత్తంమేయ్‌త్తుణ్ణుం కులత్తిల్ పిఱందు, నీ కుత్తేవల్ ఎంగళైకొళ్ళామల్ పోగాదు, ఇత్తెపఱై కొళ్వానన్రుగాణ్ గోవిందా, ఎత్తైక్కుమేళేళు పిఱవిక్కుం, ఉందన్నోడు ఉత్తోమేయావోం ఉన్నక్కునాం ఆట్చెయ్‌వోం మత్తైనం కామంగళ్ మాత్తేలో రెంబావాయ్.**

**భావం:** బాగా తెలవారకముందే వచ్చి మిమ్ములను సేవించాలి. తామరపూలవంటి సుందరము లైనట్టి పాదములకు వందనములు. మేము వచ్చి కారణము తెలుపు తాము. పశువులను మేపుతూ

## తిరుప్పావై

జీవనం సాగించు గోపకుల వంశములో పుట్టిన మీరు అంతరంగ కైంకర్యములు మాచే స్వీకరించుట తగదు. నేడు 'పర' తీసుకొని వెళ్లుటకు రాలేదు. ఓగోవిందా ఏడేడుజన్మలు మీతో విడిపోని బంధము మాకు కావలెను. దాస్యముచేయ దలచాము.మా ఇతర కోరికలను పోగొట్టుము.

**ఫలం :** సంపూర్ణ శరణాగతి'



# రేగిలో విటమిన్స్ మెండు

**చలికాలంలో లభించే పండ్లలో రేగిపండు ఒకటి. రేగుచెట్టు ముళ్లు ఎంత పదునుగా ఉంటాయో పళ్లు అంతే రుచిగా ఉంటాయి. కండరాలు, నాడీవ్యవస్థ, చర్మానికి కావాల్సిన అనేక పోషకాలు దీనిలో మెండుగా ఉంటాయి. రుచికి కాస్త వగరుగా, తియ్యగా ఉండే రేగి పండులో విటమిన్ ఎ,సిలు ఇతర ఖనిజ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దక్షిణాసియా దేశాల్లో రేగు విరివిగా పండుతుంది. వీటికి డేట్స్‌కు కాస్త దగ్గర పోలికలుఉండడంతో చైనీస్ డేట్, కొరియన్ డేట్, ఇండియన్ డేట్ అని కూడా పిలుస్తారు.**



- పొటాషియం, ఫాస్పర్, మాంగనీస్, ఐరన్, జింక్‌లు అధిక మొత్తంలో ఉండడం వల్ల గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుతాయి. ఐరన్ హిమో గ్లోబిన్ స్థాయులను క్రమబద్ధీకరిస్తూ రక్తహీనతను తగ్గిస్తుంది.
- ఖనిజ పోషకాలు శరీరంలో రక్తప్రసరణను సక్రమంగా జరిగేలా చేసి గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్‌లు యాంటీ ఏజెంట్స్‌గా పనిచేస్తాయి. శరీర కణాలకు ఎటువంటి నష్టం జరగకుండా సంరక్షించి వృధప్యఛాయలను కనిపించకుండా చేస్తాయి.
- ఇక విటమిన్ సి జీవం కోల్పోయిన మేనిచాయను మెరుగుపరిచి, మొటిమలు లేని అందమైన ముఖవర్చస్సును ఇనుమడింపచేస్తుంది.
- ఎండబెట్టిన రేగుపళ్లలో అధిక మొత్తంలో క్యాల్షియం, ఫాస్పరస్‌లు ఉంటాయి. అవి ఎముకల దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి.
- ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి రేగుపండ్లు ఎంతో ఉపశాంతిని కలిగిస్తాయి. వీటిలో ఉన్న యాం టీ ఇన్ ఫమేటరీ గుణాలు జాయింట్ల వద్ద ఏర్పడే వాపును తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం కలిగి స్తాయి. పీచు పదార్థం అధికమొత్తంలో ఉండడం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.
- రేగుపండు సులభంగా జీర్ణం అవ్వడం వల్ల మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. అజీర్తి సమస్యతో బాధపడేవారు వేరే స్నాక్స్‌కు బదులుగా రేగుపండును తీసుకుంటే దీర్ఘకాలిక సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది.

ఈ రోజుల్లో నిద్రలేమితో బాధపడే వారు అనేక మంది ఉన్నారు. రేగులో ఉన్నయాంటీ ఆక్సిడెంట్ ఫైటో కెమికల్స్, పాలీశాకరైడ్స్, ఫ్లేవనాయిడ్స్, సపోనిన్స్ వంటివి మంచి నిద్రకు తోడ్పడతాయి. యాంటీ ఆక్సిడెంట్స్ గాభరాను తగ్గించి నరాలను శాంతపరచి గాఢనిద్రకు ఉపక్రమించేలా ప్రేరేపిస్తాయి.

- దీనిలో క్యాలరీలు స్వల్పంగా ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహారమని చెప్పవచ్చు.

అయితే ఇన్ని పోషకాలు ఉన్నాయి కదా అని మోతాదుకు మించి తింటే విరేచనాలు అవుతాయి. అందువల్ల మితంగా తీసుకుంటేనే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొదవచ్చన్న సంగతి మర్చిపో కూడదు. ❑

# పోషకాల పిండి వంటలు

సంక్రాంతికి మనం రకరకాల పిండివంటలు చేసుకుంటాం. అయితే అవన్నీ ఈ రుతువుకు తగినవనీ, శరీరానికి బలాన్నిస్తాయనే ఉద్దేశంతోనే మన పెద్దలు ఈ పండక్కి ఈ పిండివంటలను నిర్దేశించి ఉండవచ్చని వీటిలోని పోషకాలను బట్టి తెలుస్తోంది. ఏయే పిండివంటల్లో ఏయే పోషకాలున్నాయో చూద్దాం..



## కొబ్బరి బూరెలు

అరిసెల తరవాత అంతటి ప్రధానమైన వంటకం కొబ్బరి బూరెలు, దీంట్లో కొత్త బియ్యపుపిండి, కొబ్బరి, యాలకుల పోడిచ బెల్లం వాడతారు. అరిసెలలో ఉన్న పోషకాలతో పాటు కార్బొహైడ్రేట్లు కూడా పుష్కలంగా ఈ కొబ్బరి బూరెల్లో లభిస్తాయి.



## నువ్వుల ఉండలు

పరస్పరం నువ్వుల ఉండలు పంచుకోవడం సంక్రాంతి సంప్రదాయాలలో ఒకటి. మంచి బలవర్ధకమైన ఆహారం నువ్వుల ఉండలు. శీతాకాలంలో శరీరం పొడిబారిపోతూ ఉంటుంది. ఈ సమయంలో నువ్వులు ఆహారంగా తీసుకోవడం ద్వారా దానిలో ఉండే నూనె శరీరాన్ని కాంతిమంతంగా ఉండేలా దోహదం చేస్తుంది. టీనేజీ బాలికల్లో రక్తహీనతను నివారించడానికి ఉపకరిస్తుంది. శరీరంలో వేడి పుట్టించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయి. విటమిన్ ఎ,డి,ఇ,కెలు లభిస్తాయి. దేహదారుఢ్యానికి నువ్వుండలను మించింది లేదు.



## కజ్జికాయలు

అరిసెలు అంతగా పడని వారు, అంత శ్రమ తీసుకోలేనివారు కజ్జికాయలు చేసుకుంటారు. ఇవి కొంచెం ఎక్కువ కాలం నిల్వ ఉండటంతోపాటు పిల్లలు వీటిని ఇష్టంగా తింటారు. దీనిలో కొబ్బరి, రవ్వ, పంచదార లేదా పల్లీలు, పుట్నాలు, నువ్వులతో పాటు సుగంధ ద్రవ్యాలైన యాలకులు, జీడిపప్పు వంటివి కూడా వినియోగిస్తారు. కజ్జికాయల ద్వారా శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్, ఐరన్, ఖనిజ లవణాలు అందుతాయి.





## జంతికలు

తియ్యటి పదార్థాలు తిన్న జిహ్వ, ఆ వెంటనే కార కారంగా ఉండే వాటిని తినాలనుకోవడం సహజం. కారపు పిండివంటల్లో జంతికలు లేదా సకినాలు ప్రధానమైనవి. బియ్యపు పిండి, శనగపిండి , నువ్వులు, వాము ఇందులో వాడతారు, శనగపిండి, బియ్యపు పిండి కార్బోహైడ్రేట్లను, ప్రోటీనల్లను అందిస్తే నువ్వులు చర్మాన్ని కాంతివంతం చేసేందుకు సహకరిస్తాయి. చిన్నపిల్లలు వీటిని ఎక్కువ తింటారు. వీటిలో వాడే వాము సుఖ విరోచనానికి తోడ్పడి.. జీర్ణప్రక్రియ చురుగ్గా ఉండేందుకు దోహదపడుతుంది.



## సున్ని ఉండలు

బలవర్ధకమైన ఆహారంలో సున్నిఉండలు మొదటిస్థానంలో ఉంటాయి. మినపపిండి, నెయ్యి, బెల్లం వాడతారు. బెల్లం రక్తాన్ని శుద్ధిచేస్తే, సున్ని, నెయ్యి ద్వారాప్రోటీన్లు, పలు రకాల పోషకాలను, శక్తిని అందిస్తాయి. కొత్త అల్లుళ్లకు సున్ని ఉండలు కొసరి కొసరి వడ్డిస్తారు. హార్మోన్లను సమతుల్యంగా ఉంచడానికి సహకరిస్తుంది. విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మెరుగుపడేందుకు ఇవి ఎంతో తోడ్పడతాయి. అతి సర్వత వర్జయేత్ అన్నారు. అంటే దేనిలోనూ అతి పనికి రాదు. వంటికి మంచిది కదా.. రుచిగా ఉన్నాయి కదా అని మధుమేహులు, శరీర తత్వానికి పడని వాళ్ల తగిన మోతాదులో తీసుకోవడమే ఆరోగ్యకరం అని గుర్తుంచుకోవడం మంచిది.

## గారెలు

సంక్రాంతికి తప్పనిసరిగా వండుకునే వాటిల్లో గారెలు ఒకటి. కనుము నాడు మినుము తింటే మంచిదని పెద్దలు చెబుతారు. అలాగే మినుము తిన్నవాళ్ల ఇనుములా ఉంటారని మరో సామెత. పొట్టు తియ్యని మినుముల్లో పోషకాలు చాలానే ఉంటాయి. రాను రాను పొట్టు తీసిన మినప్పప్పు గారెలకు వాడుతున్నారు. కానీ మినప పొట్టుతో ఉన్న గారెలే ఆరోగ్యానికి శ్రేష్ఠం. మినుములో మాంసకృత్తులతోపాటు అనేక రకాలప్రోటీన్లు, పోషకాలు శరీరానికి లభిస్తాయి.




# పెన్నుతో ముగ్గేసేద్దాం..



**సంక్రాంతి అంటేనే ముగ్గుల హడావిడి. పండక్కి వారం ముందు నుంచే తెలుగు లోగిళ్లలో రంగురంగుల రంగవల్లికలు కొలువుదీరతాయి.** ఈ క్రమంలో ఒకరితో ఒకరు పోటీ పడి మరీ ముగ్గులేయడం చూస్తుంటాం. అయితే కొంతమందికి ముగ్గులు పెట్టే తీరిక, ఓపిక ఉండక పోవచ్చు. మరికొంత మందికి ఆసక్తి ఉన్నా చేత్తో ముగ్గేయడం రాకపోవచ్చు. ఇలాంటి వారి కోసం 'రంగోలీపెన్స్' మార్కెట్లోకొచ్చేశాయి.

పేరుకు తగ్గట్లే పెన్నులా, ట్యూబ్ మాదిరిగా ఉండే దీనికి ముందు భాగంలో చిన్న రంధ్రం ఉంటుంది. వెనక వైపు క్యాప్‌ని ఓపెన్ చేసుకొని అందులో ముగ్గుపిండి నింపుకోవాలి. ఇక ముందు భాగంలో ఒక పక్కకు క్యాప్‌కు అనుసంధానమైన బటన్ ఉంటుంది. దాన్ని నొక్కితే క్యాప్ పక్కకు జరిగి.. రంధ్రం నుంచి పిండి బయటికి వస్తుంది. ఇలా నొక్కుతూ మనకు నచ్చిన ముగ్గును వేసేసుకోవచ్చు. ఇలాంటివే మరికొన్ని పెన్స్ తీసుకొని.. ఒక్కో దాంట్లో ఒక్కో రంగును నింపుకొంటే ముగ్గులో సులభంగా రంగులూ నింపుకోవచ్చు. వీటిలోనూ కాస్త పెద్దవి, వెడల్పుగా ఉన్నవీ మార్కెట్లో దొరుకుతున్నాయి. భలే ఉన్నాయి కదూ ఈ రంగోలీ పెన్స్ !






**23 చుక్కలు**
**సూటి చుక్కలు**
**1 వచ్చే వరకు**



**వి. స్నేహాలత**
**రామగుండం**



**14 చుక్కలు**
**2 వరుసులు**
**2 వరకు**
**సరిచుక్క**



**- యర్ర పద్మావతి**
**బుచ్చిరెడ్డి పాళెం**
**నెల్లూరు జిల్లా**







**ఎం. ధనలక్ష్మి**
**నెల్లూరు**

**15 చుక్కలు**
**15 వరకు**
**సరి చుక్కలు**



# దివ్యాంగ క్రికెటర్ ఆటకు దిగ్గజాలు ఫిదా!



**శ్రీనగర్:** రెండుచేతులు లేకపోయినా క్రికెట్ ఆడుతూ అందరినీ విస్మయానికిగురిచేస్తున్నాడు జమ్ముకాశ్మీర్‌లోని అమీర్ హుస్సేన్. ఎనిమిదేళ్ల వయసులోనే తండ్రి మిల్లులో జరిగిన ఒక ప్రమాదంలో అమీర్ తన రెండుచేతులూ కోల్పోయాడు. అయినా ఆతడు కుంగిపోలేదు. అమీర్‌లోని ప్రతిభను గుర్తించిన ఒక ఉపాధ్యాయుడు ఆతడు క్రికెట్ ఆడేలా ప్రోత్సహించాడు. ఇపుడు ఆతడు పారాక్రికెట్‌లోకి ప్రవేశించాడు. మెడ, భుజం సాయంతో బ్యాట్‌పట్టుకుని బ్యాటింగ్ చేస్తున్నాడు. షాట్లూ కొడుతున్నాడు. చేతిని తిప్పివేసినట్లుగానే కుడికాలివేళ్లమధ్య బంతిని ఇరికించుకుని కాలిని తిప్పి బౌలింగ్ వేస్తున్నాడు. 2013నుంచి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్న 34 ఏళ్ల అమీర్ ఇపుడు జమ్ముకాశ్మీర్ పారాక్రికెట్‌జట్టుకు కెప్టెన్. సచిన్ టెండూల్కర్ విరాట్‌కోహ్లీలను ఆరాధించే అమీర్ వాళ్లను కలవాలని కోరుకుంటున్నాడు. ఆతడు క్రికెట్ ఆడుతున్న విడియోని సచిన్ సోషల్ మీడియాలో చూసి స్పందించాడు. అమీర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసావు. నీ విడియో నన్ను ఎంతగానో కదిలించింది. అందులో ఆటపై నీకున్న ప్రేమ అంకితభావం కనిపించాయి. ఏదో ఒకరోజు నిన్ను కలిసి ఆతడిపేరుతో ఉన్న జెర్సీనిబహుమతిగా తీసుకుంటా. క్రీడల్లో రాణించాలనుకునేవారికి లక్షలమందికి ఆతడు స్ఫూర్తిగా నిలిచాడు అని విడియో ఎక్స్‌లో ట్యాగ్‌చేసాడు. అలాగే పారిశ్రామిక వేత్త గౌతమ్ ఆదానికూడా అమీర్ క్రీడాప్రతిభను కొనియాడాడు. తాను అండగా ఉంటానని ప్రకటించారు.

# రీ ఎంట్రీలో చెలరేగిన భువీ!

**కాన్పూర్:** టీమిండియా వెటరన్ పేసర్ భువనేశ్వర్‌కుమార్ ఫస్ట్‌క్రికెట్‌లో రీ ఎంట్రీలోనే చెలరేగిపోయాడు. 2018 జనవరిలో దక్షిణాఫ్రికాతో టెస్టు ఆడిన భువీ ఆరేళ్ల తర్వాత ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి ప్రవేశించి సతానత చాటాడు. రంజీల్లో ఉత్తరప్రదేశ్ తరపున బరిలోకి దిగిన భువనేశ్వర్‌కుమార్ కాన్పూర్ వేదికగా బెంగాల్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 41 పరుగులిచ్చి ఎనిమిది వికెట్లు తీసాడు. ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో భువీ ఎనిమిది వికెట్లు తీయడం ఇదే తొలి సారి. భువనేశ్వర్‌కుమార్ దెబ్బకు బెంగాల్ 188 పరుగులకు ఆలౌట్ అయింది. అంతకు



ముందు బ్యాటింగ్‌చేసిన యూపీజట్టు బెంగాల్ బౌలర్లు మహ్మద్ కైఫ్ నాలుగు వికెట్లు సూరజ్ సింధు మూడు ఇషాన్‌పొరెల్ రెండు దెబ్బకు 60 పరుగులకే కుప్పకూలింది. మహ్మద్‌కైఫ్ భారత స్టార్‌పేసర్ మహ్మద్ షమీ చిన్నతమ్ముడు కావడం విశేషం. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బెంగాల్ జట్టును భువనేశ్వర్ వణికించాడు. సౌరవ్‌పాల్‌ను 13పరుగుల వద్ద ఔట్‌చేసాడు. రెండోబంతికే సుదీప్‌కుమార్‌ను ఔట్‌చేసాడు. ఒకే స్పెల్‌లో అనుస్తుప్ మజుందార్, కెప్టెన్‌మనోజ్‌తివారి, అభిషేక్‌పొరెల్‌ను ఔట్‌చేసాడు. భువీ దెబ్బకు బెంగాల్ 110 పరుగులకే ఎనిమిది వికెట్లు నష్టపోయింది. సూరజ్‌సింధు జైస్వాల్ తొమ్మిదో వికెట్‌కు 52 పరుగులుజోడించిన మహ్మద్‌కైఫ్ 45 పరుగులతో ఇషాన్‌పొరెల్‌తోకలిసి చివరి వికెట్‌కు 26 పరుగులుజోడించాడు. దీనితో బెంగాల్ 128 పరుగుల ఆధిక్యం చాటింది.

# పతంగుల పోటీల్లో సన్‌రైజర్స్ విజయం!

**అహ్మదాబాద్:** సంక్రాంతం పండుగ వేళ అహ్మదాబాద్‌లో నిర్వహించిన పతంగుల పోటీల్లో సన్‌రైజర్స్ విజేతగా వచ్చింది. ఆర్సీబీని ఓడించిన హైదరాబాద్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. తద్వారా ఐపిఎల్‌లోనే కాదు పతంగుల పండుగలో కూడా ఆర్సీబీపై సన్‌రైజర్స్ తన పట్టు చాటుకుంది.

ఈ పోటీల్లో సన్‌రైజర్స్ అభిమానులు భువనేశ్వర్‌కుమార్ చిత్రంతో ఉన్న గాలిపటంతోబరిలోకి దిగితే ఆర్సీబీ ఫ్యాన్స్ కోహ్లీఫొటోతో ఉన్న గాలిపటంతో పోటీల్లో పాల్గొన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ నిర్వహించిన సంగతి తెలిసిందే. స్టార్‌స్పోర్ట్స్ ఐపిఎల్ జట్లతో



ఇండియన్ పతంగ్ లీగ్ నిర్వహించింది. ఈపోరులో ఆయా జట్ల తరపున అభిమానులు పాల్గొన్నారు. అన్నిజట్లు హోరాహోరీగా తలపడిన ఈ పతంగుల పోటీలో హైదరాబాద్ విజేతగా నిలిస్తే ఆర్సీబీ రన్నరప్‌గా నిలిచింది. ఆర్సీబీపై సన్‌రైజర్స్ విజయం సాధించడంతో 2016 ఐపిఎల్ రిపీట్ అయిందని ఫ్యాన్స్ కామెంట్లు చేసారు. ఆ ఏడాది ఐపిఎల్‌ఫైనల్‌లో వార్నర్ కెప్టెన్సీలోని ఆరెంజ్ ఆర్మీ కోహ్లీ కెప్టెన్సీలోని ఆర్సీబీపై గెలిచింది. ఫైనల్‌లోముందు బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ ఏడువికెట్లనష్టానికి 208 పరుగులుచేస్తే బెంగళూరు జట్టు ఏడు వికెట్లనష్టానికి 200 పరుగులుమాత్రమే చేయడంతో సన్‌రైజర్స్ గెలిచిన ఏకైక ఐపిఎల్ టైటిల్ అదే కావడం గమనార్హం.



# గాయంతో మరో పేసర్ ఆటకు దూరం

**న్యూఢిల్లీ:** టీమిండియా ఆటగాళ్లను గాయాలు వెంటాడుతున్నాయి ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, టి20 నంబర్‌వన్ బ్యాటర్ సూర్యకుమార్, ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌లు ఆటకు దూరంగా ఉన్నారు. వీరంతా ఆఫ్ఘనిస్తాన్‌తో స్వదేశంలో జరుగుతున్న టి20 సిరీస్‌కు దూరం అయ్యారు. మరోవైపు వన్డే వరల్డ్‌కప్ 2023 తర్వాత చీలమండ నొప్పితో జట్టుకు దూరమైన సీనియర్ పేసర్ మహ్మద్ షమీకూడా ఇంకా అందుబాటులోకి రాలేదు. ఇపుడు తాజాగా మరో టీమిండియా పేసర్ దూరం అయ్యాడు. యువపేసర్ తొడ కండరాల నొప్పితో ఆటకు దూరం కావడం గమనార్హం. కాగా దక్షిణాఫ్రికా పరనయటన సందర్భంగా టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఈకర్ణాటక బౌలర్ రెండు మ్యాచ్‌లు ఆడి ధారాళంగా పరుగులు ఇచ్చుకుని కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసాడు. సఫారీ గడ్డపై నిరాశపరిచిన నేపథ్యంలో మళ్లీ దేశవాళి క్రికెట్‌పై దృష్టిసారించిన ప్రసిద్‌కృష్ణ రంజీట్రోఫీలో ఆడేందుకు సిద్ధం అయ్యాడు. కర్ణాటక గుజరాత్ మధ్య శుసరకవారం మొదలైన టెస్టులోప్రవేశించాడు. నరేంద్రమోడీ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈమ్యాచ్‌లో 14.5 ఓవర్లు బౌల్‌చేసి ప్రసిద్ రెండు వికెట్లు తీసాడు. అయితే పదిహేనో ఓవర్ చివరి బంతి వేసటపుడు తొడకండరాలనొప్పితో విలవిల్లాడిపోయాడు. దీనితోపేసర్ వెంటనే మైదానం వీడాల్సి వచ్చింది. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆతడు కోలుకోడానికి సుమారు నాలుగునుంచి ఆరువారాల సమయం పడుతుంది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగే టెస్టుసిరీస్‌కు ఆతడు అందుబాటులో ఉండే అవకాశం లేదు. ఇక ఇంగ్లండ్‌తోసిరీస్‌లోభాగంగా ఇప్పటికే తొలిరెండుమ్యాచ్‌లకు జట్టుప్రకటించిన బిసిసిఐ పేస్‌దళంలో బుమ్రాతోపాటు మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్‌లకు చోటు దకినకంది. ప్రసిద్‌కృష్ణ మాత్రం గాయం కారణంగా మిగిలిన మ్యాచ్‌ల్లో ఆడకపోవచ్చు.

# పుజారా, రహానేలకు మళ్లీ నిరాశే..!



**ముంబయి:** స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌లో సీనియర్ ఆటగాళ్ల ఛతేశ్వర్‌పుజారా, అజింక్యరహానెలకు మరోసారి నిరాశే ఎదురయింది. రంజీట్రోఫీలో డబుల్‌సెంచరీసాధించినా పుజారాపై సెలక్టర్లు విశ్వాసం ఉంచలేదు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా తొలిరెండు మ్యాచ్‌లకోసం సెలక్షన్‌కమిటీ టీమిండియానుప్రకటించింది. సుమారుగా దక్షిణాఫ్రికా సిరీస్‌లో తలపడిన జట్టునే ఎంపికచేసింది. గాయం నుంచి పూర్తిగా కోలుకనఓని స్టార్‌పేసర్ మహ్మద్‌షమి జట్టుకు ఎంపికకాలేదు. వ్యక్తిగత కారణాలతో సఫారీతో టెస్టుసిరీస్‌నుంచి వైదొలిగిన ఇషాన్‌కిషన్‌ను సెలక్టర్లు విస్మరించారు. ఆతడిస్థానంలు ధ్రువ్‌జురెల్‌కు ఛాన్స్ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలనుంచి కెఎస్‌భరత్ జట్టులోస్థానం నిలబెట్టుకున్నాడు. కెఎల్‌రాహులే వికెట్‌కీపింగ్ చేయాల్సి ఉంటుంది. రంజీలోగాయపడిన ప్రసిద్‌కృష్ణ స్థానంలో ఆవేష్‌ఖాన్ టెస్టుజట్టులోకి వచ్చాడు స్పిన్ విభాగంలో అశ్విన్, జడేజా, అక్షర్‌పటేల్‌లకు తోడుగా కుల్‌దీప్‌ను సెలక్టర్లు ఎంపికచేసారు. రోహిత్ కెప్టెన్సీలోని భారత్‌టీమ్ 25న హైదరాబాద్‌లో ఆరంభం అయ్యే తొలిటెస్టులో ఇంగ్లండ్‌తోతలపడుతుంది. బుమ్రా వైస్‌కెప్టెన్‌గా ఉంటాడు. జట్టులో రోహిత్, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, కెఎస్‌భరత్, ధ్రువ్‌జురేల్, అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.



# మా అమ్మ గొలుసు అమ్మి క్రికెట్ కిట్ కొనిచ్చింది..

## ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌కు ఎంపికయిన ధృవ్‌జురేల్

**ముంబయి:** భారత్ ఇంగ్లండ్‌మధ్య ప్రారంభం కానున్న ఐదు టెస్టుల సిరీస్‌కు ఉత్తరప్రదేశ్ ఆటగాడు ధ్రువ్‌జురెల్‌కు మూడో వికెట్‌కీపర్‌గా ఛాన్స్ వచినచంది. 22 ఏళ్ల యువ ఆటగాడు గత ఏడాది డిసెంబరులో ఇండియా ఏ తరపున దక్షిణాఫ్రికాలో పరనయటించాడు. అక్కడ రెండో అనధికార టెస్టులో 69 పరుగులుచేసాడు. ఇటీవల రంజీట్రోఫీలో కేరళపై రాణించాడు. దీనితో సెలక్టర్లు ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపికచేసారు. ఆర్మీస్కూలులో చదివిన ధ్రువ్ సెలవుల్లో ఆగ్రాలోని ఏకలవ్య స్టేడియంలోక్రికెట్‌క్యాంప్‌లో చేరాలనుకున్నాడు. దరఖాస్తుకూడా చేసినా తండ్రి మందలించడంతో వదిలేసాడు. తర్వాత నన్ను బుజ్జగించేందుకు 800 అప్పుచేసి బ్యాట్ కొనిచ్చాడని చెప్పాడు. కొంతకాలం తర్వాత క్రికెట్‌కిట్‌కొనివ్వాలని అడిగానని, దాని ధర ఆరునుంచి ఏడువేలుంటుందని చెప్పడంతో క్రికెట్ ఆడటం మానేయమని చెప్పాడన్నాడు. కానీ పట్టువీడకుండా బాత్రూంలోకి వెళ్లి తలుపులాక్‌చేసుకుంటే మా అమ్మ బంగారు గొలుసు అమ్మి క్రికెట్‌కిట్‌కొనిచ్చిందని ధ్రువ్‌జురైల్ చెప్పాడు. తర్వాత టీమిండియా జట్టుకు ఎంపికయ్యాననిచెపితే ఏజట్టు అని అడిగారని, రోహిత్, విరాట్ భయ్యాల జట్టుకు ఎంపికయినట్లు చెపితే నా కుటుంబం మొత్తం భావోద్వేగానికి గురయిందని జురైల్ అన్నాడు.

# వాణిజ్యం

# సిటీ గ్రూప్ నుంచి 20వేల మంది ఉద్యోగులు ఔట్

**వాషింగ్టన్, జనవరి 13:** అమెరికాలోని ప్రముఖ బ్యాంకు ఉద్యోగులకు షాకింగ్ వార్త చెప్పింది. రాబోయే రెండేళ్లలో 20వేల మంది ఉద్యోగులను లేదా దాదాపు 10శాతం ఉద్యోగులను తొలగించాలని సిటీ గ్రూప్ యోచిస్తోంది. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాబడులను పెంచేందుకు వాల్‌స్ట్రీట్ దిగ్గజం సిటి గ్రూప్ 2024లో ఉద్యోగాలను తగ్గించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. 2023 నాల్గువ త్రైమాసికంలో 1.8బిలియన్ డాలర్ల నష్టాలను ఆ కంపెనీ వెల్లడించింది. అయితే ఆదాయం గత సంవత్సరంతో పోలిస్తే 3శాతం తగ్గి 17.4బిలియన్ డాలర్లకు చేరుకుంది. తొలగింపుల వల్ల బ్యాంకుకు 2.5 బిలియన్ల డాలర్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. 'ముఖ్యమైన అంశాల ప్రభావం కారణంగా నాలుగవ త్రైమాసికం చాలా నిరాశాజనకంగా ఉన్నప్పటికీ, సిటీని సరళీకృతం చేయడంలో 2023లో మా వ్యూహాన్ని అమలు చేయడంతో మేము గణనీయమైన పురోగతి సాధించాము' అని సిటీ గ్రూప్ సిఇఒ జేన్ ఫ్రేజర్ అన్నారు. సిటీ తొలగింపులు 2026 నాటికి దాని ఉద్యోగుల సంఖ్యను 1,80,000కి తీసుకు వస్తాయని సిటి గ్రూప్ ప్రతినిధి పేర్కొన్నారు.



గత యేడాది చివర్లో బ్యాంకులో దాదాపు 10శాతం సీనియర్ మేనేజర్ స్థాయి వారిని తొలగించారు. సిటి గ్రూప్ రాబడిని మెరుగుపర్చడం లక్ష్యంగా 2023సెప్టెంబర్‌లో భారీ మార్పులు శ్రీకారం చుట్టింది. ఉద్యోగాల తొలగింపుతో బ్యాంకు దాని లాభాల లక్ష్యాలకు చేరువయ్యే అవకాశం ఉంది. ఆర్థిక సంస్థలు తమ స్టాక్ ధరలలో క్షీణతతో కూడిన గందరగోళ సంవత్సరం నుంచి కోలుకోవడానికి ప్రయత్నిస్తున్నందున సిటీ బ్యాంకు సంస్థాగత సమగ్ర మార్పు వచ్చింది. ఫోర్బ్స్ ప్రకారం యుఎస్‌లోని 15 అతిపెద్ద బ్యాంకులు గత ఆగస్టులో ఒక్క రోజులో 46 మిలియన్ డాలర్లకు పైగా విలువను కోల్పోయాయి.

# అదానీకి సర్కార్ భారీ ఆర్డర్



**ముంబై, జనవరి 13:** పండుగ సమయంలో అదానీ గ్రూప్ మరో పెద్ద ఆర్డర్ సొంతం చేసుకుంది. అయితే ఈ సారి ప్రభుత్వం నుంచి కావడం విశేషం. దీంతో అదానీకి చెందిన ఒక కంపెనీ షేర్లు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. వివరాల్లోకి వెళితే అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఇసియు) నుంచి పెద్ద ఆర్డర్‌ను అందుకుంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఈ సమాచారాన్ని స్టాక్ మార్కెట్‌కు వెల్లడించటంతో స్టాక్ మార్కెట్లలో కోలాహలం నెలకొంది. అదానీ న్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జనవరి 11, 2024న సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి లెటర్ ఆఫ్ అవార్డ్ అందుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ స్కీమ్ కింద దేశంలో ఎలక్ట్రోలైజర్‌ల తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా ఈ ఆర్డర్ వచ్చింది. దేశంలో సంవత్సరానికి 198.5 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి అదానీ న్యూ ఇండస్ట్రీస్‌కు అప్పగించబడినట్లు ఆర్డర్ నిబంధనల ప్రకారం వెల్లడైంది. ఈ ప్రాజెక్ట్ ఎలక్ట్రోలైజర్ తయారీకి సంబంధించిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ కిందకు వస్తుంది. గత యేడాది జనవరిలో అదానీ గ్రూప్ కంపెనీలు పొందిన షాక్ తర్వాత ప్రస్తుతం గ్రూప్ కంపెనీలు తిరిగి రికవరీ ట్రాక్‌లో కొనసాగుతున్నాయి. గ్రూప్‌లో అగ్రగామి సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లలో కూడా అదే పెరుగుదల కనిపించింది. ప్రస్తుతం ఆర్డర్ అందించిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రిత్వ శాఖ కిందకు వస్తుంది. ఇది సోలార్ విండ్ రెన్యూవబుల్ ఆధారిటీ నిల్వ వ్యవస్థలు, విద్యుత్ వ్యాపారం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి ఆర్ఇ-ఆధారిత ఉత్పత్తుల ప్రచారం, అభివృద్ధిలో నిమగ్నమై ఉంది.

# ఇకపై మందుల కొరత మరింత తీవ్రం

**న్యూఢిల్లీ, జనవరి 13:** భారత్‌లో రానున్న రోజుల్లో మందుల కొరత, మందుల ధరలు పెరగవచ్చు. పరిశ్రమ అధికారుల ప్రకారం మధ్యస్థ, చిన్న సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అనేక లాబీ గ్రూపులు, సంఘాలు ఇటీవల ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించిన




నిబంధనలకు అనుగుణంగా తమ అసమర్థతను వ్యక్తంచేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో చాలా యూనిట్లు మూతపడాల్సి వస్తుందని చెప్పారు. ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు వ్యవస్థీకృత ప్రాంగణాలు, ప్లాంట్, పరికరాల అవసరాల కోసం సవరించిన నిబంధనలకు అనుగుణంగా ఉండడం తప్పనిసరి అని పేర్కొంటూ ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీల పని విధానాలకు సంబంధించి సవరించిన నిబంధనల 'షెడ్యూల్-ఎం'కి సంబంధించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నియమం వార్షిక ఉత్పత్తి నాణ్యత సమీక్ష, దాని ఉత్పత్తి కోసం రిస్క్ మేనేజ్‌మెంట్, ఫార్మాస్యూటికల్ నాణ్యత వ్యవస్థకు సంబంధించిన నిబంధనలను కూడా కలిగి ఉంటుంది. ఫార్మా స్యూటికల్ కంపెనీలకు ఎంతపెద్ద ఆఫీసుఉండాలి? ఎంతపెద్ద ఫ్యాక్టరీ ఉండాలి, ఏ ప్లాంట్లు, ఏ పరికరాలు వాడాలి అనే విషయాలు ఇందులో ఉన్నాయి. వీటన్నింటికి సంబంధించిన వివరాలను అందించాలి. అంతేకాకుండా డ్రగ్స్ ఉత్పత్తికి మంచి పద్ధతులు ఏవి అనే సమాచారం కూడా ఉంది. ఇది మాత్రమే కాదు, ఔషధ కంపెనీలు ప్రతి సంవత్సరం నాణ్యత సమీక్ష, నాణ్యత రిస్క్ మేనేజ్‌మెంట్‌ను కూడా సమీక్షించవలసి ఉంటుంది. ఫార్మా పరిశ్రమలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఇ) షెడ్యూల్ నిబంధనలు దశలవారీగా తప్పనిసరిచేయాలని గతయేడాది జులైలో ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవియా చెప్పారు. దీని తర్వాత ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొత్త షెడ్యూల్ మార్గదర్శకాలను ఆరు నెలల్లో రూ.250 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన కంపెనీలు అనుసరించాల్సి ఉంటుంది. అయితే దీనికంటే తక్కువ టర్నోవర్ ఉన్న కంపెనీలకు దీని కోసం ఒక సంవత్సరం వరకు సమయం ఇచ్చింది. ప్రభుత్వం ఈకొత్త నిబంధనవల్ల చాలాయూనిట్లు మూతపడతాయని, ఫలితంగా మందులధరలు పెరిగి కొరత ఏర్పడుతుందని చెప్పారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కాలపరిమితి చాలా తక్కువ. కొత్త నిబంధనల అమలు చిన్న కంపెనీలకు సవాలుగా మారుతుందని, దీనివల్ల నిర్వహణ ఖర్చులు శాశ్వతంగా పెరగడంతోపాటు వాటి ఖర్చులు పెరిగే అవకాశం ఉందన్నారు.

# కేబుల్ ఛార్జీల పెరుగుదల..

**న్యూఢిల్లీ, జనవరి 13:** గతంతో తక్కువ ధరకు లభించిన టివి కేబుల్ కనెక్షన్ ఇప్పుడు బాగా ప్రియమైంది. నెలనెలా పెద్దమొత్తంలో వెచ్చించాల్సి వస్తోంది. అయితే ఫిబ్రవరి 1 నుంచి ఈ విభాగంలో పలు మార్పులు జరగనున్నట్లు తెలుస్తోంది. ఎంటర్‌టైన్‌మెంట్ ప్రియులపై దీని ప్రభావం ఉండనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రోజువారీ పెరుగుతున్న ఖర్చులను తట్టుకుని సేవలు అందించాలంటే ధరలు పెంచకతప్పదని ప్రముఖ బ్రాడ్‌కాస్టర్స్ ప్రకటించాయి. ఈ ఖర్చుని కస్టమర్స్‌పై రుద్దేందుకు రెడీ అవుతున్నాయి. ఓ వైపు ధరలు, మరోవైపు కంటెంట్ ఖర్చులు విపరీతంగా పెరిగిన తరుణంలో ఈ కఠిన నిర్ణయం తీసుకోక తప్పదని ఆయా సంస్థలు చెబుతున్నాయి. ప్రముఖ సంస్థలు సోనీ పిక్చర్స్, జీ నెట్‌వర్క్ పెరగనున్న ధరలపై ఇప్పటికే తమ ఖాతాదారులకు సమాచారం అందించాయి. వీటిల్లో క్రీడా వార్తలు ప్రసారం చేసే ఛానళ్ల తమ సబ్‌స్క్రిప్షన్ రేటును ఏకంగా 25శాతానికి పెంచనున్నట్లు తెలిపాయి. ఇక మిగతా ప్లేయర్స్ ఈ ట్రెండ్‌పై ఎలా వ్యవహరిస్తారో వేచి చూడాల్సిందే. ఛార్జీల పెంపుకు సంబంధించిన ప్రతిపాదనలను రిఫరెన్స్ ఇంటర్ కరెక్ట్ ఆఫర్‌లో మొదట ప్రచురించాల్సి ఉంటుంది. ఇది జరిగిన 30 రోజుల తర్వాత నుంచి పెరిగిన సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు అమల్లోకి వస్తాయి. అంటే ఫిబ్రవరి 1 నుంచి యూజర్లకు మోతమోగిద్ది.

# ఐపిఒలతో ఈక్విటీ మార్కెట్లకు రూ.82వేల కోట్ల నిధులు


**ముంబై, జనవరి 13:** ప్రపంచ మార్కెట్లతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉందని, రానున్న రోజుల్లో దేశీయ ఈక్విటీ మార్కెట్లోకి భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని కోటక్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ (కెఐబి) మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఎస్ రమేష్ అన్నారు. ప్రస్తుతం వస్తున్న ఐపిఒలు చాలా వరకు మంచి ఫలితాలను సాధిస్తున్నాయి. దీంతో రాబోయే 12-24 నెలల్లో ఐపిఒల ద్వారా ఈక్విటీ మార్కెట్లకు 10 బిలియన్ డాలర్ల నిధులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. 2023లో వచ్చిన ఐపిఒలు అంచనాల కంటే ఎక్కువ ప్రీమియంతో లిస్ట్ అయ్యాయి. టాటా టెక్నాలజీస్, మ్యాన్‌కైండ్ ఫార్మా వంటి కంపెనీలు మంచి ఫలితాలను నమోదు చేశాయి. ఇదే బాటలో రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలు ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రావడానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం సూచీలు సరికొత్త గరిష్టాలను నమోదు చేస్తున్నాయి. పరిస్థితులు కూడా ఐపిఒలకు అనుకూలం గా ఉండడంతో కంపెనీలు భారీ ఎత్తున నిధుల సమీకరణకు ముందడుగు వేస్తున్నాయని పేర్కొన్నారు. 2024లో ఇప్పటి వరకు దాదాపు 27 కంపెనీలు 28,500 కోట్ల రూపాయలను సమీకరించడానికి సెబి నుంచి అనుమతిని పొందాయి. అలాగే మరో 33-36 కంపెనీలు రూ.40,500 కోట్లను సమీకరించడానికి సెబి అనుమతి కోసం వెయిట్ చేస్తున్నాయి.





# పిపిఎఫ్‌తో పన్ను మినహాయింపు చాలా ఈజీ

**ముంబై, జనవరి 13:** చాలా మంది ఆదాయం లేదని పొదుపు చేయడం మానేస్తుంటారు. కానీ చిన్న మొత్తంలో కూడా పొదుపు చేస్తే భారీ మొత్తం అవుతోంది. ముఖ్యంగా ప్రభుత్వం పథకాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా కచ్చితమైన ఆదాయం వస్తుంది. అందుకే చాలా పోస్టాఫీస్ పథకాల్లో పొదుపు చేస్తుంటారు. అయితే కొంత మంది ఉద్యోగులు టాక్స్ పే చేయాల్సి వస్తుంది. వారికి 80(సి) కింద పొదుపు పథకాల్లో పొదుపు చేస్తే ట్యాక్స్ మినహాయింపు ఉంటుంది. ముఖ్యంగా పిపిఎఫ్‌లో పొదుపు చేస్తే కచ్చితమైన రాబడి వస్తుంది. అలాగే పిపిఎఫ్ ద్వారా రూ.1,50,000లను 80(సి) చూపించుకోవచ్చు. పిపిఎఫ్ అకౌంట్ మీరు బ్యాంకులు, పోస్టాఫీసుల్లో తెరవొచ్చు. పిపిఎఫ్‌లో సంవత్సరానికి కనిష్టంగా రూ.500, గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఇందులో ఒకేసారి పెట్టుబడి పెట్టొచ్చు. లేదా నెలనెలా కూడా పెట్టుబడి పెట్టొచ్చు. అయితే సంవత్సరానికి కనిష్టంగా రూ.500 పెట్టుబడి పెట్టాలి లేకుంటే అకౌంట్ ఇన్‌యాక్టివ్ అవుతోంది. అయితే పిపిఎఫ్‌లో భద్రత ఉంటుంది. కానీ రాబడి ఎలా ఉంటుందని మీరు సందేహం వ్యక్తం చేయొచ్చు. ప్రస్తుతం పిపిఎఫ్ వడ్డీరేటు 7.1శాతంగా ఉంది. పిపిఎఫ్‌లో మెచ్యూరిటీ పిరియడ్ ఉంటుంది. పిపిఎఫ్‌లో 15యేళ్ల మెచ్యూరిటీ పిరియడ్ ఉంటుంది. ఆ లోపల మీకు ఏమైనా అత్యవసరం ఉంటే అందులోంచి లోన్ కూడా తీసుకోవచ్చు. మీరు పెట్టుబడిని మరో ఐదేళ్లు పెంచితే మీకు వచ్చేది మరింత పెరుగుతోంది. అయితే పిపిఎఫ్ అకౌంట్‌ను భారత్ పౌరులు మాత్రమే తెరిచే అవకాశం ఉంటుంది. పిల్లలపై పేరుపై కూడా పిపిఎఫ్ అకౌంట్ తీయొచ్చు.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.